RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 351, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 26 - మార్చి - 2026 , వెల రూ.5/-

## 'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



"దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరన

## బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభలో గందరగోళం..
## తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి



ఢిల్లీ: ఇప్పపువ్వు సారాకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దంటూ బీజేపీ శాసనసభ్యుడు పైడి రాకేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో గందరగోళం చెలరేగింది. బడ్జెట్ పద్దుల చర్చ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలపై మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పపువ్వు సారా అంశంపై శాసనసభలో చర్చ జరిగింది. సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టవద్దని సూచించారు. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా మరేదైనా పేరు పెట్టాలని అన్నారు.

## అందుకే పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు: తెలంగాణ మంత్రి



- పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మవద్దని కోరారు
- తెలంగాణ రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు
- గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు.

## ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు..
## రేవంత్ రెడ్డిని ఎదిరించి పోరాటం చేస్తా : జీవన్ రెడ్డి

- ★ రేవంత్ రెడ్డిని కూడా ఎదిరించి పోరాటం చేస్తానం
- ★ ఈ 20 మాసాల్లో పోచారం ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలేంటో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు
- ★ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది
- ★ వేం నరేందర్ రెడ్డి ఎవడు..ఆయన పార్టీకి చేసిన సేవ ఏంది..?
- ★ తన అనుచరులు, మద్దతు దారులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ..



హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారని తెలిసిందే. పార్టీ కార్యకర్తల సమక్షంలో తన

# గ్రేటర్ పరిధిలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

- 119 అసెంబ్లీ నియోజకవర్గాలు 183కి పెరగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు
- హైదరాబాద్‌తో పాటు సరిహద్దు జిల్లాల్లోనూ అసెంబ్లీ సెగ్మెంట్లు పెరగనున్నాయి
- రాబోయే ఎన్నికల నాటికి రాజధాని నగరంలో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటుకానున్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన




హైదరాబాద్: రాబోయే ఎన్నికల నాటికి రాజధాని నగరం హైదరాబాద్, నగరాన్ని ఆనుకొని ఉన్న ఇరుగుపొరుగు జిల్లాల్లో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడనున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునరి?వభజన చేసేందుకు నిర్ణయించడంతోపాటు 50 శాతం స్థానాలను పెంచేందుకు కేంద్రం ఒకే చెప్పడంతో రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో 22 అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగనున్నాయి. ఈ మేరకు కొత్త నేతలకు అవకాశాలు లభించనున్నాయి. శాసనసభా నియోజకవర్గాలు, లోక్‌సభ స్థానాలు 50 శాతం పెరగనుండటంతో వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రస్తుతమున్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలు 183కి పెరగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 2011 జనగణన మేరకు రాష్ట్రంలోని జనాభా దాదాపు 3.52 కోట్లు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు వాస్తవాలు వివరించనున్న కేంద్రం..

### అమిత్ షా ఆధ్వర్యంలో కీలక భేటీ

పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్షాలు ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది



## రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి - హరీశ్ రావు సవాల్



## పుకార్లు నమ్మొద్దు.. ఇంధన కొరత లేదు: సీపీ సజ్జనార్



నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి

ప్రజలు వాస్తవాలను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

హైదరాబాద్: నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ తెలిపారు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని.. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన సరఫరాపై తలెత్తిన అపోహల నేపథ్యంలో బుధవారం టీజీసీసీసీలో కలెక్టర్ హరిచందన,

## తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. సభలో మంత్రి పొన్నం, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. ఇప్పపువ్వు సారా మంచిదే గానీ.. ఇందిరమ్మ పేరు పెట్టకండంటూ రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, వాకిటి శ్రీహరి మండిపడ్డారు. రాకేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్

# నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త : వైఎస్ జగన్

- యుద్ధం పేరు చెప్పి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని చంద్రబాబుపై విమర్శలు
- తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ నేతలతో వైఎస్ భేటీ
- ఇప్పుడు కొత్తగా కిరోసిన్ స్టౌవ్‌లు కొనుక్కోవాలా?
- చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయి
- మన హయాంలో 3 పోర్టులు ప్రభుత్వ రంగ పోర్టులు తీసుకు వచ్చాం
- జగన్ 2.0లో కార్యకర్తలకు 'పెద్దపీట' ఉంటుందని స్పష్టం



తాడేపల్లి : నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. యుద్ధం పేరు చెప్పి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ నేతలతో వైఎస్ భేటీ అయ్యారు. ఈ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, అద్దంకి నియోజకవర్గ ఇంఛార్జి డా.అశోక్ కుమార్‌తో పాటు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడారు. 'యుద్ధం పేరు చెప్పి వంటనూనె ధరలు లీటర్‌కు రూ.40 వరకు పెంచేశారు. పప్పుల ధర కిలోకి రూ.15లకు పైగా పెంచేశారు. బ్లాక్‌లో సిలిండర్లను రూ.2 వేలకు, రూ.3వేలకు అమ్ముతున్నారు. ఇప్పుడు కిరోసిన్ ఇస్తామంటున్నాడు. ఇప్పుడు కొత్తగా కిరోసిన్ స్టౌవ్‌లు కొనుక్కోవాలా?. మొక్కజొన్న, కోకో, శెనగ, అరటి, టమోటా పంటలకు ధర లేదు. చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయి. క్రెడిట్ దోపిడీ చేస్తున్నాడు.ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వ్యవహారంలోనూ చంద్రబాబుది క్రెడిట్ దోపిడీ చేస్తున్నారు. 2022లో దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్ నాతో సమావేశమయ్యారు. రూ.4,800 కోట్లు గ్రీన్‌కోలో పెట్టుబడులు పెట్టారు. ఎస్ఆర్ స్టీల్‌ను కొనుగోలు చేసి మన హయాంలో

## ఏపీలో పర్యాటకానికి మహర్దశ.. కీలక ఆదేశాలిచ్చిన సీఎం చంద్రబాబు



- ఎకో మరియు టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలి: చంద్రబాబ
- పర్యాటకులకు 10 వేల హోం స్టేలు
- తిరుపతి, విశాఖ అమ్యూజ్మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్
- ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా ఆ ప్రాంతాలు
- ఏపీలో పర్యాటక అభివృద్ధి చెందేలా గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ఏపీ సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

## కష్టపడి పని చేసేవారికి అవకాశాలు పుష్కలం



- విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలి
- 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047.
- ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు

### 'వందేమాతరం' పాడటం తప్పనిసరి కాదు

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం 'వందేమాతరం' పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. "ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు" అని కోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. "దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉంది" అని ఆయన నివేదించారు. అయితే, పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒకవేళ ఎవరిపైనైనా శిక్షార్హమైన చర్యలు తీసుకున్నా లేదా వివక్ష చూపినా, అప్పుడు మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. విద్యాసంస్థలు, బహిరంగ సభల్లో వందేమాతరం పాడాలని కేంద్రం సర్క్యులర్‌లో సూచించింది. ఇది కేవలం జాతీయ గేయంపై గౌరవాన్ని పెంపొందించడానికేనని, చట్టబద్ధంగా అమలు చేయాలనే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వందేమాతరం స్ఫూర్తి గురించి ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రస్తావించడం గమనార్హం. బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించిన ఈ గేయం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిందని కొనియాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచిన ఈ గీతాన్ని 1896లో కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు. 1950లో అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ దీనికి జాతీయ గేయం హోదా కల్పించారు.

### అందుకే పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు: తెలంగాణ మంత్రి

హైదరాబాద్: ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం వల్లే బంకుల్లో నో స్టాక్ బోర్డులు వెలిశాయని, గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందిలేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మవద్దని కోరారు. చమురు కంపెనీలు కూడా సరిపడా నిల్వలు ఉన్నట్లు చెబుతున్నాయని అన్నారు. అసెంబ్లీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వదంతుల కారణంగా పెట్రోల్, డీజిల్ ఎక్కువగా కొనుగోలు చేయడంతో బంకుల్లో రద్దీ నెలకొందని అన్నారు. క్యాన్లు, కంటైనర్లలో ఇంధనాన్ని తీసుకువెళ్లడం చట్టవిరుద్ధమని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో హాస్టళ్లు, ఆసుపత్రులకు గ్యాస్ కొరత లేకుండా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నగరంలో 596 పెట్రోల్ బంకులు పూర్తిగా పని చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. ఏ బంకును కూడా మూసివేయడానికి అనుమతించలేదని అన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రంతో మాట్లాడుతున్నట్లు మంత్రి తెలిపారు. చట్టవిరుద్ధంగా నింపిన 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.

## రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి - హరీశ్ రావు సవాల్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నారని, ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది అసాధ్యమని ఎద్దేవా చేశారు. తమ పార్టీకి ఎప్పుడు, ఎలా గోల్ కొట్టాలో బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా దారుణంగా మోసం చేసిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కారుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆయన విశ్లేషించారు. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశాలపై స్పందిస్తూ, తాము ఈ మార్పులను స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కుటుంబ నియంత్రణను పక్కాగా పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో, నిధుల్లో అన్యాయం జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారనే ప్రచారంపై హరీశ్ రావు ఆసక్తికరంగా స్పందించారు. ఆయన వస్తారా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కంటే, వేచి చూస్తేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

## కష్టపడి పని చేసేవారికి అవకాశాలు పుష్కలం

అమరావతి: చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

## ఏపీలో పర్యాటకానికి మహర్దశ.. కీలక ఆదేశాలిచ్చిన సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ఏపీ సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఏపీని పర్యాటకంగా అభివృద్ధి చెయ్యాలని సంకల్పించి ఇప్పటికే అనేక చర్యలు చేపట్టారు. విశాఖ ఉత్సవ్, అనకాపల్లి ఉత్సవ్, విజయవాడ ఉత్సవ్, అరకు ఉత్సవ్ వంటి వేడుకలే కాదు, అన్ని విధాలా టూరిజం డెవలప్మెంట్ కు చంద్రబాబు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు.

ఎకో మరియు టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలి: చంద్రబాబు

అటవీ దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో మరియు టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించడానికి ప్రాజెక్టులు చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పర్యాటకులకు 10 వేల హోం స్టేలు

ఈ సమావేశంలో మాట్లాడిన ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలిపిన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి 50 వేల హోటల్ గదుల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు. పర్యాటకులకు 10 వేల హోం స్టేలను కూడా అందుబాటులోకి తెచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచనలు చేశారు.

తిరుపతి, విశాఖ అమ్యూజ్మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్

విశాఖ, తిరుపతిలో అమ్యూజ్మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. కారవాన్ల రిజిస్ట్రేషన్లు, కారవాన్ పార్కుల ఏర్పాటు అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధి ప్రాజెక్టులు 2026 మే నాటికి సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా ఆ ప్రాంతాలు

అయితే ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద మరో రూ.663 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటకశాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ఏపీలో పర్యాటక అభివృద్ధి చెందేలా గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరఘాట్‌తో పాటు హావ్ లాక్ బ్రిడ్జిపై పర్యాటకులను అనుమతించే పనులను ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు వాస్తవాలు వివరించనున్న కేంద్రం..

ఢిల్లీ: పశ్చిమాసియాలో రోజురోజుకు ముదురుతున్న సంక్షోభం భారత్‌పై చూపే ఆర్థిక, భద్రతాపరమైన ప్రభావాలపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కీలక అంశంపై రాజకీయ పార్టీలకు వాస్తవ పరిస్థితిని వివరించి, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు సాయంత్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. పార్లమెంట్ లో సాయంత్రం 5 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో ప్రభుత్వం తరఫున విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో పాటు మరో ఐదారుగురు మంత్రులు పాల్గొననున్నారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పశ్చిమాసియాలోని తాజా పరిణామాలు, ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావాన్ని రాజకీయ పార్టీల నేతలకు సమగ్రంగా వివరించనున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్నది ఒక అపూర్వమైన సంక్షోభమని, దీని ప్రభావం దీర్ఘకాలం ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. గత నాలుగు వారాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి వంటి కీలకమైన సముద్ర వాణిజ్య మార్గాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్లలో అస్థిరతకు దారితీయడమే కాకుండా అంతర్జాతీయ సరఫరా గొలుసులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి కారణమవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంప్రదింపులు ముమ్మరం చేసింది.

పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్షాలు

అయితే, ఈ అంశంపై కేవలం వివరణ ఇవ్వడమే కాకుండా పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుబడుతున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా సభలో సమగ్ర చర్చ అవసరమని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. మరోవైపు ప్రభుత్వ విదేశాంగ విధానం వ్యక్తిగత ప్రయోజనాలతో రాజీపడిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, కేరళలో ముందుగా ఖరారైన కార్యక్రమం కారణంగా తాను ఈ సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అఖిలపక్ష భేటీకి ఒకరోజు ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు, డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ కామత్‌లతో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష జరిగింది. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశ భద్రతకు సంబంధించిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ ప్రయోజనాల విషయంలో విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం సాధించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది.

## గ్రేటర్ పరిధిలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

మొదటి పేజి తరువాయి

ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ జనాభా సగటున దాదాపుగా 1.93 లక్షలు. దీనికి పది శాతం అటూఇటూ ఉండేలా పునర్విభజన జరగవచ్చు. హైదరాబాద్‌తో పాటు సరిహద్దు జిల్లాల్లోనూ అసెంబ్లీ సెగ్మెంట్లు పెరగనున్నాయి.

జిల్లాల వారీగా పెరిగేదిలా..

2011 లెక్కల మేరకు హైదరాబాద్ జిల్లా జనాభా 39,43,323. ఒక్కో అసెంబ్లీకి సగటుజనాభా 1.93 లక్షలను పరిగణనలోకి తీసుకుంటే ఈ జిల్లాలో 20 అసెంబ్లీ సీట్లు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 15 శాసనసభా స్థానాలకు తోడు కొత్తగా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయన్న మాట. అలాగే మేడ్చల్ జిల్లా జనాభా 24,60,095. ఈ లెక్కన ఈ జిల్లాలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. అంటే ప్రస్తుతం ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు తోడు అదనంగా మరో 8 అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటవుతాయి. రంగారెడ్డి జిల్లా జనాభా 24,46,265. ఈ లెక్కన ఈ జిల్లాలో కూడా 13 అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 8 అసెంబ్లీ (కల్వకుర్తి పాక్షికం) నియోజకవర్గాలకు అదనంగా మరో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు రానున్నాయి. ఇదే లెక్కన వికారాబాద్ జిల్లాలో ప్రస్తుతమున్న అసెంబ్లీ స్థానాలకు అదనంగా మరో నియోజకవర్గం, సంగారెడ్డి జిల్లాలో మరో 3 నియోజకవర్గాలు ఆవిర్భవిస్తాయి. ఐదు జిల్లాల పరిధిలో కొత్తగా 22 అసెంబ్లీ నియోజకవర్గాలతో పునరి?వభజన జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు కానున్న 63 శాసనసభ నియోజకవర్గాల్లో 22 ఇక్కడే ఏర్పాటు కానున్నాయి. అంటే మూడో వంతుకు పైగా ఇక్కడే ఏర్పడనున్నాయి. ఒక నియోజకవర్గం మొత్తం ఒకే జిల్లాలో ఉండటంతో పాటు జీహెచ్ఎంసీకి ఒక సర్కిల్ లేదా జోన్ సైతం ఒకే జిల్లాలో జీహెచ్ఎంసీ పునరి?వభజన సందర్భంగానూ అధికారులు జాగ్రత్త వహించారు.

కొత్త నియోజకవర్గాల్లో కొన్ని?

ప్రస్తుతం ఆయా ప్రాంతాలకున్న ప్రాధాన్యం, వాడుక దృష్ట్యా కొత్తగా ఏర్పాటయ్యే అసెంబ్లీ సీట్లు బంజారాహిల్స్, గచ్చిబౌలి, మియాపూర్, హిమాయత్‌నగర్, శంషాబాద్, చందానగర్, నార్సింగి, బాచుపల్లి, కాప్రా, బోడుప్పల్, కీసర, బాలానగర్ (ఐడీపీఎల్) పేరిట ఏర్పాటు కావచ్చని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అవి ఏ నియోజకవర్గంలో ఉన్నాయో, ఇతరత్రా అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని, పక్కపక్కనే ఉండే రెండు ముఖ్య ప్రాంతాల పేర్లు రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉండవని చెబుతున్న వారూ ఉన్నారు.

## పుకార్లు నమ్మొద్దు.. ఇంధన కొరత లేదు: సీపీ సజ్జనార్

ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన సరఫరాపై తలెత్తిన అపోహల నేపథ్యంలో బుధవారం టీజీసీసీసీలో కలెక్టర్ హరిచందన, అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, జాయింట్ సీపీ శ్వేత, సివిల్ సప్లై అధికారులతో కలిసి ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆయిల్ కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, నగరవ్యాప్తంగా సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకులకు వచ్చి వాహనాలకు ఫుల్ ట్యాంకులు చేయించుకోవడం వల్ల అకస్మాత్తుగా డిమాండ్ పెరిగి.. కొన్ని చోట్ల తాత్కాలికంగా నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయని.. దీనిని కొరతగా భావించవద్దని కోరారు. తప్పుడు ప్రచారాల వల్ల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22న 3,024 కిలో లీటర్ల ఇంధనం అమ్ముడవగా, 23న ఆ సంఖ్య రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుందని, జనం భయాందోళన చెందడం వల్లే అమ్మకాలు ఈ స్థాయిలో పెరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లు, డబ్బాల్లో లూజ్ పెట్రోల్ లేదా డీజిల్ విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేసే వారిపై నిఘా ఉంచామని.. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలోని 240 పెట్రోల్ బంకుల్లో పరిస్థితిని సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

భయం వద్దు.. పెట్రోల్, డీజిల్ ఉంది

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ.. ఆయిల్ సంస్థలు, సివిల్ సప్లై అధికారులతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా పరిధిలోని 186 బంకుల్లో ఇంధన సరఫరా సజావుగా సాగుతోందని, ప్రజలు అనవసర ఆందోళనతో బంకుల వద్ద రద్దీ పెంచవద్దని కోరారు. నిత్యావసర సేవలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, క్షేత్రస్థాయిలో యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. రేవంత్ రెడ్డిని ఎదిరించి పోరాటం చేస్తా

రాజీనామా లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా తన అనుచరులు, మద్దతు దారులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులు మంచిది కాదని చెప్పినా వినిపించుకోలేదని.. జగిత్యాలలో ఎమ్మెల్యేను పార్టీలోకి తీసుకోవద్దని చెప్పినా వినలేదని వాపోయారు. సికింద్రాబాద్ ఇంటలెక్చువల్ కానిస్టుయెన్సీయా..? దానం నాగేందర్‌ను అభ్యర్థిగా పెట్టదలచుకుంటే ఆయనను అసెంబ్లీకి రాజీనామా చేయించి పెడితే అయిపోతుండె కదా. ఒక ఎమ్మెల్యే ఒక రాజకీయ పార్టీ గుర్తుతో పోటీ చేసి రాజీనామా చేయకుండా అదే గుర్తింపుతో కొనసాగుతూ కాంగ్రెస్ గుర్తుపై ఎంపీగా పోటీ చేయడమనేది దేనికి సంకేతమని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ సికింద్రాబాద్ సీటును కోల్పోయింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సీఎం సొంత పార్లమెంట్ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. చేవెళ్ల ఎంపీ స్థానానికి తొలుత సునీతా మహేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించి.. తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుండి రంజిత్ రెడ్డిని తెచ్చి అతనికి ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం మహబూబ్ నగర్ చేవెళ్ల, సికింద్రాబాద్ సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్నారు.

ఎదిరించి పోరాడితే పోయేదేముంది..

రేవంత్ రెడ్డిని కూడా ఎదిరించి పోరాటం చేస్తానంటున్న. నీతో అణగదొక్కబడే దానికంటే ఎదిరించి పోరాడితే పోయేదేముంది. మనకు పోయేదేముంది. పోరాడదామా.. వద్దా..? మరిక్కడే అణగదొక్కబడదామా.. ఎంతకాలం ఈ అవమానాలు.. ఎంత కాలం ఈ మానసిక క్షోభ.. అంటే కాంగ్రెస్ పార్టీలో ఇంకెవడు ఎదగొద్దు. నీ చెప్పు చేతల్లో ఉండేటోడు. నీ దయాదాక్షిణ్యాలకు లొంగేటోడు. నీ అడుగులకు మడుగులొత్తేటోడు.. వాడు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలే. నిన్ను ఎదురించేటోడు రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా నడిచేటోడిని నువ్వు అణగదొక్కుతున్నవంటున్నా నేను. ఈ రెండున్నర సంవత్సరాలు నేను పదవి అడగలేదు. ప్రభుత్వ సలహాదారు అడగలే.. కార్పోరేట్ చైర్మన్ అడగలే.

నాకు అర్హత లేకనా..?

వేం నరేందర్ రెడ్డి ఎవడు..ఆయన పార్టీకి చేసిన సేవ ఏంది..? అని ప్రశ్నించారు. నాకు అర్హత లేకనా..? పోచారం శ్రీనివాస రెడ్డి బతుకచ్చినోడు వాడికేమో ప్రభుత్వ సలహాదారు ఇచ్చినవ్.. వాడు ఎవడయా..? ఈ 20 మాసాల్లో పోచారం ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలేంటో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో ఏం సలహాలు ఇచ్చావ్ నువ్వు.. పోచారంను అడిగారు. నీ అడుగులకు మడుగులు ఎవడైతే ఒత్తుతడో వాడికి పదవులు అని అన్నారు. ముఖ్యమంత్రి ఈ పార్టీ నాది.. నాకెవడైనా ఎవడైనా అడ్డమొస్తే తొక్కుతా అని అంటున్నడు.. ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. అని సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. ఇవాళ చెప్తున్న నేను నీ తొక్కుడు కాదు.. జగిత్యాల నియోజకవర్గం నినదించిన నాడు.. అడ్డుపడ్డ నాడు ఏ శక్తి కూడా మమ్మల్ని ఆపలేదని హెచ్చరించారు.

# తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. సభలో మంత్రి పొన్నం, బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. ఇప్పపువ్వు సారా మంచిదే గానీ.. ఇందిరమ్మ పేరు పెట్టకండంటూ రాకేష్‌రెడ్డి వ్యాఖ్యలపై మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, వాకిటి శ్రీహరి మండిపడ్డారు. రాకేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. రాకేష్‌రెడ్డివ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. రూల్స్ ప్రకారమే సభ నడవాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేల తీరుపై మాజీ మంత్రి హరీష్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్,బీజేపీ ఎమ్మెల్యేలు సభ సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. చర్చను పక్కదారి పట్టించడం సరైన పద్ధతి కాదన్నారు. ఒక్క విషయాన్ని పట్టుకుని గంట సమయం వృథా చేయడం సరికాదన్నారు. రాకేష్‌రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్న స్పీకర్.. కొత్త సభ్యులు పొరపాటు చేస్తే ఫ్లోర్ లీడర్ సరిచేయాలని సూచించారు. తానేం తప్పు మాట్లాడలేదన్న రాకేష్‌రెడ్డి.. ప్రతి స్కీమ్‌కు ఇందిరమ్మ పేరు పెడుతున్నారు.. ఈ స్కీమ్‌కు ఆమె పేరు పెట్టొద్దని చెప్పానంటూ రాకేష్‌రెడ్డి వివరణ ఇచ్చారు. కావాలంటే హౌస్ కమిటీ వేయండి.. ఇందిరమ్మపై తప్పుగా ప్రచారం చేస్తుంటే తానూ మాత్రమే ఖండించానని రాకేష్‌రెడ్డి అన్నారు. ఇప్పపువ్వు సారా ఫ్యాక్టరీకి ఇందిరమ్మ పేరు పెట్టొద్దని చెప్పడం తప్పేమీ కాదంటూ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందేనని.. ఇందిరమ్మ పేరు ఎందుకు తెచ్చారో రాకేష్‌రెడ్డి సమాధానం చెప్పాల్సిందేని మంత్రి సీతక్క అన్నారు.

# నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త : వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

వేయికోట్లు పెట్టుబడులు మన హయాంలో పెట్టారు. కొత్త స్టీల్ ప్లాంట్ పెడతామంటే మనమే ఆహ్వానించాం. మా హయాంలోనే కాకినాడ, మూలపేట, నక్కపల్లిలో భూములు చూపించాం. ఎన్నికలకు ముందు వచ్చి నక్కపల్లిని ఎంపిక చేసుకున్నారు. తనని చూసి స్టీల్‌ప్లాంట్ వచ్చినట్లు బాబు బిల్డప్ ఇస్తున్నారు. గూగుల్ విషయంలోనూ ఇలాగే క్రెడిట్ దోపిడి చేస్తున్నారు. 2023లో బల్క్ డ్రగ్ పార్క్ తీసుకు వచ్చాం. ఎక్కవ ల్యాండ్ కావాలని సంక్షోభం సృష్టించారు. దీనివల్ల బల్క్ డ్రగ్ పార్క్ తిరోగమనంలో ఉంది. మన హయాంలో 3 పోర్టులు ప్రభుత్వ రంగ పోర్టులు తీసుకు వచ్చాం. రెండేళ్లు గడిచినా పోర్టుల్లో పనులు ముందుకు సాగడం లేదు. పోర్టులకు చుట్టుపక్కల మళ్లీ భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.

పులి నోట్లో తలకాయ నేను చెప్పిందే నిజమైంది... వాయించిన జగన్

కష్టపడే కార్యకర్తలకు పెద్దపీట

నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త. మహిళలకు రిజర్వేషన్లు వస్తున్నాయి. మన పాలనలో మహిళలకు పెద్దపీట వేశాం. పదవుల్లో, కాంట్రాక్టు పనుల్లో మనం మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చాం.ఇప్పుడు మహిళలకు చట్టసభల్లో మరిన్ని సీట్లు రాబోతున్నాయి. సీట్లు పెరగడం వల్ల మన కార్యకర్తలు నాయకులుగా ఎదుగుతారు. పార్టీలో పటిమ చూపించే వారికి, కష్టపడే వారికి పెద్దపీట వేస్తాం. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట' ఉంటుందని స్పష్టం చేశారు.

## బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై శాసనసభలో గందరగోళం.. తప్పుచేస్తేనే క్షమాపణ చెబుతానన్న రాకేశ్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఇప్పపువ్వు సారా అంశంపై శాసనసభలో చర్చ జరిగింది. సారా పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టవద్దని సూచించారు. ఇప్ప సారాకు ఇప్ప టకీలా లేదా మరేదైనా పేరు పెట్టాలని అన్నారు. ఇందిరాగాంధీ పేరును ప్రస్తావించడంపై మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, వాకిటి శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ పేరును తీసుకురావడం సరికాదని, రాకేశ్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా, తప్పుదొర్లిందని ఒప్పుకోవాలని మంత్రులు అన్నారు. ఇందిరమ్మపై బీజేపీకి అంత కోపమెందుకని ప్రశ్నించారు. క్షమాపణ చెప్పాల్సిందే అన్నారు.

తప్పు చేస్తే క్షమాపణ చెబుతా.. కానీ: రాకేశ్ రెడ్డి

తాను తప్పు చేస్తే క్షమాపణ చెబుతానని, కానీ తన మాటల్లో ఎలాంటి తప్పులేదని రాకేశ్ రెడ్డి అన్నారు. వాళ్లు మాట్లాడిందే ఈ సభలో నడుస్తుందంటే ఎలా అని ప్రశ్నించారు. అసలు గతంలో కొందరు ఇందిరమ్మపై తప్పుగా మాట్లాడితే మొదట ఖండించింది తానే అన్నారు. ఇక్కడి వారు ఎవరూ ఖండించలేదని తెలిపారు. తాను తప్పు మాట్లాడితేనే క్షమాపణ చెబుతానని అన్నారు. ఎలాంటి దురుద్దేశంతో మాట్లాడలేదని స్పష్టం చేశారు. తమను చూస్తు 'తమాషాగా' ఉందా అని అంటున్నారని, ఎందుకు బెదిరిస్తున్నారు, ఏం చేస్తారని రాకేశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చేసిన వ్యాఖ్యలపై సభా కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఇదే సభలో ఇష్టారీతిన మాట్లాడిన వారు ఉన్నారని, వారు ఏం చేసినా చెల్లుతుందా అని ప్రశ్నించారు. కొత్తవాళ్లు రాజకీయాల్లోకి వచ్చి, ప్రశ్నించడం కాంగ్రెస్ పార్టీకి బాధగా ఉన్నట్లు ఉందని అన్నారు. అన్ని పథకాలకు ఇందిరమ్మ పేర్లు పెడుతున్నారని, కాబట్టి ఈ పథకానికి కూడా ఆ పేరు వద్దని మాత్రమే తాను సూచించానని అన్నారు. కానీ ఉక్కుమహిళ ఇందిరమ్మను తాను అగౌరవపరచలేదని అన్నారు. ఈ పార్టీలో గెలిచి ఆ పార్టీలోకి వెళ్లిన వారు ఉన్నారని విమర్శించారు.

కేసీఆర్‌ను అన్నప్పుడు ఈ నిబంధన ఎక్కడకు పోయింది: హరీశ్ రావు

ఒక్క విషయాన్ని పట్టుకుని లాగవద్దని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రైతులు సహా రాష్ట్రంలోని వివిధ సమస్యలపై మాట్లాడకుండా ఒక్క విషయాన్ని తీసుకుని సాగదీయడం సరికాదని అన్నారు. రాకేశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పని చెబుతున్నారని, మరి గతంలో తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను విమర్శించినప్పుడు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది కదా అని అన్నారు.

## పర్యాటకుల కోసం హోటల్ గదులు, హోమ్ స్టేలను పెంచండి: చంద్రబాబునాయుడు

అమరావతి: రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హావ్ లాక్ బ్రిడ్జిపైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బూట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామినీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని, ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని, ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు. సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లో ఇదే తొలి ఘనత

**అపోలో జూబ్లీహిల్స్‌లో 2,000కు పైగా రోబోటిక్ సర్జికల్ శస్త్రచికిత్సలు**




హైదరాబాద్, మార్చి 25, 2026: ఆధునిక వైద్య రంగంలో మరో కీలక మైలురాయిని అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ అధిగమించింది. అధునాతన శఅ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ సహాయంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనే అత్యధికంగా 2,000కు పైగా రోబోటిక్ శస్త్రచికిత్సలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందింది. అధిక ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, త్వరితగతిన కోలుకునే అవకాశాలను కల్పించే ఈ సాంకేతికతతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీత రెడ్డి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాల్లో అధునాతన శఅ రోబోటిక్ సిస్టమ్ ద్వారా 2,000కు పైగా శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం మా కోసం కీలక మైలురాయి అని ఈ సాంకేతికతతో రోగులకు తక్కువ నొప్పి, తక్కువ సమస్యలు, వేగవంతమైన కోలికతో అత్యంత సురక్షితమైన చికిత్స అందించగలుగుతున్నాం. ఆధునిక వైద్య సాంకేతికతను ఉపయోగించి రోగులు ఆరోగ్యంగా తిరిగి సాధారణ జీవితానికి చేరుకోవడం మా ముఖ్య లక్ష్యం అని సంగీత రెడ్డి గారు తెలిపారు గైనకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, యూరాలజీ, కార్డియాక్ థొరాసిక్ సర్జరీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ తదితర విభాగాల్లో ఈ హైఎండ్ రోబోటిక్ సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నామని చెప్పారు. వివిధ విభాగాల నిపుణులైన వైద్య బృందాలు ఈ మినిమల్లి ఇన్వేసివ్ విధానాన్ని సమర్థంగా ఉపయోగించి క్లిష్టమైన శస్త్రచికిత్సలను అధిక ఖచ్చితత్వంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోబోటిక్ సర్జరీలో 3డీ విజువలైజేషన్, అధిక స్థాయి పరికరాల సౌలభ్యం కారణంగా క్లిష్ట కేసుల్లో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని వైద్యులు పేర్కొన్నారు. ఈ విజయంతో రోగుల్లో ఆధునిక చికిత్సలపై విశ్వాసం పెరుగుతుండటంతో పాటు, ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించాలనే తమ సంకల్పాన్ని మరింత బలపరిచిందని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శఅ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ శస్త్రచికిత్సల్లో ముందంజలో నిలుస్తూ అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందినా సంస్థ సీఈఓ తేజస్వి రావు వీరపల్లి పేర్కొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటి శుభోదయ)మార్చి25.:సిరికొండ మండలం కొండపూర్ గ్రామంలో బుధవారం సీసీ రోడ్డులను ప్రారంభించడం జరిగింది. ఎస్సీ కోట నిధుల నుంచి 20లక్షలు నిధులను సమకూర్చిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డిలకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భుచ్చన్న, శ్రీధర్, ఆకుల జగన్, చంద్రగౌడ్, ఫరూక్, సాల్మన్, ఇస్సాక్, మిద్దెల నరేష్, రవీందర్ గౌడ్, బాల గంగారం, తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ చలివేంద్రం,మాజీ సర్పంచ్ మజ్జిగ పంపిణీ

**మాజీ సర్పంచ్ తిరుమణి సత్యనారాయణ గౌడ్**




నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చ్:25)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం అంతారం గ్రామం మాజీ సర్పంచ్ తిరుమణి సత్యనారాయణ గౌడ్ బుధవారం వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు మజ్జిగ పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వెల్జాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,శివ విజయ్ కుమార్,సంపత్ కుమార్,చంద్ర శేఖర్,కుమార్,విజయ్ యాదవ్,లింగమయ్యా రవి,రాము,రవి,రాజు,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత డిగ్రీ కళాశాలలో విద్యార్ధులకు అవగాహన కార్యక్రమం




ఖమ్మం, నేటి శుభోదయ ::: బుధవారం ఖమ్మం లో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల కాళోజీ నారాయణరావు సెమినార్ హాల్ నందు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ విభాగం, ఐ క్యు ఏ సి ఆధ్వర్యంలో విద్యార్థులకు వారు సివిల్స్ సర్వీస్ ఉద్యోగాలైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ గ్రూప్ ఉద్యోగాలకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఉద్యోగాలకు విద్యార్థులు ఏ విధంగా సన్నద్ధం అవ్వాలో, సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ గురించి వివరించారు. చరిత్ర, ఎకనామిక్స్, పాలిటి, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్, మొదలైన అంశాల గురించి వాటిని ఏ విధంగా ప్రిపేర్ అవ్వాలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ టి. సురేష్ బాబు, గౌతమ్ సిద్ధార్థ్, నాగరాజు పాల్గొని విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆర్. పాపారావు డాక్టర్. ఎస్.కె.ఆశాబేగం, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ అజయ్ కుమార్ చైతన్య, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యుపిఎస్ గణేశ్వరం పాఠశాల విద్యార్ధుల ఐదో తరగతి పరీక్షల్లో విజయ దుందుభి



ఖమ్మం, నేటి శుభోదయ ::: గణేశ్వరం పాఠశాలలో ఐదవ తరగతి గురుకుల ఎంట్రన్స్ కు ఏడుగురు పిల్లలు హాజరైతే ఏడుగురు పిల్లలకి సీట్లు సాధించారు. వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వీట్లతో శుభాకాంక్షలు తెలిపారు. గత 8 సంవత్సరాలుగా మా పాఠశాల నుండి 5వ తరగతి గురుకుల పాఠశాలకు 92 మందిని పంపించడం జరిగింది. అందరు పిల్లలు మంచిగా చదువుకుంటూ మా పాఠశాల చదువుతున్న విద్యార్థులు ముసలమడుగు' గురుకుల రఘునాథపాలెం' తిరుమలాపాలెం, రెబ్బవరం' వైరా ఈ గురుకుల పాఠశాల చదువుతున్న విద్యార్థులు ఆ గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఎక్కువ గ్రేడ్ సాధించడం జరిగింది .ఈ సంవత్సరం కూడా మా పాఠశాల విద్యార్థులు అక్కడ చదువుతున్న విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించడానికి మా పిల్లల కృషి చేస్తున్నారని అక్కడ ప్రిన్సిపాల్ వర్గం ద్వారా మాకు తెలియజేయడం జరిగింది .ఏది ఏమైనా మా గ్రామంలో ఎక్కువమంది బాలికలు గురుకుల పాఠశాల చదవడం ఆడపిల్లల వరంగా భావిస్తున్నాం. ఈ గురుకుల పరీక్షలకు ముఖ్యంగా ఎల్ గోపాలరావు, ఏ విజయలక్ష్మి, ఎండి మజ్హార్ ఇప్పుడున్న కొత్త ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఎస్కే రఫిక్ పాషా' ఎన్ వెంకటేశ్వరరావు వారి యొక్క సహకారంతో ఈ సంవత్సరం కూడా గురుకుల సీట్లు సాధించడం జరిగింది. పిల్లలు తల్లిదండ్రులు బుధవారం పాఠశాలకు వచ్చి పిల్లలందరికీ మిఠాయి పంచారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎం సుశీల, గ్రామ సర్పంచ్ బి నాగేశ్వరావు మాకు మా పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

# గిరిజన భవన్ కు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి

**తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్**

**గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసనగా అసంపూర్తిగా ఉన్న గిరిజన భవన్ ను ప్రారంభించిన గిరిజన సంఘం రాష్ట్ర నేత భూక్యా వీరభద్రం**




వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన దాదాపు పది సంవత్సరాలుగా అసంపూర్తిగా నిలిచిపోయిన గిరిజన భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర నేత, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం , సంఘం నాయకులతో కలిసి అసంపూర్తిగా ఉన్న గిరిజన భవనాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. నిర్మాణం ప్రారంభించినప్పటికీ నిధుల కొరత, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన భవన్ కు తగిన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం అధికారులు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని నిరసిస్తూ నల్ల రెబ్బెను కట్టి అసంపూర్తిగా ఉన్న గిరిజన భవన్ ను భూక్యా వీరభద్రం ప్రారంభించారు. గిరిజనుల కోసం నిర్మించాల్సిన ఈ భవనం పూర్తికాకపోవడం వల్ల ప్రాంతీయ గిరిజనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే తగిన నిధులు కేటాయించి, గిరిజన భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భవనానికి తాగునీరు, విద్యుత్, వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముందుగా నల్ల రిబ్బనులతో నిరసనగా రింగ్ రోడ్డు నుంచి గిరిజన భవన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన 10 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న గిరిజన భవన్ పట్టించుకోకుండా ఎమ్మెల్యేలు పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. గిరిజన ఎమ్మెల్యేలు అయి ఉండి కూడా గిరిజన భవన్ నిర్మాణం గురించి కృషి చేయకపోవడం శోచనీయమని నిరసించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిధులు సాధించి గిరిజన భవన్ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ పదో వార్డు సిపిఎం కౌన్సిలర్ కిన్నెర కృష్ణ నిరసన కార్యక్రమంలో పాల్గొని మద్దతు పలికారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్యా కృష్ణ నాయక్, కాచిరాజుగూడెం గ్రామ సర్పంచ్ మాలోత్ హరి నాయక్, బాదవత్ శ్రీనివాస్,బానోతు హరిచంద్, తేజావత్ సీతారాములు, ధరావత్ నరసింహారావు, అనిల్ ,యనమద్ది రామకృష్ణ, కారుకొండ బోసు తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఛలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**అనుమోలు కోటేశ్వరరావు టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: కెజిబివి,మండల విద్యా వనరుల కేంద్రం లో పనిచేస్తున్న బోధన,బోధనేతర సిబ్బంది,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 26 న నిర్వహించబోతున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈనెల 20వ తారీఖున జరగాల్సిన చలో అసెంబ్లీ కార్యక్రమం వాయిదా పడి ఈనెల 26వ తేదీ నా జరపాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అను మోలు కోటేశ్వరరావు ఎర్రుపాలెం మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు నీలం సైదారావు కోరారు. ఛలో అసెంబ్లీ కరపత్రాన్ని ఎర్రుపాలెం కెజిబివిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధ, పాక్షిక అనాధ బాలికల కోసం నిర్వహిస్తున్న కెజిబివిలు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నా వేతనాలు అరకొరగానే ఉన్నాయని,గతంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా రెండు,మూడు సమస్యలు మాత్రమే పరిష్కారం అయ్యాయని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరపకపోగా గత సంవత్సరం 29 రోజులు సమ్మె చేసిన సమయంలో ఉప ముఖ్యమంత్రి తో జరిగిన చర్చల సందర్భంగా అంగీకరించిన డిమాండ్లు కూడా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెజిబివిలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాదిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల వేతనాలు మాత్రం అతి తక్కువగా ఉన్నాయని వారు తీవ్ర శ్రమదోపిడికీ గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ పాఠశాల ఇంచార్జ్ కే కృష్ణవేణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత కార్యక్రమంగా నిర్వహిస్తున్న కెజిబివిలలో అందరూ మహిళా సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారని, సమగ్ర శిక్ష పరిధిలో సిఆర్టీలు,సిఆర్పీలు విధులు నిర్వర్తిస్తున్నారు కనుక వారికి బేసిక్ పే అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్ఓ లను ప్రిన్సిపల్స్ గా,పిజిసిఆర్టి లను జేఎల్ గా,సిఆర్టి/పిఈటి/సీఆర్పీలను ఎస్ఏలుగా పరిగణించి కనీస మూల వేతనాన్ని చెల్లించాలని వారిని క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు జారీ చేయాలని,కేర్ టేకర్లను,హాస్టల్ వార్డెన్లను నియమించి వారిని నైట్ డ్యూటీ ఇతర బోధనేతర పనుల నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకుల మాదిరిగానే సెలవుల,ఐచ్ఛిక సెలవులు వాడుకునే అవకాశం కల్పించాలని రెండవ శనివారం సెలవుగా పరిగణిస్తూ హాలిడే డ్యూటీ కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ మేరకు సహేతుకమైన నిర్ణయం తీసుకుని పార్లమెంట్ కు సమర్పించే సమగ్ర విద్య నివేదిక లోనే బేసిక్ పే నిర్ణయం తీసుకుని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 26న ఛలో అసెంబ్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో కేజీబీవీ టీచింగ్ అండ్ నాట్చింగ్ సిబ్బంది అయినా ఏ కృష్ణవేణి కేసులో వచ్చిన కవిత, అరుణ, శ్రావణి, దేవి ప్రియ, జయంతి, అలేఖ్య, నాగమణి, జ్యోతి, ప్రభావతి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అస్సలు వర్షం పడని గ్రామం గురించి తెలుసుకుందాం

**– ఈ గ్రామంలో వర్షమే కురవదు**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: యెమెన్ లోని అల్ హుతైబ్ గ్రామం ప్రపంచం లోనే అత్యంత వింతైన ప్రదేశం. సముద్ర మట్టానికి సుమారు 3,200 మీటర్ల ఎత్తున పర్వత శిఖరం పై ఉండటం వల్ల ఇక్కడ అసలు వర్షమే కురవదు. మేఘాలన్నీ ఈ గ్రామం కంటే తక్కువ ఎత్తులోనే ఏర్పడటం వల్ల వర్షం పడదు. అందుకే దీనిని 'డ్రై సిటీ' అని పిలుస్తారు. ఇక్కడ మేఘాలు చేతికి తాకే ఎత్తులోనే ఉండటం విశేషం.

# అద్భుతమైన విశేషాలు గల శ్రీరామచంద్ర స్వామి వారి జాతకం



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: జగత్ ప్రభువైన శ్రీ రామచంద్ర స్వామి వారి జాతకంలో అద్భుతమైన విశేషాలు ఉన్నాయని, శ్రీ విష్ణుమూర్తి దశావతారాలలో శ్రీరామావతారం అత్యంత విశిష్టతను సంతరించుకున్నదని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి వారి జాతక విశేషాలను ఆయన ఈ పత్రికాప్రతినిధికి తెలియజేశారు. అవతార పురుషుడైన శ్రీరామచంద్రస్వామి చైత్రమాసంలో, శుక్లపక్షంలో, నవమి నాడు, పునర్వసు నక్షత్ర నాలుగవ పాదంలో, కర్కాటక రాశిలో, కర్కాటక లగ్నంలో జన్మించారు. ఆయన జన్మించిన సమయంలో నవగ్రహాలలో ఐదు గ్రహాలు ఉచ్చస్థితిలో ఉండడం విశేషం. ఆయన జాతక చక్రంలో రవి మేషరాశిలో, గురుడు కర్కాటకరాశిలో, కుజుడు మకరరాశిలో, శుక్రుడు మీనరాశిలో, శని తులారాశిలో ఉచ్చ స్థితిలో ఉన్నారు. చంద్రుడు కర్కాటకరాశిలో స్వక్షేత్రంలో ఉన్నాడు. కర్కాటక రాశిలో గురుడు, చంద్రుడు ఉండుటవలన "గజకేసరియోగం" ఏర్పడినది. ఎవరి జాతకంలోనైనా నవగ్రహాలలో ఐదు గ్రహాలు ఉచ్చస్థితిలో ఉంటే అటువంటి జాతకులు అవతార పురుషులుగాగానీ, లోకనాయకులుగాగానీ ప్రసిద్ధి చెందుతారని జ్యోతిష్యాస్త్రం చెబుతోంది. దేవుడికి గాని, అవతార పురుషులకు గాని వారి జన్మదినం నాడే కల్యాణం నిర్వహిస్తారు. మానవాళికి సకల శుభములను ప్రసాదించే శ్రీ సీతారామకల్యాణం జగత్కల్యాణంగా ప్రసిద్ధి చెందింది.

# కవిత డిగ్రీ కాలేజీ లో ముగిసిన మెడికల్ కోడింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక గట్టయ్య సెంటర్ లోని కవిత డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ లో గత మూడు రోజులుగా మెడికల్ కోడింగ్ అండ్ బిల్లింగ్ మీద లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ టాస్క్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ప్రోగ్రాం కు ట్రైనర్స్ జి లోకేష్, ఎన్ నవీన్ లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు మెడికల్ కోడింగ్ ఉద్యోగ అన్వేషణలో కావలసిన శిక్షణను మెలుకువలు అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్.రాధాకృష్ణమూర్తి, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రోజా రాణి, టాస్క్ ఖమ్మం ఆర్ ఎం పి.దినేష్ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్ లో మెడికల్ కోడింగ్ ప్రాముఖ్యతని వివరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ జీవ, సాంకేతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.పవన్ కుమార్,అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# టెలికాం మౌలిక సదుపాయాల నిధి లేదన్న కేంద్రం

**– దూరప్రాంతాల అభివృద్ధిపై లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**– డిజిటల్ భారత్ నిధితోనే సేవల విస్తరణకు ప్రాధాన్యమని వివరించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: దేశంలో టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ అమలులో ఉందన్న అంశంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అలాంటి ప్రత్యేక నిధి ప్రస్తుతం లేదని వెల్లడించింది. లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం అడిగిన ప్రశ్నలకు కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానం ఇచ్చారు. టిఐడిఎఫ్ లేదు, డిబిఎన్ ద్వారానే సేవలు టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధికి టిఐడిఎఫ్ అనే ప్రత్యేక నిధి లేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, టెలికమ్యూనికేషన్ చట్టం–2023 ప్రకారం ఏర్పాటు చేసిన డిజిటల్ భారత్ నిధి ద్వారా దేశవ్యాప్తంగా టెలికాం సేవలను అందించేందుకు చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. దూరప్రాంతాలపై దృష్టి గ్రామీణ, దూరప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో టెలికాం సేవలను విస్తరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. సేవలు అందని ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంపు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు.

# కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి చేరిక

**భారీ సభలో 8వేల కు పైగా అభిమానులు , అనుచరులతో చేరిక**

**– జీవన్ రెడ్డి కాంగ్రెస్ కు రాజీనామా**

**– పార్టీ మారిన ఎమ్మెల్యేల పై తిరుగుబాటుకు వ్యూహం**

**– ఏప్రిల్ 8న సభలో కేసీఆర్ సమక్షంలో చేరిక కు నిర్ణయం**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి పార్టీ వీడటం ఖాయమైంది. ఇందుకు ముహూర్తం ఫిక్స్ చేసారు. మద్దతు దారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ను వీడుతున్న విషయాన్ని ఖరారు చేసారు. అటు కాంగ్రెస్ నాయకత్వం బుజ్జగింపులు కొనసాగిస్తోంది. బీఆర్ఎస్, బీజేపీ నేత లు జీవన్ రెడ్డితో టచ్ లోకి వచ్చారు. అయితే, జీవన్ రెడ్డికి వస్తున్న ఆఫర్ల వేళ ఏ పార్టీలో చేరేదీ జీవన్ రెడ్డి డిసైడ్ అయ్యారు.జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి జీవన్‌రెడ్డి సేవలందించారు. అయితే, రెండేళ్ల క్రితం పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో ఆయనకు ఏమాత్రం పొసగడం లేదు. సంజయ్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి జీవన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పైగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సంజయ్ కుమార్‌కే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు జీవన్ రెడ్డి ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలను జీర్ణించుకోలేక, కాంగ్రెస్‌లో ప్రాధాన్యం లేనందునే పార్టీని వీడేందుకు సిద్దమయ్యారు. ఇప్పటికే తన మద్దతు దారులతో జీవన్ రెడ్డి పార్టీ వీడుతున్న అంశం స్పష్టం చేసారు. బీఆర్ఎస్ లో చేరేందుకు సిద్దమైన వేళ బీజేపీ నేతల నుంచి భారీ ఆఫర్ రావటం తో సందిగ్ధంలో పడ్డారు. మాజీ మంత్రి నేరుగా జీవన్ రెడ్డిని బీజేపీలోకి రావాలని ఆహ్వానించారు. మద్దతు దారులతో చర్చల తరువాత జీవన్ రెడ్డి ఏ పార్టీలోకి వెళ్లాలనేది డిసైడ్ అయ్యారు.మూడు నియోజక వర్గాలకు చెందిన తన మద్దతు దారులతో సమావేశం అయ్యారు. పార్టీ మార్పు పైన క్లారిటీ ఇచ్చారు. తాను ఎందుకు పార్టీ వీడుతుందీ వివరించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నాయకత్వం బుజ్జగింపులు కొనసాగిస్తోంది. పార్టీ వీడవద్దని ముఖ్య నేతలు కోరుతున్నారు. తాజాగా సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలతో జీవన్ రెడ్డి మరింత ఆగ్రహంతో ఉన్నారు. తాను కాంగ్రెస్ లో కొనసాగలేనని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే మాజీ సీఎం కేసీఆర్ తో సైతం జీవన్ రెడ్డి ఫోన్ లో మాట్లాడినట్లు సమాచారం. జీవన్ రెడ్డి అనుభవానికి అనుగుణంగా తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం పై నిరసనలో భాగంగా రైతులతో కలిసి జీవన్ రెడ్డి ర్యాలీ నిర్వహించారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ బుధవారం కు రాజీనామా చేశారు. జగిత్యాలలో భారీ సభ ఏర్పాటు చేసి

# నేడు కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతలు ప్రారంభం

- నంది మేడారంలో నంది పంపు హౌస్ , లక్ష్మీపూర్ లో గాయత్రి పంప్ హౌస్ మోటార్ల పంపింగ్ - రైతుల పంటల సాగుకు నీరు అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం



హైదరాబాద్, పెద్దపల్లి, నేటి శుభోదయ ::: కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభం కానున్నాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేయడానికి సిద్ధం చేశారు. గురువారం కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని గాయత్రి పంపు హౌస్ లో ఎత్తిపోతలు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. యాసాంగి పంటకు నీరు అందించే విధంగా వారం రోజులపాటు పంపింగ్ కొనసాగించవచ్చని సమాచారం

# పెట్రోల్ కొరతతో బంక్ వద్ద భారీ రద్దీ

కానిస్టేబుల్ అశోక్ రెడ్డి చాకచక్యంతో పరిస్థితి అదుపులోకి



కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద పెట్రోల్ కొరత కారణంగా వాహనదారులు భారీగా తరలివచ్చి జన సందోహం ఏర్పడింది. ఉదయం నుంచే పెట్రోల్ కోసం ప్రజలు పెద్ద ఎత్తున బంక్ వద్దకు చేరుకుని బారులు తీరారు. కొరత నేపథ్యంలో సరఫరా ఆలస్యం కావడంతో వాహనదారులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, రద్దీ మరింత పెరిగింది.బంక్ పరిసరాల్లో వాహనాలు ఎక్కువగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. కొంతసేపు పరిస్థితి అదుపు తప్పేలా కనిపించడంతో స్థానికులు ఆందోళన చెందారు. ఈ సమయంలో పోలీసులు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు.ముఖ్యంగా కానిస్టేబుల్ అశోక్ రెడ్డి చురుకుగా వ్యవహరించి వాహనదారులను క్రమబద్ధంగా వరుసలో నిలబెట్టి, ట్రాఫిక్‌ను సవ్యంగా నడిపించారు. ఆయన సమయోచిత నిర్ణయాలు, చాకచక్యమైన చర్యల వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# వంటగ్యాస్ బుకింగ్ గడువు మళ్లీ పెంపు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల కొరత ఉన్న సంగతి తెలిసిందే. ఈ సిలిండర్ల కొరత కారణంగా దేశ వ్యాప్తంగా ఉన్న హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లన్నీ మూత పడిపోయాయి.యుద్ధం నేపథ్యంలో ఈ పరిస్థితి నెలకొంది. అయితే ఇప్పటికే సిలిండర్ల కొరత ఉన్న నేపథ్యంలో వంట గ్యాస్ బుకింగ్ రూల్స్ ను ఆయిల్ కంపెనీలు మరింత కఠిన తరం చేశాయి. డబుల్ సిలిండర్ ఉన్నవాళ్లు 35 రోజుల తర్వాతే రీఫిల్ బుక్ చేసుకోవాలని స్పష్టం చేశాయి. అదే సమయంలో సింగిల్ సిలిండర్ ఉన్నవాళ్లు 25 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని సూచనలు చేశాయి ఆయిల్ కంపెనీలు. ఇక అటు ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న వినియోగదారులు మాత్రం ప్రతి 45 రోజులకు ఒక సిలిండర్ బుక్ చేసుకోవాలి. పట్టణ, గ్రామీణ ప్రాంత వాసులకు కూడా ఈ రూల్ వర్తిస్తుంది. రూల్స్ కు అనుకూలంగా బుకింగ్ చేసుకోకుండా, అంతకంటే ముందుగా గ్యాస్ బుకింగ్ చేస్తే సిస్టం ఆటోమెటిక్ గా బ్లాక్ చేస్తుందని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి.

# గురువుల పట్ల గౌరవం మా సంస్కృతి

బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు జరపల లావణ్య, శివకృష్ణ దంపతులు



బోనకల్,మార్చి 25 :: మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ కోచ్ అమరేసి లింగయ్య అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకొని బోనకల్ మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ 9వ వార్డ్ మెంబర్ జరపల లావణ్య, శివ కృష్ణ దంపతులు మంగళవారం ముష్టికుంట్ల గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి కోచ్ అమరేషి లింగయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ లావణ్య దంపతులు మాట్లాడుతూ... బోనకల్ మండల కేంద్రంలో బాల్ బాడ్మింటన్ క్రీడల్లో ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్ది జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో ఆడేందుకు కృషిచేసిన గురువు అమరేసి లింగయ్య అని అన్నారు. గురువులు పట్ల గౌరవం మా సంస్కృతి అని వారు అన్నారు. ముందు ముందు మా దంపతుల ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయనీ సందర్భంగా తెలియజేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్

బూర్గుల వెంకటమ్మ జ్ఞాపకార్థంగా ఎన్ పిఎల్ టోర్నమెంట్ ప్రారంభం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... తన నాయనమ్మ వెంకటమ్మ జ్ఞాపకార్థంగా ఎన్ పి ఎల్ టోర్నమెంట్ ప్రారంభించినట్టు తెలిపారు. యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. గ్రామ సర్పంచ్ బండారి లింగం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, వార్డు సభ్యులు నయీశీఖాన్, గణపురం మహేందర్, మరియు తోట్ల నరసింహ, శరత్ రెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, సత్యం స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, బూర్గుల రాజు, జెల్లా బాల్ రాజ్, యాదగిరి నరసింహ ఆయిలా మహిపాల్ గౌడ్, మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్టుగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు

# పేద రోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంరిలీఫ్ ఫండ్ తో ఆర్థిక చేయూత:కెఎల్ఆర్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ... పేద రోగులకు ఆర్థికంగా అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంరిలీఫ్ ఫండ్) ద్వారా సహాయం అందిస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.మంగళవారం తుక్కుగూడలోని కార్యాలయంలో పలువురు రోగులు,వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆస్పత్రి చికిత్సలు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద రోగికి అవసరమైన ఆస్పత్రి చికిత్సలు, సీఎంరిలీఫ్ ఫండ్,ఎల్ఓసి లు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వంపై భారం పడినా కూడా పేదలకు అందించే సంక్షేమ పథకాల్లో ఎలాంటి కోతలు లేకుండా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.కార్పొరేట్ వైద్యం సహా రేషన్ కార్డులు కలిగిన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్రచికిత్సలు మరియు వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.పేద రోగుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,రోగులు,వారి బంధువులు పాల్గొన్నారు.

# ఆటోల అనుమతి రద్దు చేసే యోచన

- కొండపైకి వెళ్లేందుకు ఒక్కో ఆటోకు ఏటా రూ.18 వేల రుసుం వసూలు
- రోజుకు 287 ఆటోలకు అనుమతి
- 14 నెలలుగా రూ. 60.27 లక్షల బకాయి
- ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీకి బ్రేక్



యాదగిరిగుట్ట , నేటి శుభోదయ ::: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండపైకి భక్తులకు తరలించేందుకు వెళ్లే ఆటోల అనుమతిని దేవస్థాన అధికారులు రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. 14 నెలలుగా దేవస్థానానికి ఇవ్వాల్సిన రుసుం పెండింగ్‌లో ఉంది. సుమారు రూ. 60.27 లక్షలు బకాయిలను ఆటో కార్మికులు చెల్లించాల్సి ఉంది. కొన్ని నెలలుగా నోటీసులు ఇచ్చినా ఆటో కార్మికులు స్పందించక పోవడంతో అనుమతిని రద్దు చేయాలని దేవస్థాన అధికారులు నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో అధికారంలోకి రాగానే కొండపైన ఆటో కార్మికులకు ఎన్నికల సమయంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీకి ఆదిలోనే బ్రేక్ పడే అవకాశం ఉంది.

## పెండింగ్‌లో రూ.60.27 లక్షలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పునర్నిర్మాణం తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచితంగా ఆర్టీసీ సేవలను ప్రారంభించింది. గుట్ట నూతన బస్టాండ్, కల్యాణకట్ట, లక్ష్మీపుష్కరిణి, పార్కింగ్ ప్రాంతంలో భక్తులు ఆర్టీసీ బస్సు ఎక్కితే ఉచితంగా కొండపైకి తరలిస్తున్నారు. డబ్బులు చెల్లించే అవసరం లేకుండా ఉండటంతోపాటు ఘాట్ రోడ్ల పనులు కొనసాగుతుండటంతో ఎక్కువ మంది భక్తలను ఎక్కించుకొని వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం ఉండటం, కొండపైన స్థలం తక్కువ ఉండటం వంటి పలు ప్రధాన అంశాలు, భక్తుల భద్రత దృష్ట్యా కొండపైకి ఆటోల అనుమతిని రద్దు చేసింది. అనంతరం ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్‌తో అనుమతిని ఇచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకరించింది. ఇంతలోనే ఎన్నికలు రావడంతో ప్రభుత్వం మారింది. ఆటోలను కొండపైకి అనుమతినిస్తామంటూ ఎన్నికల సమయంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీనివ్వడం అమలులో గతంలో మాదిరిగా దేవస్థానానికి ఒక్కో ఆటో చొప్పున రుసుం చెల్లించాలని ఒప్పందం కుదిరింది. మొత్తం కొండపైకి 296 ఆటోలకు అను

మతినిచ్చారు. ఇందులో 9 మంది ఆటో యూనియన్ నాయకుల ఆటోలకు రుసుంను మినహాయింపు నిచ్చారు.మిగతా 287 ఆటోలకు రుసుంను విధిస్తూ కొండపైకి భక్తులకు తరలిస్తున్నాయి. 287లో ఒక్కొక్క ఆటోకు నెలకు రూ.1500 ఉండగా ప్రతి ఏటా రూ.18 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం కలిపి నెలకు రూ.4,30,500 దేవస్థానం నిత్యన్నదానం ఖాతాలో జమ చేయాలి. 2024 ఫిబ్రవరి నుంచి 2025 జనవరి వరకు మాత్రమే చెల్లించారని దేవస్థాన గణాంకాలు చెబుతున్నాయి. మిగతా 2025 నుంచి మార్చి 2026 వరకు 14 నెలలు రుసుం రూ.60.27 లక్షలు నగదు పెండింగ్‌లో ఉన్నాయని దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ నెలాఖరులోగా చెల్లించకపోతే కొండపైకి ఆటోల అనుమతిని పూర్తిస్థాయిలో రద్దు చేసేందుకు దేవస్థాన అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## - ఎమ్మెల్యే హామీకి బ్రేక్

ఎన్నికల సమయంలో యాదగిరికొండపైన ఆటోబి యూనియన్ కార్మికులకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీల వర్షం కురిపించారు. అధికారంలోకి రాగానే కొండపైకి వాహనాలను అనుమతినిచ్చి ఆటో కార్మికులకు అండగా నిలుస్తామని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే 2024 ఫిబ్రవరి 11న కొండపైకి ఆటోలను వెళ్లేందుకు అనుమతిని సైతం మంజూరు చేసి ప్రారంభించారు. ఆటోలో అధికారులను ఎక్కించుకొని ఎమ్మెల్యే స్వయంగా కొండపైకి నడిపించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, అనుమతికి ఒక్కో ఆటోకు నెలకు రూ.1500 చెల్లించాలని షరతులు పెట్టడంతో కార్మికుల కాస్త ఇబ్బందిపడ్డారు. తప్పని పరిస్థితిలో ఒప్పుకున్నారు. కానీ, ఉచిత బస్సులు ఉండటంతో ఆటోలకు ఆదరణ అంతంత మాత్రమే ఉంది. దీంతో దేవస్థానానికి చెల్లించాల్సి రుసుంను చెల్లించే పరిస్థితి లేకుండా పోయింది. దాదాపు 14 నెలలుగా ఇవ్వాల్సిన రుసుం రూ. 60.27 లక్షలకు పెరిగింది. ఇంత మొత్తం చెల్లించాలా.. ఎలా.. అనే ఆలోచన కార్మికులు ఉన్నట్లుగా సమాచారం. హామీ ఇచ్చినట్టే ఇచ్చి ఈ కొర్రిలేంటని గుర్రుగా ఉన్నట్లు సమాచారం.

# ఇంధన కొరత వార్తలు అవాస్తవం రాష్ట్రంలో సరిపడా నిల్వలు ఉన్నాయ్

వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి25:)రాష్ట్రంలో ఇంధన కొరతపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ మరియు పెట్రోలియం ఆయిల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ స్పష్టం చేశాయి.రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ సరిపడా నిల్వలు ఉన్నాయని,సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని వెల్లడించాయి.తప్పుడు ప్రచారాల కారణంగా పెట్రోల్ బంకుల వద్ద అనవసర రద్దీ ఏర్పడుతున్నదని,దీని వల్ల కొన్నిచోట్ల తాత్కాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.అయితే ఎక్కడా ఇంధన కొరత లేదని స్పష్టం చేశారు.ఆయిల్ కంపెనీల వద్ద తగిన నిల్వలు ఉండి నిరంతర సరఫరా కొనసాగుతోందని,రవాణా కారణాల వల్ల ఎక్కడైనా ఆలస్యం జరిగినా అది తాత్కాలికమేనని తెలిపారు.సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని,నిర్ధారణ లేని సమాచారాన్ని పంచుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని,బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఇంధన సరఫరా పటిష్టంగా కొనసాగుతోందని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో కొప్పుల నర్సింహ రెడ్డి,నరేష్ యాదవ్,అమరేష్ ముదిరాజ్,పోరెడ్డి రవీందర్ రెడ్డి,ఆల్వాల మధుకర్ గౌడ్,మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచులూరులో సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ సుమలత కృష్ణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి24:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రాచులూరు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఊపందిస్తూ సర్పంచ్ తిరుగమల్ల సుమలత కృష్ణ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈరోజు గ్రామంలోని గుంటి అంజయ్య ఇంటి నుండి గుర్జని చంద్రయ్య ఇంటి వరకు గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ ద్వారా రూ.4,00,000 వ్యయంతో సిసి రోడ్డు మంజూరు చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిక్కల కృష్ణ,వార్డు సభ్యులు తాళ్ల వెంకటేష్,గానుగుపేట రాజు,మరాఠీ అండాలు,గ్రామ పెద్దలు కుమ్మరి కిష్టయ్య, తిక్కల కృష్ణతో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధికి ఇలాంటి పనులు మరింతగా చేపడతామని సర్పంచ్ తెలిపారు

# జల్‌పల్లి సర్కిల్‌లో సార్ కార్యక్రమంపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి25) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జెల్ పల్లి లో మంగళవారం,వచ్చే నెలలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై జల్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ మరియు ఏ.ఈ.ఆర్.వో వెంకట్ రామ్ ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధికారి తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫార్మ్‌లను పంపిణీ చేయాలని సూచించారు.ప్రజలకు ఈ కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు,ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన అవసరమైన పత్రాలను సేకరించాలని తెలిపారు.అలాగే ఎలాంటి అవకతవకలు, విమర్శలకు తావు లేకుండా పారదర్శకంగా,సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జల్‌పల్లి సర్కిల్ ఏఎంసి వినయ్ కుమార్,ఎలక్షన్ డిటి తాజుద్దీన్,బూత్ లెవల్ సూపర్వైజర్లు మరియు బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# మహేశ్వరం కేంద్రంలో అంబేద్కర్ జగ్జీవన్‌రాం విగ్రహాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 25:)మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు తక్షణమే రక్షణ కల్పించాలని స్థానిక నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, 1991 సంవత్సరంలో శంకుస్థాపన చేసి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి ఆ ప్రాంతం "అంబేద్కర్ చౌరస్తా"గా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. అయితే ఇటీవల కొంతమంది రాజకీయ దురుద్దేశ్యాలతో మహనీయుల విగ్రహాలను అవమానించేలా ప్రవర్తిస్తూ, కుల, మత ఘర్షణలకు దారితీసే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.శివాజీ విగ్రహాల ఏర్పాటుకు ఇతర ప్రాంతాల్లో సరైన స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం వల్ల దళితులను రెచ్చగొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని తెలిపారు.కాబట్టి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు పోలీస్ రక్షణ కల్పించి, శాంతి భద్రతలు కాపాడాలని, అదే విధంగా ఆ ప్రదేశంలో ఇతర విగ్రహాల ఏర్పాటు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి, చిలకమర్రి నర్సింహా, హన్మగళ్ల చెంద్రయ్య, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్లా ప్రశాంత్, బక్కని రవి మాదిగ (సీనియర్ నాయకులు), ఏలే భూషణ్, ఎస్. సంజీవ్, ఎస్. ఆనంతయ్య, డాక్టర్ జంగన్న, బి. అగమయ్య, డి. నర్సింహా, ఏలే చెన్నయ్య, పుట్లగారి చెంద్రయ్య, పెయ్యాల దేవేందర్, బహదూర్ గూడెం మహేందర్, డి. కిరణ్, ఆకాష్ రాజ్, గణేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలలో ఘనంగా శ్రీ చైతన్యోత్సవ్2026



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో "శ్రీ చైతన్యోత్సవ్2026" కార్యక్రమం "కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్" అనే థీమ్‌తో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కలర్స్ ఆఫ్ ఇన్నోవేషన్ కార్యక్రమంలో జేఎన్‌టీయూ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను అభినందించారు. విద్యార్థుల చదువులో రీసెర్చ్ అనేది కీలక భాగమని, దేశ విదేశాల్లో విద్యార్థులు సామాజిక స్పృహతో పరిశోధనలు చేస్తున్నారని తెలిపారు. శ్రీ చైతన్య విద్యార్థులు కూడా సమాజానికి అవసరమైన అంశాలపై పరిశోధనలు చేయాలని, దానిని తమ బాధ్యతగా భావించాలని సూచించారు.ఈ ఉత్సవంలో భాగంగా నిర్వహించిన సామాజిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్లడ్ డొనేషన్, అనాధాశ్రమాల సందర్శన వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. మెకానికల్ విభాగం విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ కార్, ఈసీఈ విద్యార్థుల రాడార్ ప్రాజెక్ట్, ఎలక్ట్రికల్ విద్యార్థుల సోలార్ ప్రాజెక్ట్స్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయని తెలిపారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై శ్రద్ధతో పాటు సమాజంపై బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. బీటెక్, ఎంబీఏ, డిప్లొమా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పోస్టర్ ప్రెజెంటేషన్, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచినట్లు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యంగా డిప్లొమా విద్యార్థులకు ప్రేరణనిస్తాయని అన్నారు.కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించడానికి అవసరమైన మెలకువలను వివరించారు. డైరెక్టర్ మల్లెంపాటి విద్య మాట్లాడుతూ ఉత్సవంలో నిర్వహించిన కార్యక్రమాలను వివరించి, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. గురువారం



నిర్వహించే కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు హేమచందర్ తన బృందంతో లైవ్ మ్యూజిక్ ప్రదర్శన ఇస్తారని తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ రావు తేజ్ విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి పుస్తక పఠనం, యోగ వంటి మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి ఆచరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డా. సుదర్శన్, ఏఓ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జ్ కృష్ణప్రసాద్, విభాగాధిపతులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, శ్రీకుమార్ తదితరులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేము నరేందర్ రెడ్డిని కలిసిన నందిగామ నర్సింహా గ్రామాభివృద్ధి సమస్యలపై వినతి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి25:) మంగళవారం గచ్చిబౌలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేము నరేందర్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహా కలిసి శాలువా కప్పి సత్కరించారు.ఇటీవల ఆయన రాజ్యసభ సభ్యునిగా నియామకం పొందిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేసి ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి,ముఖ్యంగా సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వేము నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## 10 నెలల పసికందుకు అరుదైన శాస్త్ర చికిత్స




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ప్రాంతానికి చెందిన 10 నెలల బాబు ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న తరుణంలో ఆ బాబు తల్లిదండ్రులు హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స అందించి వైద్యులు అత్యాధునిక హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ మార్పిడి చేసి కొత్త జీవితాన్ని అందించారని ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్ వెల్లడించారు . ఇది వారసత్వంగా వచ్చే అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా అనే అరుదైన ఎముక మజ్జ వ్యాధి . గతేడాది డిసెంబర్ 26న సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తీసుకొచ్చారు . సమగ్ర క్లినికల్ పరీక్షల అనంతరం అమె గాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా ఉన్నట్లు మరియు ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉండటాన్ని గుర్తించారు . శస్త్రచికిత్స పూర్తిచేసుకున్న చిన్నారితో వైద్య బృందం నిర్ధారణ అయిందని ఇది తీవ్రమైన థ్రోంబోసైటోపె నియా , రక్తస్రావం , ప్రమాదంతో కూడిన అరుదైన వారసత్వంగా వచ్చే ఎముక మజ్జ వైఫల్య రుగ్మతగా గుర్తించి తండ్రి మూల కణాలను ఉపయోగించి హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్ జనవరి 8న విజయవంతంగా నిర్వహించారు . బాబు వైద్యపరంగా స్థిరంగా ఉన్నాడని నిర్ధారించుకున్న తరువాత డిశ్చార్జ్ చేశామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు , బాల కృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

## యూరియా యాప్ తో రైతుల ఇబ్బందులు కర్రెండ్ల నరేందర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 25:) రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ…యురియా యాప్ తో రైతులు ఇబ్బంది పడుతున్నారని కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.యాప్ లో యూరియాని బుక్ చేసినప్పటికీ వ్యవసాయ శాఖ సిబ్బంది మరొకసారి పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు ఎందుకు తీసుకుంటున్నట్టు యాప్లు బుక్ చేసుకుని కోడ్ నెంబర్ చెప్తే సరిపోయే దానికి రైతులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా రైతులకు సహకరించకపోవడం విడ్డూరం అనిపిస్తుంది. వ్యవసాయ శాఖ మండల ఆఫీసర్ ఇన్చార్జ్ కాకుండా రైతులకు అందుబాటులో ఉండేట్టు మండల వ్యవసాయ అధికారిని నియమించాలని డిమాండ్ చేస్తున్నాం

## పెన్షనర్ల మధ్య విభజన వద్దు



ఖమ్మం, నేటి శుభోదయ ::: పెన్షనర్ల మధ్య విభజన వద్దు కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి 25న పార్లమెంటులో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం పెన్షనర్ల మధ్య విభజన ఉంటుందని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయా మండల తహసిల్దార్ కార్యాలయాల, ఖమ్మం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద పెన్షనర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా బుధవారం పెన్షనర్లు ఆందోళన చేపట్టారు. పెన్షన్ వ్యాలిడిషన్ చట్టం ఆమోదించిన మార్చి 25న నిరసన దినంగా పాటించి భారత ప్రధానమంత్రి కి జిల్లాలోని అన్ని మండలాల ద్వారా మహా విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. చట్టం రద్దు కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వందలాదిమంది పెన్షనర్లు ఈరోజు నల్లబ్యాడ్జీలు ధరించి వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని పెన్షనర్ల మధ్య విభజన వద్దని పెన్షన్ హక్కుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్ల కార్డులు చేతగోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య, టి వేణు మాట్లాడుతూ పెన్షనర్లను గ్రూపులుగా విభజించి పెన్షన్ సవరణలను అర్హత ఉన్నవారికి ఎప్పటినుండి పెన్షన్ సవరణలు ఎప్పటినుండి అమలు చేయాలని అధికారం కేంద్ర ప్రభుత్వం లో




ఉందని ఇది గతంలో నకారా సాధించిన న్యాయ పోరాటానికి వ్యతిరేకమని అందువలన వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దుచేసి పెన్షనర్ల హక్కులను కాపాడాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కు ప్రధానమంత్రి పంపించే వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పి సాంబశివరావు, ఆర్ దుర్గా దేవి, జిల్లా కార్యదర్శి టి జనార్ధన్ రావు, కాజా మొయినుద్దీన్, పి జానయ్య, జిల్లా నాయకులు బి ఉపేందర్ రావు ,సి బాబురావు, నగర శాఖ నాయకులు పి బసవరావు, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ , రమేష్, ఆదినారాయణ, సిహెచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కూషాయిగూడ కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్ ప్రారంభం చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్మల్కాజిగిరి, మార్చి 25:కూషాయిగూడలోని మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కోర్టు ప్రాంగణంలో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్ను బుధవారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వి. బాల భాస్కర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నమెంట్ ప్లీడర్ కె. రాంచందర్ రెడ్డిని కలెక్టర్, జడ్జి అభినందించారు. న్యాయవాదులకు అవసరమైన సౌకర్యాలు మెరుగుపరచడం ద్వారా న్యాయ సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెకండ్ అదనపు జిల్లా జడ్జి అమరావతి, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి. కిరణ్ కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రవీందర్, ఫస్ట్ జూనియర్ సివిల్ జడ్జి రాజు, సెకండ్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి, మూడవ జూనియర్ సివిల్ జడ్జి సరళరేఖ, సీనియర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బాపిరెడ్డి, జూనియర్ ఏజీపీ సునితారాజ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, యాక్టింగ్ ప్రెసిడెంట్ సంజయ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలాలి సర్కిల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే నాథుడే కరువయ్యారు....**

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు....**



నేరేడ్ మెట్, మార్చి 25:జీహెచ్ఎంసీ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా అన్న సందేహాలు వినాయక్నగర్ డివిజన్లో తలెత్తుతున్నాయి. మౌలాలి సర్కిల్ పరిధిలోని వినాయక నగర్ డివిజన్ లో ఓల్డ్ సఫీల్ గూడ లో 360 గజాల స్థలాన్ని రెండు భాగాలుగా చూపించి రెండు అనుమతులు తెచ్చుకుని, అసలు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ బిల్డర్లు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.నియమాల ప్రకారం 360 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టాలంటే చుట్టూ కనీసం 4 అడుగుల సెట్బ్యాక్, ముందుభాగంలో 10 అడుగుల సెట్బ్యాక్ తప్పనిసరి. అయితే ఈ నిబంధనలన్నింటినీ తప్పించుకునేందుకు ఒకే స్థలాన్ని రెండు ప్లాట్లుగా చూపించి వేర్వేరు అనుమతులు తెచ్చుకుని, సెట్బ్యాక్ లేకుండా స్టిల్ట్ ప్లస్ మూడు అంతస్తుల భవనాలు కట్టేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఓల్డ్ సఫిల్గూడ ప్రాంతంలో ఓ ప్రముఖ వైద్యుడు ఇదే తీరులో నిర్మాణం చేపడుతుండగా, అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. మరోవైపు ఓల్డ్ సఫిల్గూడ చౌరస్తాలో ఒక నిర్మాణ వ్యాపారి స్టిల్ట్ ప్లస్ టు అనుమతులు మాత్రమే పొంది, అదనంగా మరొక అంతస్తును వేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరూ అడ్డుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు .ఇంత బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నా జీహెచ్ఎంసీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికారులతో బిల్డర్లకు ఉన్న అనుబంధాలే ఈ అక్రమాలకు మూలమని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టం కలుగుతుండగా, ప్రజల భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. అయినప్పటికీ సంబంధిత శాఖల నిర్లక్ష్యం, మౌనం పలు అనుమానాలకు తావిస్తోంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అభిరుచులకు పదును పెట్టి ప్రతిభను వెలికితీయండి

### కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 25:చదువుతో పాటు విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా అంశాలను ఎంపిక చేసుకొని వాటిపై దృష్టి సారించి నైపుణ్యం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. తమ ప్రతిభను ఆధునిక సాంకేతిక వేదికల ద్వారా ప్రదర్శించేలా ముందుకు రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.బుధవారం కీసర మండలం నాగారంలో ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కాలేజీని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రతి రోజు సమయానికి పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, వసతిగృహంలో బోధన విధానం గురించి ప్రిన్సిపల్ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, గేమ్స్ మరియు వ్యక్తిగత అభిరుచుల్లోనూ ప్రతిభ కనబరిచి అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం అవసరమైన శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలంటే బిడియాన్ని విడిచి, తెలిసిన విషయాలను నలుగురి ముందుంచి చెప్పగలగాలని సూచించారు.మారుతున్న టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకొని స్మార్ట్ వర్క్ చేయాలని, దీంతో సమయం ఆదా అవుతుందని తెలిపారు. ప్రస్తుతం చాట్



జిపిటి, జెమిని, పెర్ప్లెక్సిటీ వంటి ఎఐ సాధనాల వినియోగం పెరుగుతోందని, వీటి ద్వారా పెయింటింగ్, వెబ్ డిజైనింగ్, ప్రోగ్రామింగ్, ఫ్యాషన్ టెక్నాలజీ రంగాల్లో విశేష అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.మంచి అలవాట్లు అలవరచుకోవడం, సబ్జెక్టుపై లోతైన అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని, సబ్జెక్ట్ అంటే కేవలం పాఠ్యపుస్తకాల పరిమితిలో కాకుండా ప్రపంచ పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇంగ్లీష్పై పట్టు సాధించి స్టేజ్ ఫియర్ను తొలగించుకోవాలని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థినులు క్రీడా సామగ్రి అవసరాన్ని తెలియజేయగా, ఫుట్బాల్, చెస్ వంటి ఆట వస్తువులను త్వరలోనే అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అవసరమైన వసతులు, ఆట సామగ్రి వివరాలతో ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, కీసర ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధవలకు ఆర్థిక భరోసా ఎన్ఎఫ్బీఎస్ పథకానికి దరఖాస్తులు ఎమ్మార్వోకు సమర్పణ



మల్కాజిగిరి, మార్చి 25:పేద, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ (ఎన్ యఫ్ ఎస్ )పథకం కింద భర్తను కోల్పోయిన 26 మంది మహిళలకు దరఖాస్తులను మల్కాజిగిరి ఎంఆర్వోకు సమర్పించినట్లు నేరేడ్ మెట్ డివిజన్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు జె. కె. సాయి కృష్ణ గౌడ్ పేర్కొన్నారు.మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నేరేడ్మెట్ డివిజన్ లోని జె. కె కాలనీలో ఈ కార్యక్రమం నిర్వహించబడిందని సాయి కృష్ణ గౌడ్ తెలిపారు . ఈ సందర్భంగా జె.కే. సాయి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఎన్ఎఫ్బీఎస్ పథకం ద్వారా కుటుంబ పోషకుడిని కోల్పోయిన మహిళలకు ఒకసారి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవనోపాధికి తోడ్పడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి మహిళ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శంకర్రావు, రాజేష్ గౌడ్, నవీన్, రామ్రాజ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి బస్తీ దవాఖానాలు కీలకం బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్



మల్కాజిగిరి, మార్చి 25:పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా బస్తీ దవాఖానాలను అందుబాటులోకి తీసుకురావాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి చేస్తున్నారనీ గౌతమ్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ టీఆర్ఎస్ నాయకులు రాము యాదవ్ పేర్కొన్నారు . ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం సమర్పించగా, కలెక్టర్ స్పందించి డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) లావణ్యకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్టాప్ కాలనీలో పేదల కోసం నిర్మించిన బస్తీ దవాఖాన భవనాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ లావణ్య స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, త్వరలోనే బస్తీ దవాఖాన సేవలను ప్రారంభించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భైరుఅనిల్, మర్రి శ్రీనివాస్, వెంకటేష్, అశోక్ తదితరులు, హిల్టాప్ కాలనీ బస్తివాసులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

**మహేశ్వరం/కందుకూరు మండలాల్లో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యటన లబ్ధిదారుల ఆనందం వెల్లివిరిసింది**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ బాయి తండా,గంగారంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చెన్న లక్ష్మారెడ్డి హాజరై గృహప్రవేశాన్ని నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకువస్తోందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందోత్సాహాలతో కిచ్చెన్నకి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,ఉప సర్పంచ్ మహేందర్,వార్డ్ సభ్యులు మునావత్ రవి, ఎం.లావణ్య, ఎం.పద్మ, ఎం.ధర్మ, ఎం.గోపి, ఎం.భాస్కర్, ఎం.శ్రీనివాస్ తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా జినుకుంట్ల చంద్రశేఖర్

**-సర్పంచ్ జీనికుంట్ల చంద్రశేఖర్ ను సన్మానించిన గట్టు ఇప్పలపల్లి గ్రామ పాలకవర్గం**



నేటిశుభోదయ తలకొండపల్లి (మార్చి:25) తలకొండపల్లి మండలకేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా కటికల శేఖర్ యాదవ్,గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం గట్టు ఇప్పలపల్లి గ్రామ ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు గ్రామపంచాయతీ బృందం సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో తలకొండపల్లి మండల సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు,నా గట్టుపల్లి పాలకవర్గం సభ్యులకు నన్ను అభిమానించే నా ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు, గ్రామ అభివృద్ధికి నిరంతరం కష్టపడి పని చేస్తానని అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తెస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,అనిత,కొండమోని రాజశేఖర్,దుబ్బ మల్లేష్,జోల మంజుల,కోల శ్రీను,ఆసియా బేగం,ఎంగి వెంకటమ్మ,మొకురాల అశోక్ గౌడ్,గాదే రేన్ రెడ్డి,విజయ్ ఎగిరాజు,విలేజ్ రెవెన్యూ అధికారి. తదితరులు పాల్గొనడం జరిగింది.

## 7 లక్షల వ్యయంతో మంచినీటి పైపులైన్ల నిర్మాణం పనులు ప్రారంభం

**: మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి**



శామీర్ పేట,మార్చి 25: అలియాబాద్ మున్సిపాలిటీ ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ స్థానిక కౌన్సిలర్ తో కలిసి 14వ వార్డు లాల్గాడి మలక్పేటలో శివాలయం కట్ట సమీపం నుంచి ఎస్సీ కాలనీ నీటి నిల్వ కేంద్రం వరకు రూ.7 లక్షల వ్యయంతో కొత్త మంచినీటి పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా కల్పించడం పురపాలక సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వేసవిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఖన్ రెడ్డి మాలతి మాధవ రెడ్డి, వార్డు ప్రజాప్రతినిధులు కైరా గణేశ్, థాల్ల స్వప్న, తలారి మౌనిక, గుర్కల దీపా, గాదె వెంకటేష్, గూడె వెంకటేష్, ఎల్లు దీపికా, మౌనిక వంగరి, సరసం వనజా, సామల జశ్వంత్ రెడ్డి, సహాయ ఇంజినీరు సనా షాహీన్తో పాటు స్థానికులు పాల్గొన్నారు.26ఎస్ ఎమ్ పి టి 1 మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి తో పాటు కమిషనర్ చంద్రశేఖర్ స్థానిక కౌన్సిలర్ తదితరులు

## మార్చి 31లోపు ట్రేడ్ లైసెన్సుల పునరుద్ధరణ తప్పనిసరి

**మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్**

శామీర్ పేట, మార్చి 25: అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ బిల్లులను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. 202526 సంవత్సరానికి చెందిన ట్రేడ్ లైసెన్సులు ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో, గడువులోగా పునరుద్ధరణ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు.202627 సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సుల పునరుద్ధరణ రుసుమును మార్చి 31లోపు ఆన్లైన్ ద్వారా లేదా బిల్ సేకరించేవారి వద్ద, పురపాలక కార్యాలయంలో చెల్లించి లైసెన్సులను పునరుద్ధరించుకోవచ్చని తెలిపారు. గడువు దాటిన అనంతరం రుసుము చెల్లించని పక్షంలో మున్సిపల్ చట్టం2019 ప్రకారం 25 శాతం జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.కావున పట్టణంలోని వ్యాపారులు గడువులోగా రుసుము చెల్లించి తమ ట్రేడ్ లైసెన్సులను పునరుద్ధరించుకోవాలని అయన సూచించారు.

## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో విస్తృతోపన్యాసాలు



నేరేడ్ మెట్, మార్చి 25:ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిలో బోటనీ, మైక్రో బయాలజీ విభాగాల ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలిచాయని ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఎం. గుణాకర్ తెలిపారు.బోటనీ విభాగం కార్యక్రమానికి డాక్టర్ ఆర్. లలిత అధ్యక్షత వహించగా, వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ ఓ. పద్మజ “యాంజియోస్పెర్మ్స్ ఎంబ్రియాలజీ”పై వివరించారు. మొక్కల అభివృద్ధి ప్రక్రియపై స్పష్టత కల్పించారు.మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్చర్ల బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. మాధురి “ఎంహెచ్సీ మాలిక్యూల్స్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు”పై ఉపన్యాసం ఇచ్చారు.ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజేశ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచకట్టు వేడుకలో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు



దమ్మపేట ప్రతి నిధి నేటి శుభోదయ-:దమ్మపేట మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్లో కొలిశెట్టి ప్రదీప్‌ప్రసన్న దంపతుల కుమారులు దిలీప్, చార్విక్‌ల పంచకట్టు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేసి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సూర్యనారాయణ సహా స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహేశ్వరం శివగంగ కోనేటి నీటిలో పడి వృద్ధురాలి మృతి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 25:)రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండల కేంద్రంలోని శివ గంగ కోనేటి పరిధిలో ఒక వృద్ధ మహిళ నీటిలో పడి మృతి చెందినట్లు మహేశ్వరం పోలీసులు నిర్ధారించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆనవాలు:ఎరుపు రంగు చీర ధరించి ఉండగా, రెండు చేతులకు పచ్చ బొట్లు, బంగారు రంగు గాజులు ఉన్నాయి. మెడలో ఎరుపు రంగు పూసల గొలుసు ధరించి ఉంది. మృతురాలి వయస్సు సుమారు 55 నుండి 65 సంవత్సరాల మధ్యగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఫోటోలో కనిపిస్తున్న మృతురాలి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు దయచేసి మహేశ్వరం పోలీస్ స్టేషన్‌కు సంప్రదించి తెలియజేయగలరు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: ఎస్ హెచ్ ఓ మహేశ్వరం: 8712662368 ఎస్సై మహేశ్వరం: 8712662404 పీస్ మహేశ్వరం: 8712662684

## మండలకేంద్రంలో తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహణ

**సర్పంచ్ మల్లెల సాయిచరణ్.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి 25.: సిరికొండ మండలకేంద్రంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించి గ్రామంలో నిర్మించే ప్రతి నూతన ఇండ్లుగాని, ప్రహరీ గోడలు గాని, ఎలాంటి నిర్మాణలు అయిన గ్రామ పంచాయతీ పర్మిషన్ లేనిది నిర్మాణలు చేపట్టకూడదు అని మరియు నూతన గృహాల యొక్క మెట్లుగాని, ర్యాంపులు గాని, రోడ్లపై నిర్మించకుండ ఉండాలి అని ఒకవేళ అక్రమంగా డ్రైనేజీల పైన గాని రోడ్డుపైకి మెట్లుగాని ర్యాంపులుగాని నిర్మిస్తే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం మరియు వాటిని తొలగించడం జరుగుతుంది అని ఈ సమావేశంలో తాపీమేస్త్రి వాళ్లకి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యమ శోభన్, పంచాయతి సెక్రటరీ వినీల్, వార్డుసభ్యులు శంకర్, తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు మరియు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమృద్ధిగా పేట్రోల్ -డిజిల్ స్టాక్ అందుబాటులో ఉంది

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి, మార్చి -25, నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్ ,డిజిల్ స్టాక్ ఉందని, ప్రజలు అనవసర భయాందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పెట్రోల్, డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అనవసరపు ప్రచారాలు చేయడం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని, మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేదని, ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్ పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐఓసిఎల్, బిపిసిఎల్ , హెచ్ పి సిఎల్ ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్ , డీజిల్ కొనుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంకుల దగ్గర అవసరమైన మేర పెట్రోల్ డీజిల్ ఎప్పటికప్పుడు రీ ఫిల్ చేసేందుకు చర్యలు చేపట్టామని, జిల్లాకు సరఫరా రెగ్యులర్ గా జరుగుతుందని, మన రామగుండం లో ఉన్న ఐఓసిఎల్, హెచ్.పి.సి.ఎల్ డిపోల నుంచి పెట్రోల్ బంక్ లకు ఎప్పటికప్పుడు రీఫిల్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరు అనవసరపు భయాందోళనలకు గురికావద్దని, జిల్లాలు సమృద్ధిగా పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## జిహెచ్ఎంసికి 8 కిమీల పరిధిలో హెచ్ఆర్ఏ 24శాతం త్వరగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసిన టీజీవో అధ్యక్ష కార్యదర్శులు డా.కే.రామారావు,శ్రీనేష్ కుమార్ నోరి



రాజేంద్ర నగర్,మార్చి26(నేటి శుభోదయ):ఐడిఓసి,కొంగరకలాన్ నందు రంగారెడ్డి జిల్లా టీజీవో అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో తీర్మానించిన విధంగా..విస్తరించిన జీహెచ్ఎంసీ పరిధికి చుట్టుపక్కల 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతాలకు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,24శాతం ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ)మంజూరు చేయాలని (జీఓఎంఎస్ నెం.53 ఆర్థిక (హెచ్ఆర్ఎం.4) శాఖ,తేదీ:11.06.2021) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ,రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని సంగీత,డిఆర్ఓ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే.రామారావు,కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, నూతనకంటి వెంకట్, అలివేలు, సైదమ్మ, రాకేష్, పావని, ఉమ,బాలేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉషోదయ ప్రభంజనం



ఏన్కూర్, నేటి శుభోదయ:: ప్రభుత్వం విడుదల చేసిన ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏన్కూర్ లోని ఉషోదయ పాఠశాల విద్యార్థులు 66 మందికి గాను 64 మంది సీట్లు సాధించి ప్రభంజనం సృష్టించారు. వీరిలో ఏనుకూరులోని బాలుర జనరల్ గురుకుల పాఠశాలలో 27 మంది విద్యార్థులు సీట్లు సాధించగా వైరా బాలికల గురుకుల పాఠశాలలో 25 మంది సీట్లు సాధించారు. మిగిలిన 11మంది జిల్లాలోని వివిధ పాఠశాలల్లో సీట్లు పొందారు. దీంతో పాఠశాల డైరెక్టర్ కడియాల సత్యనారాయణ, రాధిక, ప్రిన్సిపాల్ కే, వెంకటేశ్వరరావు ఏవో నరసింహారావు ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సన్మానించారు. ఈ పాఠశాలలో గత 20 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను గురుకుల, నవోదయ తోపాటు సైనిక ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అర్హత సాధించడానికి కృషి చేస్తున్న కడియాల సత్యనారాయణ రాధిక తో పాటు,పాఠశాల ఉపాధ్యాయులను, గ్రామస్తులు,విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## బీటీ రోడ్డు పనులు వేగవంతం

**మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారం**



నేటి శుభోదయ, చిన్నంబావి, మార్చి 25 వనపర్తి జిల్లా : చిన్నంబావి మండలం నుంచి గూడెం, బెక్కెం, మియాపూర్ గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, ఎస్. వెంకటస్వామి పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రహదారి నిర్మాణంతో పాటు కాశిరెడ్డి వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో మట్టి రోడ్ల కారణంగా విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ రహదారి ద్వారా కస్తూర్బా, ప్రైవేట్



పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సౌకర్యం కలగనుందని తల్లిదండ్రులు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ నాయుడు, మేకల బాలస్వామి, శివుడు, మహేష్, బుచ్చన్న, కుర్మయ్య, కురుమూర్తి తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులారా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించండి

**బీ.ఆర్.ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడంలో ఆంతర్యం**

**వికలాంగుల వ్యాపారిపై లక్ష్యంగా చర్యలు ఎందుకు**



రాజేంద్రనగర్,మార్చి26(నేటి శుభోదయ):ప్రభుత్వ ఉద్యోగులారా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించండి.

బీ.ఆర్.ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం.వికలాంగ వ్యాపారిపై లక్ష్యంగా చర్యలు.ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన.ప్రజలతో ప్రజల కొరకు బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ, నెక్నంపూర్ డివిజన్ ల స్థానిక నాయకులు తలపెట్టిన కార్యక్రమములో గుర్తించిన విశేషాలు..మునిసిపల్ అధికారులు పరిపాలన వ్యవస్థ పక్షపాతముగా,వివక్షతో వ్యవహరిస్తున్నట్లు గమనించడం అత్యంత ఆందోళనకరం.గతంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్,ప్రస్తుతం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్,ప్రభుత్వ ఉద్యోగులుగా అవసరమైన తటస్థతను పాటించకుండా వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.అందుకు ప్రత్యక్ష ఉదాహరణలు..బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకుల ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలను అత్యంత వేగంగా తొలగించడం,అందుకు విరుద్ధముగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీల విషయంలో ఆఉత్సాహం కనిపించడం లేదు.బీ.ఆర్.ఎస్ పార్టీ వీధి వ్యాపారులకు మద్దతు ఇవ్వడంతో,ప్రతీకార భావంతో ఒక వికలాంగుడి దుకాణాన్ని మాత్రమే కూల్చి వేయడం జరిగింది.పక్కనే ఉన్న ఇతర దుకాణాలను మాత్రం వదిలి వేయడం జరిగింది.ఇది న్యాయ సమ్మతం కాని, మానవత్వానికి విరుద్ధమైన చర్య.ఇటీవల అమృత్ పథకం కింద నెక్కనంపూర్ చిన్న చెరువు ఎస్.టీ.పీ పనులు ప్రారంభించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ,ఎమ్మెల్యేలు హాజరు కాకున్నను,ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రోటోకాల్ హోదా లేని స్థానిక కాంగ్రెస్ నాయకులకు పెద్ద పీట వేసి కార్యక్రమాన్ని,ఫోటో సెషన్‌ను డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించారని సమాచారం.ప్రభుత్వ ఉద్యోగులు తటస్థంగా వ్యవహరించడం వారి ప్రధాన బాధ్యత కాగా చర్యలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారని స్పష్ట మవుతోన్నది.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికైనా రాజకీయాల్లో పాల్గొనాలను కుంటే,తమ పదవులను విడిచి రాజకీయ దారిని ఎంచుకోవచ్చు.కానీ ప్రభుత్వ అధికారులుగ ఉండి ఒక పార్టీకి కొమ్ము కాయడం,మద్దతు ఇవ్వడం,ప్రజాస్వామ్య పద్ధతికి గొడ్డలి పెట్టని బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు తమ అభిప్రాయాన్ని తెలుపుతూ,అందుకు విరుద్ధముగ పక్షపాత పరిపాలనను ఇలాగే కొనసాగిస్తే బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రజా స్వామ్య పద్ధతుల్లో నిరసనలు వ్యక్తం చేయడానికి తప్ప వేరే మార్గం ఉండదు.అట్టి పరిణామాలకు పూర్తి బాధ్యత సంబంధిత అధికారుల పైనే ఉంటుందనీ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,భాను చందర్,మాల్యాద్రి నాయుడు,రాజేంద్ర ప్రసాద్,సుమనళిని,రఫీక్,నూకల మంజు తదితరులు ముక్త కంఠంతో హెచ్చరిస్తున్నారు.

## సోమశిలలో ఆంజనేయ స్వామి గుడి ప్రతిష్టలో అపశృతి

**ప్రతిష్ట సమయంలో రెండుగా విరిగిన గరుడ స్తంభం క్రేన్ బెల్ట్ తే జరిగిన ప్రమాదం**

**అప్రమత్తమైన స్థానికులు గరుడ స్తంభం ప్రతిష్ట లో భక్తులకు తప్పిన ప్రమాదం**

**దాని స్థానంలో మరొకటి పున ప్రతిష్ట చేస్తామన్న అర్చకులు**



నాగర్ కర్నూలు జిల్లా నేటి శుభోదయ మార్చి 25:కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా అపశృతి చోటుచేసుకుంది. మూడు రోజులుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం గరుడ స్తంభం (గజస్థంభం) ప్రతిష్ట సమయంలో క్రేన్ల సహాయంతో పైకి లేపుతుండగా అది రెండు భాగాలుగా విరిగిపోయింది. దీంతో అక్కడున్న భక్తుల్లో ఆందోళన నెలకొంది. ఈ స్తంభం కోసం దాత కురువం దాస్ మల్లేష్ విరాళాలు అందించారు. ఘటన తర్వాత ఆలయ కమిటీ అదే ముహూర్తంలో మరో స్తంభాన్ని తీసుకువచ్చి అన్ ప్రతిష్టించాలని నిర్ణయించింది. పండితులు రాత్రి 12 గంటలలోపు ప్రతిష్ట పూర్తి చేయవచ్చని తెలిపారు.

## డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లోకి బారి చేరికలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 25 (నేటి శుభోదయ)యాదగిరిగుట్ట పట్టణంలోని 2 వ వార్డు కు చెందిన సీనియర్ నాయకుడు మోతే నరసింహ నాయకత్వంలో సుమారుగా వంద మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా దీ=హా రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను మోసపోయామని చాలామంది కాంగ్రెస్ తో




పాటు వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు ప్రతి ఒక్కరికి ఆయన పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య , పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్, నాయకులు బాలయ్య గౌడ్ రాజేష్ యాదవ్, నర్సింగం పురుషోత్తం, మోతే బాలు తదితరులు పాల్గొన్నారుపార్టీలో చేరిన వారు...మోతే నరసింహ, మోతే విజయ్, శ్రీరాములు, తూర్పాటి బాల నరసింహ, తూర్పాటి శంకర్ శంకర్, మిర్యాల నాగార్జున, కళ్యాణ్, దావీద్, సల్ల ప్రవీణ్ మోతే స్వామి, కళ్లెం మల్లేష్ పరశురాం తో కలిసి సుమారు 100 మంది చేరారు

## రామప్రభు ఆధ్వర్యంలో పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ చే ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం




మియాపూర్ నేటి శుభోదయ ..: మియాపూర్ 240 డివిజన్‌లో స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు మియాపూర్ ప్రజల ఆరోగ్యరీత్యా ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను బుధవారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సాయం త్వరితగతిన అందాలనే ఉద్దేశంతో ఈ అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ఏర్పాట్లు చేసిన రామప్రభును ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శేర్లింగంపల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి అట్టేపల్లి పురుషోత్తం శర్మ సమ్మెట ప్రసాద్ డాక్టర్ రవికుమార్ చౌదరి నరసింహారెడ్డి రాజేంద్రప్రసాద్ స్వామి ఆంజనేయులు ప్రసాద్ నాయుడు ఏ ఆర్ పి టీం సభ్యులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు స్పందించిన జి హెచ్ ఎం సి 3 బిల్డింగుల సీజ్..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. మియాపూర్ డివిజన్ లో బుధవారం రోజు 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఐదు ఫ్లోర్ బిల్డింగ్ లు కడుతున్న వారిపై ప్రజావాణిలో 16 కంప్లైంట్ ఇవ్వగా అందులో 3 బిల్డింగులు జి హెచ్ ఎం సి అధికారులు సీజ్ చేయడాన్ని అభినందిస్తున్నాం ఇంకా 13 బిల్డింగులు కన్స్ట్రక్షన్ లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై ట్రిబ్యునల్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని 2016 లో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా కోరుతూ తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తెలియజేశారు.

## మున్సిపల్ కౌన్సిలర్ల సభ్యులతో బడ్జెట్ సమావేశం ఏర్పాటు.

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**



(నేటిశుభోదయ)మార్చి 25.:భీంగల్ పట్టణ కేంద్రంలో బుధవారం పురపాలక సంఘ సభ్యులతో చైర్ పర్సన్ బొదిరే నాగమణిస్వామి ఆధ్వర్యంలో చైర్ పర్సన్ బోదిరే నాగమణిస్వామి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ 2026-27 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్ నకు ప్రత్యేక సమావేశం పట్టణకేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించటం జరిగినది. ఈ సమావేశం నందు బడ్జెట్ ఎజెండాను చదివి వినిపించగా కౌన్సిలర్ సభ్యులు ఈ అంచనా బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించినారు. అనగా 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ మున్సిపల్ సొంత నిధులు 361.85లక్షల రూపాయలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధులు (క్యాపిటల్ గ్రాంట్) 2,777.65 లక్షల రూపాయలు మరియు డిపాజిట్లు 5లక్షల రూపాయలు కలిపి మొత్తం 3,144.50లక్షలు అని తెలుపడం జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులు 361.85లక్షల ఆదాయం నుండి మున్సిపల్ చట్టం 2019ని అనుసరించి మున్సిపల్ ఉద్యోగుల వేతనాలకు గాను, గ్రీన్ బడ్జెట్, పరిశుద్ధ నిర్వాణకు, విద్యుత్ చార్జీలు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ, సాధారణ పరిపాలన వ్యయం,




పట్టణ ప్రణాళిక విభాగంలకు 294.19 లక్షల రూపాయలను కేటాయించగా మిగులు బడ్జెట్ నుండి 1/3తీల బ్యాలెన్స్ బడ్జెట్ 22.75 లక్షల రూపాయలు కేటాయించనైనది. వార్డుల వారిగా వివిధ అభివృద్ధి పనులకు 45.51లక్షల రూపాయలు కేటాయించనైనది. ఈ కార్యక్రమంలో పట్టణ పురపాలక సంఘ చైర్ పర్సన్ బొదిరె నాగమణిస్వామి, పురపాలక కార్యాలయ కమిషనర్ జి.గంగాధర్, వైస్ చైర్ పర్సన్ సంతి లతజీజీనర్సయ్య, కౌన్సిలర్ సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సై శ్రీకాంత్ కు ఘనంగా సన్మానం

**-ప్యూచర్ సిటీకి బదిలీ అయిన ఎస్ఐ శ్రీకాంత్ కు ఘన సన్మానం**



నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చి:25):తలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాలకు పైగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్ళిన ఎ.శ్రీకాంత్ ను బుధవారం తలకొండపల్లి పోలీస్ ఆవరణంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంత్ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందించారన్నారు. అన్నీ వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లి పోలీసింగ్ కు నిర్వచనం తెలిపారని కొనియాడారు. తలకొండపల్లి ప్రజల ఆదరాభిమానాలు పొందారని అన్నారు. ప్రజల మనిషిగా విశిష్ట సేవలందించి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా నిత్యం రాత్రి పగలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించినారు అన్నారు. కార్యక్రమంలో కడ్తాల్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్ఐలు వెంకటేష్, శేఖర్,సీతారాం రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబులు, కానిస్టేబుల్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో చిరు వ్యాపారకీ గొడుగు పంపిణీ




వైరా, నేటి శుభోదయ ::: లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో, సమాజ సేవకు నిదర్శనంగా నిలిచే ఒక గొప్ప సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రాంతంలోని చిరు వ్యాపారి కీ గొడుగు పంపిణీ చేసి వారికి సహాయం చేయడం జరిగింది. గొడుగును డిస్ట్రిక్ట్ జీఎస్టీ కోఆర్డినేటర్ గుడిపుడి వెంకటేశ్వరరావు తమ సాన్నిధ్యంతో అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చిరామారావు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ "వర్షాకాలంలో మరియు ఎండకాలంలో కూడా రోడ్డుపై వ్యాపారం చేసే చిన్నవ్యాపారులకు గొడుగులు ఎంతోఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారాసమాజంలోఉన్నచిన్నవ్యాపారులకుసహాయం చేయడం మాత్రమే కాకుండా, వారి జీవితాలలో ఒక చిన్న సానుకూల మార్పు తీసుకురావడం లయన్స్ క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు కూడాపాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేశారు. లయన్స్ క్లబ్ఎప్పటికప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు డిస్టిక్ కోఆర్డినేటర్ నూకల ప్రసాద్ రావు జిఎస్టి కోఆర్డినేటర్ కొల్లా రాంబాబు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మిట్లపల్లి శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచకట్టు వేడుకలో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు



దమ్మపేట ప్రతి నిధి నేటి శుభోదయ-:దమ్మపేట మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో కొలిశెట్టి ప్రదీప్‌ప్రసన్న దంపతుల కుమారులు దిలీప్, చార్విక్‌ల పంచకట్టు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలను అందజేసి, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సూర్యనారాయణ సహా స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహేశ్వరం శివగంగ కోనేటి నీటిలో పడి వృద్ధురాలి మృతి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 25:)రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండల కేంద్రంలోని శివ గంగ కోనేటి పరిధిలో ఒక వృద్ధ మహిళ నీటిలో పడి మృతి చెందినట్లు మహేశ్వరం పోలీసులు నిర్ధారించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆనవాలు:ఎరుపు రంగు చీర ధరించి ఉండగా, రెండు చేతులకు పచ్చ బొట్లు, బంగారు రంగు గాజులు ఉన్నాయి. మెడలో ఎరుపు రంగు పూసల గొలుసు ధరించి ఉంది. మృతురాలి వయస్సు సుమారు 55 నుండి 65 సంవత్సరాల మధ్యగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఫోటోలో కనిపిస్తున్న మృతురాలి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు దయచేసి మహేశ్వరం పోలీస్ స్టేషన్‌కు సంప్రదించి తెలియజేయగలరు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: ఎస్ హెచ్ ఓ మహేశ్వరం: 8712662368 ఎస్సై మహేశ్వరం: 8712662404 పీస్ మహేశ్వరం: 8712662684

## మండలకేంద్రంలో తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహణ

**సర్పంచ్ మల్లెల సాయిచరణ్.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి 25.: సిరికొండ మండలకేంద్రంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న తాపీ మేస్త్రీలతో సమావేశం నిర్వహించి గ్రామంలో నిర్మించే ప్రతి నూతన ఇండ్లుగాని, ప్రహరీ గోడలు గాని, ఎలాంటి నిర్మాణలు అయిన గ్రామ పంచాయతీ పర్మిషన్ లేనిది నిర్మాణలు చేపట్టకూడదు అని మరియు నూతన గృహాల యొక్క మెట్లుగాని, ర్యాంపులు గాని, రోడ్లపై నిర్మించకుండ ఉండాలి అని ఒకవేళ అక్రమంగా డ్రైనేజీల పైన గాని రోడ్డుపైకి మెట్లుగాని ర్యాంపులుగాని నిర్మిస్తే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం మరియు వాటిని తొలగించడం జరుగుతుంది అని ఈ సమావేశంలో తాపీమేస్త్రి వాళ్లకి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యమ శోభన్, పంచాయతి సెక్రటరీ వినీల్, వార్డుసభ్యులు శంకర్, తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు మరియు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమృద్ధిగా పేట్రోల్ -డిజిల్ స్టాక్ అందుబాటులో ఉంది

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, మార్చి -25, నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్ ,డిజిల్ స్టాక్ ఉందని, ప్రజలు అనవసర భయాందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పెట్రోల్, డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అనవసరపు ప్రచారాలు చేయడం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని, మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేదని, ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్ పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐఓసిఎల్, బిపిసిఎల్ , హెచ్ పి సిఎల్ ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్ , డీజిల్ కొనుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంకుల దగ్గర అవసరమైన మేర పెట్రోల్ డీజిల్ ఎప్పటికప్పుడు రీ ఫిల్ చేసేందుకు చర్యలు చేపట్టామని, జిల్లాకు సరఫరా రెగ్యులర్ గా జరుగుతుందని, మన రామగుండం లో ఉన్న ఐఓసిఎల్, హెచ్.పి.సి.ఎల్ డిపోల నుంచి పెట్రోల్ బంక్ లకు ఎప్పటికప్పుడు రీఫిల్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరు అనవసరపు భయాందోళనలకు గురికావద్దని, జిల్లాలు సమృద్ధిగా పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## జిహెచ్ఎంసికి 8 కిమీల పరిధిలో హెచ్ఆర్ఏ 24శాతం త్వరగా అమలు చేయాలని విజ్ఞప్తి చేసిన టీజీవో అధ్యక్ష కార్యదర్శులు డా.కే.రామారావు,శ్రీనేష్ కుమార్ నోరి



రాజేంద్ర నగర్,మార్చి26(నేటి శుభోదయ):ఐడిఓసి,కొంగరకలాన్ నందు రంగారెడ్డి జిల్లా టీజీవో అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో తీర్మానించిన విధంగా..విస్తరించిన జీహెచ్ఎంసీ పరిధికి చుట్టుపక్కల 8 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతాలకు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని,24శాతం ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ)మంజూరు చేయాలని (జీఓఎంఎస్ నెం.53 ఆర్థిక (హెచ్ఆర్ఎం.4) శాఖ,తేదీ:11.06.2021) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ,రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డిని సంగీత,డిఆర్ఓ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే.రామారావు,కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, నూతనకంటి వెంకట్, అలివేలు, సైదమ్మ, రాకేష్, పావని, ఉమ,బాలేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉషోదయ ప్రభంజనం



ఏన్కూర్, నేటి శుభోదయ:: ప్రభుత్వం విడుదల చేసిన ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏన్కూర్ లోని ఉషోదయ పాఠశాల విద్యార్థులు 66 మందికి గాను 64 మంది సీట్లు సాధించి ప్రభంజనం సృష్టించారు. వీరిలో ఏనుకూరులోని బాలుర జనరల్ గురుకుల పాఠశాలలో 27 మంది విద్యార్థులు సీట్లు సాధించగా వైరా బాలికల గురుకుల పాఠశాలలో 25 మంది సీట్లు సాధించారు. మిగిలిన 11మంది జిల్లాలోని వివిధ పాఠశాలల్లో సీట్లు పొందారు. దీంతో పాఠశాల డైరెక్టర్ కడియాల సత్యనారాయణ, రాధిక, ప్రిన్సిపాల్ కే, వెంకటేశ్వరరావు ఏవో నరసింహారావు ఉపాధ్యాయులు అందరూ కలిసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి సన్మానించారు. ఈ పాఠశాలలో గత 20 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను గురుకుల, నవోదయ తోపాటు సైనిక ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అర్హత సాధించడానికి కృషి చేస్తున్న కడియాల సత్యనారాయణ రాధిక తో పాటు,పాఠశాల ఉపాధ్యాయులను, గ్రామస్తులు,విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

## బీటీ రోడ్డు పనులు వేగవంతం

**మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారం**



నేటి శుభోదయ, చిన్నంబావి, మార్చి 25 వనపర్తి జిల్లా : చిన్నంబావి మండలం నుంచి గూడెం, బెక్కెం, మియాపూర్ గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, ఎస్. వెంకటస్వామి పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రహదారి నిర్మాణంతో పాటు కాశిరెడ్డి వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వర్షాకాలంలో మట్టి రోడ్ల కారణంగా విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ రహదారి ద్వారా కస్తూర్బా, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సౌకర్యం కలగనుందని తల్లిదండ్రులు తెలిపారు. రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం అవుతాయని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ నాయుడు, మేకల బాలస్వామి, శివుడు, మహేష్, బుచ్చన్న, కుర్మయ్య, కురుమూర్తి తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులారా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించండి

**బీ.ఆర్.ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడంలో ఆంతర్యం**

**వికలాంగుల వ్యాపారిపై లక్ష్యంగా చర్యలు ఎందుకు**



రాజేంద్రనగర్,మార్చి26(నేటి శుభోదయ):ప్రభుత్వ ఉద్యోగులారా రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించండి.

బీ.ఆర్.ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం.వికలాంగ వ్యాపారిపై లక్ష్యంగా చర్యలు.ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన.ప్రజలతో ప్రజల కొరకు బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ, నెక్నంపూర్ డివిజన్ ల స్థానిక నాయకులు తలపెట్టిన కార్యక్రమములో గుర్తించిన విశేషాలు..మునిసిపల్ అధికారులు పరిపాలన వ్యవస్థ పక్షపాతముగా,వివక్షతో వ్యవహరిస్తున్నట్లు గమనించడం అత్యంత ఆందోళనకరం.గతంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్,ప్రస్తుతం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్,ప్రభుత్వ ఉద్యోగులుగా అవసరమైన తటస్థతను పాటించకుండా వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.అందుకు ప్రత్యక్ష ఉదాహరణలు..బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకుల ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలను అత్యంత వేగంగా తొలగించడం,అందుకు విరుద్ధముగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీల విషయంలో ఆఉత్సాహం కనిపించడం లేదు.బీ.ఆర్.ఎస్ పార్టీ వీధి వ్యాపారులకు మద్దతు ఇవ్వడంతో,ప్రతీకార భావంతో ఒక వికలాంగుడి దుకాణాన్ని మాత్రమే కూల్చి వేయడం జరిగింది.పక్కనే ఉన్న ఇతర దుకాణాలను మాత్రం వదిలి వేయడం జరిగింది.ఇది న్యాయ సమ్మతం కాని, మానవత్వానికి విరుద్ధమైన చర్య.ఇటీవల అమృత్ పథకం కింద నెక్కనంపూర్ చిన్న చెరువు ఎస్.టీ.పీ పనులు ప్రారంభించిన కార్యక్రమంలో స్థానిక ఎంపీ,ఎమ్మెల్యేలు హాజరు కాకున్నను,ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రోటోకాల్ హోదా లేని స్థానిక కాంగ్రెస్ నాయకులకు పెద్ద పీట వేసి కార్యక్రమాన్ని,ఫోటో సెషన్‌ను డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించారని సమాచారం.ప్రభుత్వ ఉద్యోగులు తటస్థంగా వ్యవహరించడం వారి ప్రధాన బాధ్యత కాగా చర్యలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తున్నారని స్పష్ట మవుతోన్నది.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరికైనా రాజకీయాల్లో పాల్గొనాలను కుంటే,తమ పదవులను విడిచి రాజకీయ దారిని ఎంచుకోవచ్చు.కానీ ప్రభుత్వ అధికారులుగ ఉండి ఒక పార్టీకి కొమ్ము కాయడం,మద్దతు ఇవ్వడం,ప్రజాస్వామ్య పద్ధతికి గొడ్డలి పెట్టని బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు తమ అభిప్రాయాన్ని తెలుపుతూ,అందుకు విరుద్ధముగ పక్షపాత పరిపాలనను ఇలాగే కొనసాగిస్తే బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రజా స్వామ్య పద్ధతుల్లో నిరసనలు వ్యక్తం చేయడానికి తప్ప వేరే మార్గం ఉండదు.అట్టి పరిణామాలకు పూర్తి బాధ్యత సంబంధిత అధికారుల పైనే ఉంటుందనీ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,భాను చందర్,మాల్యాద్రి నాయుడు,రాజేంద్ర ప్రసాద్,సుమనళిని,రఫీక్,నూకల మంజు తదితరులు ముక్త కంఠంతో హెచ్చరిస్తున్నారు.

## సోమశిలలో ఆంజనేయ స్వామి గుడి ప్రతిష్టలో అపశృతి

**ప్రతిష్ట సమయంలో రెండుగా విరిగిన గరుడ స్తంభం క్రేన్ బెల్ట్ తే జరిగిన ప్రమాదం**

**అప్రమత్తమైన స్థానికులు గరుడ స్తంభం ప్రతిష్ట లో భక్తులకు తప్పిన ప్రమాదం**

**దాని స్థానంలో మరొకటి పున ప్రతిష్ట చేస్తామన్న అర్చకులు**



నాగర్ కర్నూలు జిల్లా నేటి శుభోదయ మార్చి 25:కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా అపశృతి చోటుచేసుకుంది. మూడు రోజులుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం గరుడ స్తంభం (గజస్థంభం) ప్రతిష్ట సమయంలో క్రేన్ల సహాయంతో పైకి లేపుతుండగా అది రెండు భాగాలుగా విరిగిపోయింది. దీంతో అక్కడున్న భక్తుల్లో ఆందోళన నెలకొంది. ఈ స్తంభం కోసం దాత కురువం దాస్ మల్లేష్ విరాళాలు అందించారు. ఘటన తర్వాత ఆలయ కమిటీ అదే ముహూర్తంలో మరో స్తంభాన్ని తీసుకువచ్చి అన్ ప్రతిష్టించాలని నిర్ణయించింది. పండితులు రాత్రి 12 గంటలలోపు ప్రతిష్ట పూర్తి చేయవచ్చని తెలిపారు.

## డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లోకి బారి చేరికలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 25 (నేటి శుభోదయ)యాదగిరిగుట్ట పట్టణంలోని 2 వ వార్డు కు చెందిన సీనియర్ నాయకుడు మోతే నరసింహ నాయకత్వంలో సుమారుగా వంద మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా దీ=దా రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గారు వారికి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను మోసపోయామని చాలామంది కాంగ్రెస్ తో




పాటు వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు ప్రతి ఒక్కరికి ఆయన పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య , పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్, నాయకులు బాలయ్య గౌడ్ రాజేష్ యాదవ్, నర్సింగం పురుషోత్తం, మోతే బాలు తదితరులు పాల్గొన్నారుపార్టీలో చేరిన వారు...మోతే నరసింహ, మోతే విజయ్, శ్రీరాములు, తూర్పాటి బాల నరసింహ, తూర్పాటి శంకర్ శంకర్, మిర్యాల నాగార్జున, కళ్యాణ్, దావీద్, సల్ల ప్రవీణ్ మోతే స్వామి, కళ్లెం మల్లేష్ పరశురాం తో కలిసి సుమారు 100 మంది చేరారు

## రామప్రభు ఆధ్వర్యంలో పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ చే ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం



మియాపూర్ నేటి శుభోదయ ..: మియాపూర్ 240 డివిజన్‌లో స్థానిక నాయకుడు అట్టేపల్లి రామప్రభు మియాపూర్ ప్రజల ఆరోగ్యరీత్యా ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్‌ను బుధవారం రోజు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు అత్యవసర సమయాల్లో వైద్య సాయం త్వరితగతిన అందాలనే ఉద్దేశంతో ఈ అంబులెన్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ఏర్పాట్లు చేసిన రామప్రభును ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శేర్లింగంపల్లి కాంగ్రెస్ కోఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి అట్టేపల్లి పురుషోత్తం శర్మ సమ్మెట ప్రసాద్ డాక్టర్ రవికుమార్ చౌదరి నరసింహారెడ్డి రాజేంద్రప్రసాద్ స్వామి ఆంజనేయులు ప్రసాద్ నాయుడు ఏ ఆర్ పి టీం సభ్యులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు స్పందించిన జి హెచ్ ఎం సి 3 బిల్డింగుల సీజ్..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. మియాపూర్ డివిజన్ లో బుధవారం రోజు 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఐదు ఫ్లోర్ బిల్డింగ్ లు కడుతున్న వారిపై ప్రజావాణిలో 16 కంప్లైంట్ ఇవ్వగా అందులో 3 బిల్డింగులు జి హెచ్ ఎం సి అధికారులు సీజ్ చేయడాన్ని అభినందిస్తున్నాం ఇంకా 13 బిల్డింగులు కన్స్ట్రక్షన్ లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై ట్రిబ్యునల్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని 2016 లో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా కోరుతూ తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తెలియజేశారు.

## మున్సిపల్ కౌన్సిలర్ల సభ్యులతో బడ్జెట్ సమావేశం ఏర్పాటు.

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**



(నేటిశుభోదయ)మార్చి 25.:భీంగల్ పట్టణ కేంద్రంలో బుధవారం పురపాలక సంఘ సభ్యులతో చైర్ పర్సన్ బొదిరే నాగమణిస్వామి ఆధ్వర్యంలో చైర్ పర్సన్ బోదిరే నాగమణిస్వామి మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ 2026-27 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్ నకు ప్రత్యేక సమావేశం పట్టణకేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించటం జరిగినది. ఈ సమావేశం నందు బడ్జెట్ ఎజెండాను చదివి వినిపించగా కౌన్సిలర్ సభ్యులు ఈ అంచనా బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించినారు. అనగా 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ మున్సిపల్ సొంత నిధులు 361.85లక్షల రూపాయలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిధులు (క్యాపిటల్ గ్రాంట్) 2,777.65 లక్షల రూపాయలు మరియు డిపాజిట్లు 5లక్షల రూపాయలు కలిపి మొత్తం 3,144.50లక్షలు అని తెలుపడం జరిగింది. మున్సిపల్ సాధారణ నిధులు 361.85లక్షల ఆదాయం నుండి మున్సిపల్ చట్టం 2019ని అనుసరించి మున్సిపల్ ఉద్యోగుల వేతనాలకు గాను, గ్రీన్ బడ్జెట్, పరిశుద్ధ నిర్వాణకు, విద్యుత్ చార్జీలు, ఇంజనీరింగ్ విభాగం నిర్వహణ, సాధారణ పరిపాలన వ్యయం,




పట్టణ ప్రణాళిక విభాగంలకు 294.19 లక్షల రూపాయలను కేటాయించగా మిగులు బడ్జెట్ నుండి 1/3తీం బ్యాలెన్స్ బడ్జెట్ 22.75 లక్షల రూపాయలు కేటాయించనైనది. వార్డుల వారిగా వివిధ అభివృద్ధి పనులకు 45.51లక్షల రూపాయలు కేటాయించనైనది. ఈ కార్యక్రమంలో పట్టణ పురపాలక సంఘ చైర్ పర్సన్ బొదిరె నాగమణిస్వామి, పురపాలక కార్యాలయ కమిషనర్ జి.గంగాధర్, వైస్ చైర్ పర్సన్ సంతి లతజీజీనర్సయ్య, కౌన్సిలర్ సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సై శ్రీకాంత్ కు ఘనంగా సన్మానం

**-ఫ్యూచర్ సిటీకి బదిలీ అయిన ఎస్ఐ శ్రీకాంత్ కు ఘన సన్మానం**



నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చి:25):తలకొండపల్లి మండల పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాలకు పైగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్ళిన ఎ.శ్రీకాంత్ ను బుధవారం తలకొండపల్లి పోలీస్ ఆవరణంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాంత్ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి శాంతి భద్రతల పరిరక్షణలో ఎనలేని సేవాలందించారన్నారు. అన్నీ వర్గాల ప్రజలతో మమేకమై ఫ్రెండ్లి పోలీసింగ్ కు నిర్వచనం తెలిపారని కొనియాడారు. తలకొండపల్లి ప్రజల ఆదరాభిమానాలు పొందారని అన్నారు. ప్రజల మనిషిగా విశిష్ట సేవలందించి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా నిత్యం రాత్రి పగలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించినారు అన్నారు. కార్యక్రమంలో కడ్తాల్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్ఐలు వెంకటేష్, శేఖర్,సీతారాం రెడ్డి, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబులు, కానిస్టేబుల్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో చిరు వ్యాపారకీ గొడుగు పంపిణీ




వైరా, నేటి శుభోదయ ::: లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో, సమాజ సేవకు నిదర్శనంగా నిలిచే ఒక గొప్ప సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రాంతంలోని చిరు వ్యాపారి కీ గొడుగు పంపిణీ చేసి వారికి సహాయం చేయడం జరిగింది. గొడుగును డిస్ట్రిక్ట్ జీఎస్టీ కోఆర్డినేటర్ గుడిపుడి వెంకటేశ్వరరావు తమ సాన్నిధ్యంతో అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చిరామారావు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ మాట్లాడుతూ "వర్షాకాలంలో మరియు ఎండకాలంలో కూడా రోడ్డుపై వ్యాపారం చేసే చిన్నవ్యాపారులకు గొడుగులు ఎంతోఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారాసమాజంలోఉన్నచిన్నవ్యాపారులకుసహాయం చేయడం మాత్రమే కాకుండా, వారి జీవితాలలో ఒక చిన్న సానుకూల మార్పు తీసుకురావడం లయన్స్ క్లబ్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులు కూడాపాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేశారు. లయన్స్ క్లబ్ఎప్పటికప్పుడు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి అండగా నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు డిస్టిక్ కోఆర్డినేటర్ నూకల ప్రసాద్ రావు జిఎస్టి కోఆర్డినేటర్ కొల్లా రాంబాబు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మిట్లపల్లి శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దీకి ముందస్తు జాగ్రత్తలు బారికేట్లకు ఏర్పాటు చేయనున్న దాతలు



నారాయణఖేడ్ మార్చి 25నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలో బోరంచ గ్రామ శివారులో,మంజీర నది ఒడ్డున వెలసిన ప్రసిద్ధ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే 7 వారాల మహా జాతరకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.ఈ జాతరకు పరిసర గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుండి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తారు.భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆలయ నిర్వాహకులు భావించారు. ఈ క్రమంలో హైదరాబాద్ చందానగర్‌కు చెందిన నత్తు & సన్స్ జువెల్లరి సంస్థ ప్రముఖ రాజు రిజ్వానీ, రాజేష్ రిజ్వాని, సూరజ్ రిజ్వాని గారు స్పందించి, భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆలయ పరిసరాల్లో భారీ బారికేడ్లు (బారిగేట్లు) ఏర్పాటు చేయించడంతో పాటు అవసరమైన బ్యానర్లు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.వారి సహకారానికి కృతజ్ఞతగా మంగళవారం ఆలయ సిబ్బంది శేఖర్ కి శాలువ కప్పి సత్కరించారు.అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వాదం పొందేలా చేశారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లా

## నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణకు జి హెచ్ ఎం సి సిబ్బంది చర్యలు

**కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :నేతాజీ నగర్ కాలనీలో దోమలు, క్రిమికీటకాల నివారణకై జిహెచ్ఎంసి సిబ్బంది, ఎంటమాలజీ సహకారంతో కాలనీలో చర్యలు చేపట్టడం జరిగింది.నేతాజీ నగర్ కాలనీలో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ కాలనీలోని ప్రజ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కలిగించారు మన పరిసరాలు మన శుభ్రంగా ఉంచుకోవాలి మురుగునీరు కానీ చెత్త చెదారం ఎక్కడబడితే అక్కడ బయట పారేయకుండా చెత్త జిహెచ్ఎంసి చెత్తబండికే ఇవ్వాలని ప్రజలకు అవగాహన కలిగించారు. చెత్త మనం బయట ఎక్కడపడితే అక్కడ వేయడం వల్ల దోమలు ఈగలు విపరీతంగా ప్రభలుతాయి. దోమ కాటు వల్ల మలేరియా డెంగు విష జ్వరాలు ప్రబలుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించారు.

## 3 నెలల ఉపాధి కూలీల బకాయి వేతనాలు తక్షణమే ఇవ్వాలి

**సంగారెడ్డి కలెక్టరేట్ ధర్నాకు బయలుదేరిన సదాశివపేట మండల ఉపాధి కూలీలు..**

**సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్.**



సదాశివపేట మార్చి 25 నేటి శుభోదయ ప్రతినిధి : ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని మూడు నెలల కూలి డబ్బులను తక్షణమే ఇవ్వాలని రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ఐ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సదాశివపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం కు తరలి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలను కేంద్ర బిజెపి ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలో 3 నెలల నుండి ఉపాధి కూలీ పని చేస్తున్న ఇప్పటివరకు కూలి రాకపోతే వాళ్లు ఏ విధంగా జీవనం కొనసాగుతుందో ప్రభుత్వం చెప్పాలని ఆయన అన్నారు తక్షణమే పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలను దొంగల్లాగా చూసే రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. పని ప్రదేశంలో త్రాగారానికి మంచినీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు టెంట్లు మెడికల్ ఇట్లు అందుబాటులో ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారుఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు ఎస్ రమేష్ గౌడ్ ఎండి ఖయ్యూం ఉపాధి కూలీలు బుచ్చయ్య శివయ్య సంజీవులు మల్లమ్మ జ్యోతి సావిత్రి లక్ష్మి వినోద స్వప్న తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పోలీసు కార్యాలయం




సంగారెడ్డి జిల్లాపత్రిక ప్రకటన తేది: 25.03.2026:''అరైవ్ అలైవ్ 2026'' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించగలం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంగారెడ్డి జిల్లా మార్చ్ 25 నేటి శుభోదయప్రతినిధి: 3వ విడత "అరైవ్ అలైవ్ 2026" రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపిఎస్ ఆదేశానుసారం ఈ రోజు బుధవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో "అరైవ్ అలైవ్ 2026" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగంగా పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, వాహనాలను నిర్ణీత వేగ పరిమితిలోనే నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఏకాగ్రత కోల్పోయి తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రజా ప్రదేశాలలో విద్యార్థులకు, యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడినవి. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడగలమని వివరించారు. అదేవిధంగా, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, గాయపడిన వారికి తక్షణ సహాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంతో అవసరమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## భారత పార్లమెంట్ లోక్ సభ వ్యాలిడేషన్ యాక్ట్ కు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన

**విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి...**



సదాశివపేట మార్చి 25నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశంఆధ్వర్యంలో బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోని పింఛన్ దారులకు 25 మార్చ్2025 దుర్దినమని ఈ వ్యాలిడేషన్ కు వ్యతిరేకంగా మన రాష్ట్ర సంఘం పిలుపుమేరకు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భారత పార్లమెంట్ లోక సభలో వ్యాలిడేషన్ యాక్ట్ ను ఆమోదించిన ఆ చట్ట ప్రకారం01.01.2026 కంటే పదవి విరమణ వారిని01.01.2026 తరువాత రిటైర్డ్ అయిన వారికి వేరువేరుగా విభజించి రాబోయేవేతన సవరణ సంఘం సిఫారసుల వలననష్టం జరుగుతుందని. పెన్షనర్లను వీడే దియోద్దని ఉద్దేశంతోనే రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అధికారులకు వినతి పత్రం అంద చేయడం జరిగింది. ఇట్టి వినతిని తాసిల్దార్ ద్వారా దేశ ప్రధాని చేరవేయడం కొరకు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి తుక్కుడే దాస్. కోశాధికారి చీల విశ్వనాథం. జిల్లా సంయుక్త కార్యదర్శి టి శ్రీనివాస్ యాదవ్. అసోసియేట్ అధ్యక్షులు బుచ్చప్ప. ఉపాధ్యక్షులు సత్యనారాయణ చిష్టి. నిర్మల. సంయుక్త కార్యదర్శి భీమ్రావు. కార్యనిర్వాక కార్యదర్శి మల్లేశం. ప్రచార కార్యదర్శి వారాధి కాశీనాథ్. జిల్లా కౌన్సిల్ సభ్యులు. చిగుర్తి అంబయ్య. అంబటి విశ్వనాథం. పట్లూరి వీరప్ప. ముఖ్య సలహాదారుడు బోడపల్లి శంకరప్ప. చింత జనార్ధన్. పెంటయ్య తదితర పింఛన్లు పాల్గొన్నారు.

# భూబకాసురుల గుట్టురట్టు!

**ఖైదీలైన ఖాకీ అధికారి, మరో ఎనిమిది మంది**

**నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు.. కీసర పోలీసుల చాకచక్యం**




కీసర, మార్చ్ 25:అమాయకుల భూములపై కన్నేసి, నకిలీ పత్రాలతో కాజేయాలని చూసిన భారీ భూకబ్జా ముఠాను కీసర పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఈ ముఠాలో ఒక ఏఎస్ఐ (గూా×) స్థాయి పోలీసు అధికారి కూడా ఉండటం గమనార్హం. మరణ ధృవీకరణ పత్రాల నుంచి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ల వరకు అన్నింటినీ ఫోర్జరీ చేస్తూ, యజమానులకు తెలియకుండానే ఆస్తులను రిజిస్ట్రేషన్ చేస్తున్న ఇద్దరు ప్రధాన నిందితులతో సహా పలువురిని పోలీసులు కటకటాల్లోకి నెట్టారు.

### అసలేం జరిగిందంటే..

పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 16, 17 తేదీల్లో కేశబోయిన రమాదేవి, మదాను మాధురి అనే మహిళలు తమ భూములను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫోర్జరీ పత్రాలతో ఇతరులకు బదలాయించారని కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు.

### అక్రమ మార్గం ఇలా..

ఈ ముఠా ప్రధానంగా ఖాళీగా ఉన్న ప్లాట్లను, యజమానులు అందుబాటులో లేని భూములను లక్ష్యంగా చేసుకుంటుంది. మొదట అసలు యజమానుల వివరాలు సేకరించి, వారు చనిపోయినట్లు నకిలీ 'డెత్ సర్టిఫికేట్లు' సృష్టిస్తారు. ఆపై నకిలీ వారసులను పుట్టించి, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్లు, సేల్ డీడ్ల ద్వారా భూములను తమ అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తారు.

### నిందితుల వివరాలు:

రెండు వేర్వేరు కేసుల్లో (జతీ. చీశీ. 241/2026, 248/2026) పోలీసులు నిందితులను గుర్తించారు. మొదటి కేసులో కనకాటి లింగయ్య గౌడ్ (ఏఎస్ఐ), ప్రవీణ్ రెడ్డి, మోడెమ్ సంపత్, కాంబ్లే దీపలను అరెస్ట్ చేయగా.. రెండో కేసులో ఉప్పల వేణు, దొనపాటి వెంకట్ రెడ్డి, గుండిగ జ్యోతి, మదాను ఇన్నయ్యలను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి ఫోర్జరీ చేసిన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

### జాగ్రత్త వహించాలి: డిసిపి

"భూముల కొనుగోలు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే లావాదేవీలు జరపాలి" అని మల్కాజిగిరి డిసిపి శ్రీ చ. శ్రీధర్ సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించిన జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి బృందాన్ని ఆయన అభినందించారు. నిందితులను రిమాండ్‌కు తరలించామని, పరారీలో ఉన్న మిగిలిన వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# కన్నతల్లినే కడతేర్చిన కుమార్తె.. ఇంట్లోనే పాతిపెట్టి సిమెంటుతో పూడ్చివేత!

**ప్రేమకు అడ్డుందని ఘాతుకం..**

**జవహర్‌నగర్ హత్య కేసు మిస్టరీ వీడింది**




జవహర్‌నగర్, మార్చ్ 25: నవమాసాలు మోసి, కని పెంచిన కన్నతల్లి అని కూడా చూడకుండా.. ప్రేమించిన వాడితో కలిసి ఓ కుమార్తె చేసిన ఘాతుకం సమాజాన్ని నివ్వెరపరిచింది. తన ప్రేమకు అడ్డు పడుతోందని కన్నతల్లిని కత్తితో పొడిచి చంపి, ఎవరికీ అనుమానం రాకుండా ఇంట్లోనే పాతిపెట్టిన అమానుష ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం మల్కాజిగిరి జోన్ డీసీపీ శ్రీధర్ ఈ కేసు వివరాలను వెల్లడించారు.

### ప్రేమ చిచ్చు.. పోక్సో కేసులు:

పోలీసుల కథనం ప్రకారం.. కౌకూర్ భరత్‌నగర్‌కు చెందిన అంజు (40) వృత్తిరీత్యా పనిమనిషి. ఆమె చిన్న కుమార్తె (17) ఇంటర్ చదువుతున్న సమయంలో బీహార్‌కు చెందిన డ్రైవర్ మోంటీ కుమార్ సింగ్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్తా ప్రేమగా మారడంతో తల్లి అంజు తీవ్రంగా వ్యతిరేకించింది. బాలిక మైనర్ కావడంతో గతంలో మోంటీపై రెండుసార్లు పోక్సో (గూజూూ) కేసులు నమోదయ్యాయి. జైలుకు వెళ్లి వచ్చినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదు.

### పక్కా పథకం ప్రకారం..:

తల్లి అడ్డు తొలగించుకోవాలని పథకం వేసిన నిందితులు.. గత ఏడాది మే 12న ఘాతుకానికి ఒడిగట్టారు. ఇంట్లో నక్కి ఉన్న మోంటీ, బాలిక సంకేతం ఇవ్వగానే అంజుపై దాడి చేశాడు. కుమార్తె తల్లిని గట్టిగా పట్టుకోగా, మోంటీ కత్తితో ఆమె గుండెల్లో పొడిచి ప్రాణాలు తీశాడు. అనంతరం మృతదేహాన్ని బెడ్ కింద దాచి, రక్తం మరకలు తుడిచేశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఇంట్లోనే గుంత తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టి, పైన సిమెంటు, ఇసుకతో పక్కాగా పూడ్చివేశారు. ఎలుకల వల్ల నేల పాడైందని నమ్మించి రిపేరు చేయించారు.

### అదృశ్యం కేసుతో మొదలై

తల్లి కనిపించడం లేదంటూ పెద్ద కుమార్తె రోషిణి అక్టోబర్ 2025లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 'మహిళ అదృశ్యం' కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా మోంటీని విచారించగా అసలు నిజం బయటపడింది. హత్య తర్వాత నిందితులిద్దరూ కలిసి జీవిస్తూ, ఈ ఏడాది జనవరిలో పెళ్లి కూడా చేసుకున్నారని, ప్రస్తుతం వారికి రెండు నెలల బాబు ఉన్నాడని పోలీసులు తెలిపారు.

### నిందితుల అరెస్ట్:

నిందితుడి ఒప్పుకోలుతో తహసీల్దార్ సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్‌మార్టం నిర్వహించారు. నిందితులు మోంటీ కుమార్ సింగ్ మరియు మైనర్ బాలికను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చాకచక్యంగా కేసును ఛేదించిన పోలీస్ అధికారులను డీసీపీ అభినందించారు.

## డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడ్డ నాలుగురు వ్యక్తులకు 40000/- జరిమాన, ఒకరికి జైలు శిక్ష

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**




(నేటిశుభోదయ)మార్చి 25.:భీంగల్ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గల డ్రంకెన్ డ్రైవ్ ల్లో బాగంగా విధులు నిర్వహించగా ఐదుగురు వ్యక్తులు పట్టుబడగా వారిని బుధవారం ఆర్మూర్ కోర్టులో హాజరుపరచగా, మేజిస్ట్రేట్ నలుగురు వ్యక్తులకు గాను ఒక్కొక్కరికి పది వేల రూపాయలు జరిమాన మరియు మరొక వ్యక్తికి గాను ఈర్ల నాగరాజుకు నాలుగు రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా భీంగల్ పట్టణ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ ఎవరు కూడ డ్రంకెన్ డ్రైవ్ చేయకూడదు అని అలాగే రోడ్లపై ర్యాష డ్రైవింగ్ చేయవద్దు అని తెలపడం జరిగింది.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు సన్నాహక సమావేశం.

**ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.**



బోనకల్ జనవరి 25 : ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29వ తేదీన నియోజకవర్గం అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ బొజడ్ల అప్పారావు,బోనకల్ మాజీ వైస్ ఎంపిపి, భాగం రమేష్, రైతు జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ, తెలుగు యువత నాయకులు మైనేని రవికుమార్, మండల కార్యదర్శి కొంగర జగన్, బోనకల్ మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాసరావు,రావినూతల 12వ వార్డు మెంబర్ కట్టా శైలజ,నారాయణపురం వైస్ సర్పంచ్ కరివేద కనక రావు,మండల నాయకులు తుళ్లూరి కొండలరావు,బంధం రంగయ్య ,ఏసుపోగు నాగేశ్వరావు,కంచెటి వెంకటేశ్వర్లు, గంగూరి రాఘవ రావు,రావూరి మంగయ్యే, పాటిబండ్ల సుబ్బారావు గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు, దుగ్గి భద్రయ్య,,రాచబంటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికులకు వెంటనే వేతనాలు ఇవ్వాలి

**ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్ కు వినతిపత్రం**

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గణేష్**



మంతని, మార్చి -25, నేటిశుభోదయ : మంథనిలోని ప్రభుత్వ ఆస్పటల్, మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న పేషంట్ కేర్ సెక్యూరిటీ సానిటరీ సిబ్బందికి రావలసిన రెండు నెలల వేతనాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో హాస్పటల్ సూపరిండెంట్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్ కార్మికులకు రెండు నెలల బకాయి వేతనాలు విడుదల చేసిందని కానీ కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఉగాది పండుగ రోజు కార్మిక కుటుంబాలు ఉపవాసం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు నెల అంతా కష్టపడి పని చేస్తే ఇచ్చే వేతనం కేవలం 7000 రూపాయలు మాత్రమే నని 7000 రూపాయలతో కార్మిక కుటుంబాలు ఎలా జీవనం కొనసాగిస్తారని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం విడుదల చేసిన రెండు నెలల బకాయి వేతనాలు కాంట్రాక్టర్ నుండి ఇప్పించి వచ్చే కొత్త టెండర్లలో కార్మికుల వేతనాలు పెంచాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏల్పుల సురేష్, కార్మికులు చందు, రమ,స్వరూప, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుంజపడుగులో పొంచి ఉన్న ప్రమాదకరమైన గుంత



మంథని, మార్చి -25, నేటిశుభోదయ : మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ప్రధాన రహదారి పక్కన పెద్ద గుంత ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. గుంజపడుగు బస్టాండ్ నుండి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి అక్కడ ఇంత పెద్ద గుంత ఏర్పడిన సంబంధిత అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా రోజు వందలాది వాహనాలు పోతూ వస్తూ ఉంటాయి. పక్కనే ఒక ప్రైవేటు పాఠశాల వాహనాలు సైతం పిల్లలతో వెళ్తూ ఉంటాయి. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఘోరమైన ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. గుంజపడుగు నుండి ఉప్పట్ల గ్రామానికి వెళ్లే వాహనదారులకు కూడా ఈ ప్రమాదకరమైన గుంట సంకటంగా మారింది. బస్టాండ్ ప్రాంతం నుండి డ్రైనేజీని యూటర్న్ ద్వారా ఇటువైపు మరలచడంతో ఈ గుంట ఏర్పడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ ప్రమాదకరమైన గుంతను పూడ్చి డ్రైనేజీ ద్వారా నీరు సులభతరంగా వెళ్లడానికి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్థిక సహాయాన్ని అందించిన జిఎంఆర్ ఫౌండేషన్



నారాయణఖేడ్ మార్చి 25 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ మండలం నమ్లి మేట్ గ్రామానికి చెందిన బుచ్చి నర్సింలు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుజ్జప్ప మచ్చేందర్ ఆదేశాల మేరకు ఇంత ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది ఇందులో జిఎంఆర్ టీం సభ్యులు నారాయణఖేడ్ మండలం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసన్ పల్లి అంజన్న, అశోక్, పవన్ రెడ్డి, నరసయ్య, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సందీప్,దయానంద్, తదితరులు ఉన్నారు

## గోదావరిఖని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్‌పై ఆహార భద్రతా అధికారుల తనిఖీలు

**ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్ రెడ్డి**



పెద్దపల్లి /రామగుండం, మార్చి-25, నేటిశుభోదయ :గోదావరిఖనిలోని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారులు నిర్వహించామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గోదావరిఖనిలోని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో తీవ్ర ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయని, ఈ తనిఖీకి సంబంధించిఅపరిశుభ్రత రెస్టారెంట్ వంటగది దాని పరిసరాలు అత్యంత అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.పిండి పదార్థాలలో బొద్దింకలు ఉండటాన్ని గమనించిన అధికారులు 35 కిలోల గోధుమ పిండి, 10 కిలోల మైదా పిండిని అక్కడికక్కడే పారవేయించారు.నిల్వ ఉంచిన మాంసం, గడువు ముగిసిన పెరుగు, తందూరి చికెన్, పచ్చి చికెన్ లివర్‌ను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామని, కట్ చేసి బహిరంగంగా నిల్వ ఉంచిన సలాడ్లను నిబంధనలకు విరుద్ధంగా గుర్తించి పారవేశామని అన్నారు. ఆహార తయారీలో



ఉపయోగిస్తున్న సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను (ఆహార రంగులు) గుర్తించి వాటిని తొలగించమని, ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం (ఎఫ్ ఎస్ ఎస్ అక్ట్ , 2006), లైసెన్సింగ్ నిబంధనలు (2011) ఉల్లంఘించినందుకు గాను, రెస్టారెంట్ యజమానులపై అడ్జుడికేషన్ కేసు నమోదు చేయనున్నట్లు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# తల్లి అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి,మార్చి 25: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల పరిధిలో తల్లి అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది ఫాతిమాపూర్ గ్రామానికి చెందిన ఆవుల సంజీవ (30) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసుల వివరాల ప్రకారం మార్చి 25న సాయంత్రం 6 గంటల సమయంలో సంజీవ తన తల్లి ఆవుల హంసమ్మ (49) కనిపించకపోవడంతో ఫిర్యాదు చేశాడు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం మార్చి 24న ఉదయం సుమారు 9 గంటల సమయంలో కుటుంబ విషయమై సంజీవ భార్య మరియు ఆయన తల్లి హంసమ్మ మధ్య వాగ్వాదం జరిగింది అనంతరం సంజీవ వారిద్దరినీ మందలించి ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు అదే రోజు సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూసినప్పుడు తన తల్లి ఇంటికి రాలేదని గమనించాడు భార్యను అడగగా ఆమెకు సమాచారం లేదని తెలిపింది దీంతో సంజీవ తన తల్లి కోసం పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు కనిపించకుండా పోయిన హంసమ్మ ఎత్తు సుమారు 5 అడుగులు 1 అంగుళం గుండ్రటి ముఖం సాధారణ వర్ణం కలిగి ఉండి తెలుగు మాట్లాడగలరు ఆమె నలుపు రంగు చీర జాకెట్ ధరించి ఉన్నట్లు తెలిపారు గతంలో కూడా హంసమ్మ ఇంటి నుండి చెప్పకుండా వెళ్లి పది రోజుల తర్వాత తిరిగి వచ్చిన ఘటన ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారుఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు

## ఆదర్శ ఉపాధ్యాయ ఉద్యమ నేత అప్పారి వెంకటస్వామి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని**

**యుద్ధాలు వద్దు, శాంతి ముద్దు**

**- ఎవిఎస్ వర్ధంతి స్మారకోపన్యాసంలో ప్రముఖ విశ్లేషకులు ఐవి రమణారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి (ఎవిఎస్) నిబద్ధత, నిజాయితీ, నిరాడంబరత, త్యాగశీలత నేటి తరం ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని, ఆదర్శ ఉపాధ్యాయ ఉద్యమ నేత అని, అనేక హక్కులు సౌకర్యాలు సాధించిపెట్టారని రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని తెలియజేశారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అప్పారి వెంకటస్వామి 25 వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక యుటిఎఫ్ భవన్ నందు బుధవారం వర్ధంతి సభ స్మారకోపన్యాసం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అప్పారి చిత్రపటానికి నాయకులు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం పరిణామాలు అనే అంశంపై ప్రముఖ విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ ప్రపంచం నేడు అనేక సంక్షోభాలు ఎదుర్కొంటుందని, యుద్ధాలు చేయటం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని యుద్ధాలు వద్దని ప్రపంచ శాంతి ముద్దని తెలియజేశారు. దేశాల మధ్య ఇబ్బందులు ఏర్పడినప్పుడు అంతర్జాతీయ చట్టాలకు, ఒప్పందాలకు కట్టుబడి ఉండి చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, ఐక్యరాజ్యసమితి దానికి అనుబంధంగా అనేక అంగాలు ఉన్నాయని గుర్తు చేశారు. పశ్చిమసియాలో యుద్ధం జరుగుతుంటే భారతదేశ ప్రజలపై భారాలు పడుతున్నాయని గ్యాస్ కొరతను ప్రత్యక్షంగా చూస్తున్నామని, అనేక వస్తువుల ధరలు పెరిగాయని, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, యుద్ధాలు మాని ప్రపంచ శాంతికి అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని కోరారు.అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలని, దేశాల సార్వ భౌమత్వాలను కాపాడాలని, ప్రజల ప్రజాస్వామ్య హక్కులు కాపాడబడాలని, సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం నశించాలని, సామ్రాజ్యవాద, యుద్ధ వ్యతిరేక పోరాటంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సామాన్య ప్రజలు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు వెంకన్న, షమి, రాంబాబు, రాందాస్, సురేష్, ఉద్దండ్, పద్మ, నాగేశ్వరరావు, సుధాకర్, ప్రశాంతి పూర్వ నాయకులు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ లో శ్రీ దత్తాత్రేయ ఆలయం లో భగవద్గీత పారాయణం

**మానసిక ప్రశాంతత: గీత పారాయణం వల్ల మనస్సులోని అశాంతి, ఒత్తిడి తగ్గి, స్థితప్రజ్ఞత (సమస్థితి) అలవడుతుంది.**



నారాయణఖేడ్ మార్చి 25 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాలనీ లో మంగళవారం శ్రీ దత్తాత్రేయ స్వామి కి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి రోజూ భగవద్గీత పారాయణం నిరంతర కార్యక్రమం, ప్రతి సోమవారం కాలభైరవ అష్టకం మరియు ప్రతి మంగళవారం,శనివారం హనుమాన్ చాలీసా రాత్రి 7:00 గంటలకు నిర్వహించినట్లు శ్రీ దత్తాత్రేయ ఆలయ కమిటీ నిర్వాహకులు మహాశెట్టి శివ్ లింగ్ పాటిల్, ముత్యపు హనుమాన్లు, మహాశెట్టి కాశీనాథ్ పాటిల్ పేర్కొన్నారు. భగవద్గీత పారాయణం చదవడానికి మరియు వినటానికి నారాయణఖేడ్ పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ముత్యాల మహేష్ కుమార్, పెండ్కర్ దీపక్,దత్తు సౌకారి, కిషన్ రావు, వెంకట్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31లోపు పన్నులు చెల్లించండి లేకపోతే కఠిన చర్యలు

**: డిప్యూటీ కమిషనర్ జల్‌పల్లిలో 15 షాపులు సీజ్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జల్‌పల్లి సర్కిల్ పరిధిలో పన్నులు చెల్లించని బకాయిదారులపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.బుధవారం డిప్యూటీ కమిషనర్ వెంకట్ రామ్ ఆదేశాల మేరకు,ఏఎంసీలు వినయ్ కుమార్, జ్యోతి ఆధ్వర్యంలో షాహీన్ నగర్,బిస్మిల్లా కాలనీ,బాబా నగర్ ప్రాంతాల్లో మొత్తం 15 దుకాణ సముదాయాలను సీజ్ చేశారు.పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.పన్నులు చెల్లించని వారిపై జిహెచ్ఎంసి చట్టం ప్రకారం మరింత కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా బిల్స్ కలెక్టర్లు రాములు, సురేష్, వినయ్, సిబ్బంది శ్రీశైలం, అలీమ్, నరేందర్, హరీష్, బాలకృష్ణ పాల్గొన్నారు.అలాగే,భవన యజమానులు మార్చి 31లోపు తమ పన్నులు చెల్లించి,బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.




## పెట్రోల్ డీజిల్ తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధి నిల్వలు

**సోషల్ మీడియా పుకార్లు నమ్మొద్దు**

**ప్రపంచం మొత్తం ఆయిల్ కొరత ఉంది కానీ భారత్ లో లేదు**

**మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ముందు చూపుతో**

**ప్రపంచం మొత్తం దేశాలలో ఆయిల్ ధర పెరిగింది కానీ భారత్ లో పెరగలేదు**

**కొత్తూరు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 25 : దేశంలో డీజిల్ పెట్రోల్ కొరత లేదని హెచ్పీసీఎల్,బిపిసిఎల్,ఐఓసి డీలర్లకు ఓడి ఫెసిలిటీ తీసేయడం నగదు రూపంలో కొనుగోలు చేయాలని కంపెనీ తెలియజేయడం వల్ల డీలర్లు 20 రోజుల క్రెడిట్ ఫెసిలిటీని తొలగించడం వల్ల డీలర్ కొద్దిగా వారికి డబ్బులకు ఇబ్బంది పడడం ఈ సమస్య వచ్చిందని దేశంలో ఆయిల్ నిల్వల కొరతలేదని భారతీయ జనతా పార్టీ కొత్తూరు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు చారి ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎటువంటి వదంతులు నమ్మకండి దేశంలో డీజిల్ పెట్రోల్ కొరత లేదని మరొకసారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కొందరు పనిగట్టుకొని కృత్రిమ కొరత సృష్టించి మన ప్రియతమ ప్రధానిని శ్రీ నరేంద్ర మోడీని బదలాం చేయాలని వారు ప్రయత్నం చేస్తున్నారు.అది ఎన్నటికీ నెరవేరదు దేశ సమైక్యతను దేశ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అందరూ సమన్వయం తో ఉండాలని ప్రజలను కోరుతున్నాం అని బిజెపి పార్టీ మాజీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజ్ చారి అన్నారు

# ప్రభుత్వ జీతం.. ప్రైవేట్ సామ్రాజ్యం

**షాద్‌నగర్ డెప్యూటీ 'విజయ' విహారం!**

**సర్కారు కొలువులో 'సంతకాల' మాయాజాలం: నెలల తరబడి విధులకు గైర్హాజరు!**

**ప్రైవేట్ ఆసుపత్రికి బ్రాండ్ అంబాసిడర్‌గా జిల్లా స్థాయి అధికారిణి!**

**అధికారిక హోదా అడ్డం పెట్టుకుని 'శారద ఫెర్టిలిటీ' ప్రమోషన్లు!**

**ఒకే రోజు నెలల సంతకాలు.. ప్రాక్సీ అటెండెన్స్‌తో ఖజానాకు కన్నం!**

**నిబంధనలు గాలికొదిలేసి 'విజయ హాస్పిటల్' పోస్టర్లపై ఫోటోల ప్రదర్శన!**

**తనిఖీలు చేయాల్సిన ఆమే.. అక్రమ దందాలకు అండగా నిలుస్తున్నారా**

### ప్రభుత్వ జీతం, ప్రైవేట్ సామ్రాజ్యం - డాక్టర్ విజయలక్ష్మి ద్వంద్వ విహారం!




షాద్‌నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 25:ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఒక అత్యున్నత స్థాయి అధికారిణి, తన అధికారిక హోదాను సొంత వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి వాడుకుంటున్న తీరు ఇప్పుడు షాద్‌నగర్ నియోజకవర్గంలో సంచలనంగా మారింది. జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి వ్యవహారశైలిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి, విధులకు వెళ్లకుండానే లక్షల రూపాయల జీతాన్ని పొందుతూ, తన సొంత ప్రైవేట్ ఆసుపత్రుల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**సంతకాల ఫోర్జరీ.. విధుల్లో గైర్హాజరు!**

నెలల తరబడి విధులకు హాజరుకాకుండా, డ్యూటీ రిజిస్టర్‌లో సంతకాలు చేయకుండా ఖాళీగా వదిలేసినట్లు ఆధారాలు బయటపడ్డాయి. అయితే, ఉన్నతాధికారుల తనిఖీ భయంతోనో లేక అక్రమంగా జీతం డ్రా చేయడానికో గానీ, ఇటీవలే ఆమె ఆ ఖాళీ రిజిస్టర్‌లో ఒకే రోజు నెలల తరబడి సంతకాలు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి ఆమె విధులకు రావడం లేదని, కేవలం పేపర్ల మీద మాత్రమే డ్యూటీ చేస్తున్నారని స్పష్టమవుతోంది. కొన్ని సందర్భాల్లో కింది స్థాయి ఉద్యోగులతో కూడా సంతకాలు చేయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రైవేట్ ఆసుపత్రి ప్రమోషన్లే పరమావధి!**

ఫిబ్రవరి 26న షాద్‌నగర్‌లో 'శారద ఫెర్టిలిటీ సెంటర్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమె, ఒక ప్రభుత్వ అధికారి అనే విషయాన్ని మరిచిపోయి మీడియా ముందు ఆ ప్రైవేట్ ఆసుపత్రికి ప్రచారం కల్పించడం విస్మయానికి గురిచేసింది. "మా ఆసుపత్రి గురించి మంచిగా రాయండి, పేషెంట్లు వచ్చేలా చూడండి" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అటు ప్రభుత్వ విధుల్లో ఉన్నట్లు సంతకాలు పెట్టి, ఇటు ప్రైవేట్ ఆసుపత్రి వేడుకల్లో పాల్గొనడం ఆమె ద్వంద్వ వైఖరికి నిదర్శనం.

**సర్వీస్ రూల్స్ ఉల్లంఘన.. అడ్వర్టైజ్‌మెంట్లతో హల్చల్!**

సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఏ ప్రభుత్వ అధికారి కూడా ప్రైవేట్ సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండకూడదు. కానీ, డాక్టర్ విజయలక్ష్మి తన సొంత 'విజయ హాస్పిటల్' తరపున నిర్వహించే మెడికల్ క్యాంపుల పోస్టర్లపై తన ఫోటోను ముద్రించుకుని బాహాటంగా ప్రచారం చేసుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారిగా ప్రైవేట్ ఆసుపత్రులపై నిఘా ఉంచాల్సిన ఆమే, ఇలా నిబంధనలను ఉల్లంఘించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

**సిబ్బందిపై వేధింపులు.. అక్రమాలకు అండ!**

నియోజకవర్గంలో నడుస్తున్న నకిలీ ల్యాబ్‌లు, అర్హత లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాల్సిన ఆమె, మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తన మాట వినని కింది స్థాయి సిబ్బందిని డిప్యుటేషన్ల పేరుతో వేధిస్తూ, దూర ప్రాంతాలకు బదిలీ చేస్తానని భయపెడుతున్నట్లు సమాచారం. తన డ్యూటీ స్థానంలో వేరే డాక్టర్‌ను ఉంచి, ఆమె మాత్రం ప్రైవేట్ ప్రాక్టీస్‌లో నిమగ్నమవ్వడం ఆమె అధికార దుర్వినియోగానికి పరాకాష్ట. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఆమెపై సమగ్ర విచారణ జరిపి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్న డాక్టర్ విజయలక్ష్మిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తలును అదుపులోకి తీసుకున్న కొత్తూరు పోలీసులూ




,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మార్చి 25:కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల ఎక్స్ రోడ్ వద్ద లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గుమికూడిన పలువురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,25.03.2026 ఉదయం సుమారు 09:30 గంటలకు కొత్తూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మూసాపేట గోపాల్‌కు విశ్వసనీయ సమాచారం అందింది అదే రోజు ఉదయం 07:00 గంటల ప్రాంతంలో పెంజర్ల ఎక్స్ రోడ్ వద్ద లంబాడి హక్కుల ఘోష చేవెల్లా డిక్లరేషన్ సాధన లక్ష్యంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనడానికి గుమికూడినట్లు సమాచారం వచ్చిందివెంటనే హెడ్ కానిస్టేబుల్ గోపాల్, సిబ్బంది మహిపాల్ (రాజ-7052), రవికాంత్ (ఎ+-803)లతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు అక్కడ పరిస్థితిని పరిశీలించి కానిస్టేబుల్ నేరం జరగకుండా ముందస్తు చర్యగా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కొత్తూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారుఅదుపులోకి తీసుకున్న వారిలోపాతావత్ మిట్టు నాయక్ (52), ఇన్ముల్నర్వ గ్రామం పాత్లావత్ బాబు రాజ్ (33), వైఎం తండా పాత్లావత్ రమేష్ (36), వైఎం తండా వర్త్యా పూర్య (36), వైఎం తండా నేనావత్ గోపాల్ (48),పెద్దగుట్ట తండా వీళ్లు అందరూ ఎస్టీ-లంబాడ సమాజానికి చెందినవారిగా పోలీసులు తెలిపారు ఈ ఘటనపై హెడ్ కానిస్టేబుల్ గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు శాంతి భద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది

## సురవరం సుధాకర్ రెడ్డి జయంతి వేడుకలకు శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు విచ్చేసిన కామ్రేడ్ డి రాజాకు స్వాగతం పలికిన పానుగంటి పర్వతాలు బృందం



రాజేంద్రనగర్,మార్చి26(నేటి శుభోదయ):సురవరం సుధాకర్ రెడ్డి జయంతి వేడుకలు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన దానికి సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా ఢిల్లీ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగడంతో ప్రత్యేకంగా ఆయనకు స్వాగతం పలికిన సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,ఏఐటియుసి నాయకుడు ప్రవీణ్ కుమార్ గౌడ్,గిరిజన సంఘం నాయకుడు రవి నాయక్,ఇన్సాఫ్ నాయకుడు ఉమర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండలకేంద్రంలో ఆంజనేయ మాలధారణ స్వాముల శోభయత్ర కార్యక్రమం ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**

(నేటిశుభోదయ)మార్చి 25.:సిరికొండ మండల మరియు గ్రామ ప్రజలకు శ్రీ ఆంజనేయ మాలధారణ స్వాముల విన్నపం మేరకు రేపు శ్రీరామనవమి పర్వదినన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలో గల శ్రీ ఆంజనేయ మాలధారణ స్వాములు శ్రీరాముని శోభయత్ర నిర్వహిసున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ భక్తులు మరియు భజనభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని ఈ శోభాయత్ర ఉదయం 7:30 గంటలకి విశ్వబ్రాహ్మణ సంఘం నుండి తెలంగాణ చౌరస్తా వరకు శోభయాత్ర నిర్వహించబడును అని వారు తెలిపారు. గ్రామప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

## ఎల్బీనగర్‌కు మార్పు వద్దు.. కందుకూరుకే కాలేజీ

**:మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి25:) రంగారెడ్డి జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర ప్రాంతాలకు మార్చకుండా కందుకూరులోనే కొనసాగించాలని మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో వైద్యారోగ్య శాఖపై జరిగిన చర్చలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,గతంలో కేసీఆర్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు ప్రత్యేకంగా మెడికల్ కాలేజీని మంజూరు చేసి,కందుకూరులో ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గుర్తుచేశారు.ప్రస్తుతం ఆ మెడికల్ కాలేజీని ఎల్బీనగర్‌కు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని,ఇది గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్యాయం అవుతుందని పేర్కొన్నారు.శ్రీశైలం హైవేపై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను ప్రస్తావిస్తూ,ప్రమాదాల సమయంలో తక్షణ వైద్యసేవలు అందుబాటులో లేకపోవడం వల్ల బాధితులు హైదరాబాద్ చేరుకునేలోపే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మహేశ్వరం, కందుకూరు,ఇబ్రహీంపట్నం,యాచారం ప్రాంతాలకు మెడికల్ కాలేజీ వస్తే 400 పడకల ఆసుపత్రి ఏర్పడి,చుట్టుపక్కల గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని వివరించారు.ఇప్పటికే కందుకూరులో స్థలం కేటాయించి,గతంలో హరీష్ రావు చేతుల మీదుగా ఫౌండేషన్ కూడా వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ,ఈ ప్రాజెక్టును అక్కడే కొనసాగించాలని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న

**:మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి**



నారాయణఖేడ్ మార్చి 25 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్దా మండలం కరస్ గుత్తి గ్రామంలో బుధవారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి, పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..శివాజీ మహారాజ్ సేవలు, సనాతన ధర్మం, సంస్కృతిని జాగృతం చేసిన ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఆయన కష్టం, నిస్వార్థం, క్రమశిక్షణ ఆదర్శమని, శివాజీ స్ఫూర్తితో దేశాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని, భారత్ విశ్వగురువుగా ఎదగాలంటే ఆయన ఆశయాలను అనుసరించాలని సూచించారు.

## చింతామోహన్,కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రెస్ కాన్ఫరెన్స్



హైదరాబాద్,మార్చి26(నేటి శుభోదయ):యుద్ధం విషయం గుర్తొస్తే చనిపోయిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గుర్తొస్తారు.ఫిబ్రవరి,1991 ఇరాన్,కువైట్ మధ్య అమెరికా ప్రోత్సాహంతో యుద్ధం జరిగిందన్నారు.అప్పుడు రాజీవ్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు.ఆయన ఢిల్లీ నుంచి మాస్కోకు వెళ్లి,గార్బచేవ్ తో యుద్ధ విరమణ విషయమై మాట్లాడారు.అక్కడి నుంచి టెహ్రాన్ కు వెళ్లి,ప్రపంచ అందరి నేతలతోమాట్లాడి,తర్వాత ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ తో కూడా మాట్లాడి,ఫిబ్రవరి 28,1991న,యుద్ధ విరమణ చేయించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ.ఆ తర్వాత దుబాయ్ మీదుగా,ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చినప్పుడు.మేమందరం సాదరంగా గౌరవించడం జరిగింది.కాంగ్రెస్ అధికారంలో లేకపోవడం,రాజీవ్ గాంధీ వంటి సమర్థులు లేకపోవడం వల్లే యుద్ధం వచ్చింది.ప్రధాని మోడీ లాగా,రాజీవ్ గాంధీ ఢిల్లీలో కూర్చోలేదు.ధైర్యంగా ముందడుగు వేశారు.యుద్ధాన్ని ఆపారు.మోడీ బలహీనమై విదేశాంగ విధానాన్ని ప్రపంచం అంతా నువ్వు కుంటున్నారు.అమెరికాకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మారలేదు.యుద్ధం ఆపగలిగే మొగోడు,మొనగాడు రాజీవ్ గాంధీ వంటి వారు ప్రపంచంలో ఎవరూ లేరు.ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన విషయాన్ని నేను సమర్థిస్తున్నాను.యంపీ,ఎమ్మెల్యే సీట్లు పెంచడంలో ఎలాంటి లాజిక్ లేదు.డైవర్షన్ పాలిటిక్స్ కోసం ఇప్పుడు ఆ అంశాన్ని తెరపైకి తెచ్చారు.గ్యాస్ దొరకడం లేదు.రేట్లు పెరిగాయి.పెట్రోల్ బంకులు దగ్గర హైదరాబాద్ లో ఆటోలు భారీ క్యూలు కనిపిస్తోంది.ఒక్క ఉత్తరప్రదేశ్ లోనే 160 యంపీ స్థానాలు,దక్షిణ భారతదేశం అంతా కలిపి 200 సీట్లు లేకపోవడం చాలా దారుణం.బీహార్,ఉత్తరప్రదేశ్ రెండు రాష్ట్రాలు ఒక్కరి చేతిలోకి పోతే,దేశం ఏమైపోతదో? భవిష్యత్తులో దేశంలో రెండు ముక్కలైనా నాకైతే ఆశ్చర్యం లేదు.తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,తమిళనాడు,కర్ణాటక,కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలే కేంద్రానికి 70శాతం పన్నులు కట్టుతోంది.అనాలోచిత ప్రతిపాదిత నియోజకవర్గ సీట్లు పెంపు ఆలోచన వెనక్కి తీసుకోవాలి.ఇదే సమయంలో మహిళల రిజర్వేషన్లు పెరుగుదలను స్వాగతిస్తున్నాను.నిన్న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కరెక్టు కాదు.ఆ జడ్జిమెంట్ ను ఖండిస్తున్నాను.వ్యతిరేకిస్తున్నాను.బైబిల్ పట్టుకున్న మాల-మాదిగలు,కమ్మ,రెడ్లు అవుతారా?.అంటరానితనం అంటే ఏమిటో ఢిల్లీ పెద్దలకు తెలీదు.2029 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే,రాజ్యాంగ సవరణ చేసి,దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తామని మాటిస్తున్నాను.ఎప్స్టీన్ ఒక సెక్స్ బ్రోకర్.ప్రపంచంలో ఉన్న దేశాధినేతలకు రష్యా అమ్మాయిలను సప్లై చేస్తాడు.70,80 ఏళ్ళు వృద్ధులైన దేశాధినేతలు,పెట్టుబడిదారులకు,30 ఏళ్ల రష్యా యువతులను సెక్స్ రాకెట్ లోకి దించుతాడు.సెక్స్ రాకెట్ ముఠా రహస్యాలు ఇరాన్ దేశంలో టెహ్రాన్ అనే ప్రాంతంలో ఉన్నదనే అనుమానంతో,బాంబుల దాడి ప్రారంభించారు.

## పెట్రోల్ పంపుల వద్ద బారులు తీరిన వాహనదారులు



రాజేంద్రనగర్, మార్చ్ 26(నేటి శుభోదయ):గ్రేటర్ హైదరాబాద్ లోని పెట్రోల్ పంపుల వద్ద వాహనదారులు బారులు తీరారు.నిన్నటి నుంచి పెట్రోల్ పంపుల్లో పెట్రోల్ డీజిల్ లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒక పక్క ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ కొరత లేదని చెబుతున్నప్పటికి పంపుల్లో మాత్రం నో స్టాక బోర్డులు దర్శనమిస్తున్నాయి.చాలా పంపులు బారికేడ్లు పెట్టి మూసివేశారు.ఇదంతా కృత్రిమ కొరతనా,లేదా ఈరాక్,ఈ రాన్ యుద్ధం వల్లనా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.అయితే చమురు కంపెనీలు క్రెడిట్ ఇవ్వకపోవడంతో పెట్రోల్ పంపుల యజమానులు స్టాక్ తీసుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొందనే ఆరోపణలున్నాయి.ఏది ఏమైనా పెట్రోల్,డీజిల్ కోసం వాహనదారులు నానా తంటాలు పడాల్సిన దుస్థితి నెలకొంది.ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేయాలి

**వ్యవసాయ శాఖ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



మంథని/పెద్దపల్లి , మార్చి-25 నేటి శుభోదయ: వ్యవసాయ శాఖ అధికారులు రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... జిల్లాలో 79% ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేశామని, దీనిని 85% వరకు పూర్తి చేసే విధంగా ఎం.ఏ.ఓ, ఏ.ఈ.ఓ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించి రైతుల ఈ-కేవైసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.రైతు బీమా పథకం అమలు పై వ్యవసాయ అధికారులు శ్రద్ధ పెట్టి రైతు మరణించిన తర్వాత త్వరగా సంబంధిత దరఖాస్తు ఫార్వార్డ్ చేస్తూ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అన్నారు. రాబోయే వానాకాలం సీజన్ కు అవసరమైన యూరియా పంపిణీ సజావుగా జరిగేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో కూడిన బృందాలు గ్రామాలలో పర్యటిస్తూ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, భూ సారం పెంపుకు చర్యలు, పంట మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో పర్యటన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ తరపున సంపూర్ణ ఏర్పాట్లు పక్కాగా చేయాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రణాళిక ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ




వనపర్తి జిల్లా చిన్నంబావి నేటిశుభోదయ :చిన్నంబావి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో రహదారిలో వాహనాలను స్థానిక మండల ఎస్ఐ రామన్ గౌడ్ బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. వాహనాలు తల్లి, దండ్రులు ఇస్తే వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం వాహనాలను తనిఖీలు చేశారు.

# నిరుద్యోగ యువత జాబ్ మేళా ను నియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి, మార్చి- 25 నేటి శుభోదయ: నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని టాస్క్ సెంటర్ లో జరుగుతున్న జాబ్ మేళాను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అనేక నైపుణ్యం కోర్సులలో శిక్షణ అందిస్తూ వెంటనే మంచి ఎం.ఎన్.సి కంపెనీలలో ఉపాధి లభించేలా కూడా చర్యలు చేపట్టామని అన్నారు. టాస్క్ సెంటర్లో రిజిస్టర్ అయిన నిరుద్యోగులకు తప్పనిసరిగా ఉపాధి అందే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జాబ్ మేళా కార్యక్రమాలను టాస్క్ సెంటర్లో రెగ్యులర్ గా నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు వివిధ కంపెనీల ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందులో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉపాధి కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జాబ్ మేళా వంటి కార్యక్రమాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టాస్క్ సెంటర్ కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణకేంద్రంలో డబుల్ రోడ్డు పనులను ప్రారంభం

**మున్సిపల్ చైర్ పర్సన్ బోదిరే నాగమణిస్వామి.**



నిజామాబాద్ జిల్లా రూరూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం(నేటిశుభోదయ) మార్చి 25.:భీమ్ గల్ పట్టణ కేంద్రంలోని వేల్పూర్ రోడ్డులో డబుల్ రోడ్డు మరియు సెంటర్ డివైడర్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బొదిరె నాగమణిస్వామి మరియు ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం పనులను ప్రారంభించారు. ఆర్ అండ్ బి శాఖ నుండి 8 కోట్ల రూపాయలతో నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ ఎనిమిది కోట్ల నిధులతో వేల్పూర్ రోడ్డులోని శివసాయి హాస్పిటల్ నుండి కమాన్ వరకు మరియు నంది గల్లీలోని పోచమ్మ గుడి నుండి బైపాస్ రోడ్డు వరకు మరియు బడ భీంగల్ రోడ్డులో సుభాష్ నగర్ చౌరస్తా నుండి బైపాస్ రోడ్డు వరకు కిలోమీటర్ మేర డబుల్ రోడ్డు నిర్మాణం మరియు సెంటర్ డివైడింగ్ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యల సునీల్ కుమర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జేజే నర్యయ్య, అనంతరావు, కన్నె సురేందర్, ఆరేపల్లి శ్రీజ నాగేంద్రబాబు, సందీప్, సురేష్, సంగ్యా నాయక్, దినేష్, శ్యామ్ రాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



నారాయణఖేడ్ మార్చి 25 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం కారసుగుత్తి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విగ్రహానికి పూలమాల వేసి సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సేవా సమితి కమిటీ సభ్యులను అభినందించారు..ఈ కార్యక్రమంలో నాగల్ గిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: మాణిక్ రావు సర్పంచ్ నారాయణ జాదవ్, ఉపసర్పంచ్ అబ్రస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పటేల్, సోపాన్ రావు పటేల్, బాలాజీ పటేల్, దత్తు రెడ్డి, నారాయణఖేడ్ నియోజికవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రూ. 1040.58 కోట్లతో గ్రేటర్ వరంగల్ బడ్జెట్ ఆమోదం

**మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బల్దియా కౌన్సిల్ కీలక నిర్ణయం**




వరంగల్, ప్రతినిధి మార్చి 25 నేటి శుభోదయ:వరంగల్ మహా నగర పాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను బుధవారం జరిగిన పాలక వర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించింది. మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం రూ. 1040 కోట్ల 58 లక్షల 75 వేల అంచనాలతో రూపొందించిన బడ్జెట్‌కు కౌన్సిల్ పచ్చజెండా ఊపింది..బల్దియా అకౌంట్స్ అధికారి శివలింగం బడ్జెట్ అంచనాలను సభలో ప్రవేశపెట్టగా, మెజారిటీ సభ్యులు దీనికి మద్దతు తెలిపారు. ఈ బడ్జెట్‌లో ఆదాయ మార్గాలను ఈ క్రింది విధంగా అంచనా వేశారు.రూ. 349.19 కోట్లు,ప్రభుత్వ గ్రాంట్లు: రూ. 685.20 కోట్లు డిపాజిట్లు,అడ్వాన్సులు: రూ. 620 కోట్లు సాధారణ పన్నుల రూపంలో వస్తాయి.ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా కలెక్టర్, జిడబ్ల్యూఎంసి ఇంచార్జి కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్, డెప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, వివిధ విభాగాల అధికారులు మరియు కార్పొరేటర్లు పాల్గొన్నారు. నగరాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఈ బడ్జెట్ అంచనాలను రూపొందించినట్లు మేయర్ పేర్కొన్నారు.



# ఇంద్రానగర్ దొడ్డిలో శ్రీ ఆంజనేయ దేవస్థానంలో విగ్రహప్రతిష్టాపన,ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు



రాజేంద్రనగర్, మార్చి26(నేటి శుభోదయ): హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే విధంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ,ధ్వజస్తంభ ప్రతిష్ఠించుకోవడం జీవితంలో ఎంతో గొప్ప విషయం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రానగర్ దొడ్డిలో శ్రీ ఆంజనేయ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్టాపన,ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడిందన్నారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధార్మిక కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని,శాస్త్రోక్తంగా జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పూజా అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు బండి గోపాల్ యాదవ్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భక్తి మార్గం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందని,ఇంద్రానగర్ దొడ్డిలో ఇంతటి అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు.కాలనీ ప్రజలందరికీ ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి,కోడిగంటి చంద్రారెడ్డి,గణేష్ గుప్తా,దూడల వెంకటేష్ గౌడ్,నీరటి రాజు ముదిరాజ్,ఆయిల్ కుమార్,పరేపల్లి శ్రీనివాస్ గౌడ్,అజయ్ కుమార్ జిట్టా సిద్దులు,నాగేష్ యాదవ్,స్థానిక మాజీ కౌన్సిలర్లు,ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పట్టణకేంద్రంలో అంబులెన్స్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**



(నేటి శుభోదయం)మార్చి 25.:భీమ్ గల్ పట్టణకేంద్రంలో బుధవారం ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో అంబులెన్స్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ ఇటీవల అంబులెన్స్‌లకు సంబంధించిన ప్రమాదలు పెరుగుతున్న నేపథ్యంలో, డ్రైవర్లు జాగ్రత్తగా వాహనలు నడపాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగం అవసరమైన ట్రాఫిక్ నియమలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండ జాగ్రత్తగా వాహనలు నడపాలని, ప్రజల ప్రాణ భద్రత ప్రతి డ్రైవర్ బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు అంబులెన్స్ డ్రైవర్లు పాల్గొన్నారు

# మార్చి 28న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**



మంథని/పెద్దపల్లి, మార్చి -25 నేటి శుభోదయ:మార్చి 28న శనివారం రోజున ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, ఆర్తోపెడిషియన్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు మార్చి 28న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# లక్ష్మాపూర్‌లో శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



శామీర్ పేట, మార్చి 25:శ్రీరామనవమి పురస్కరించుకొని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ లక్ష్మాపూర్ పరిధిలోని శ్రీ రాములగుట్ట దేవస్థానంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణం, వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మొదటి రోజు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, మంగళ వాయిద్యాలు, వేద పారాయణం, నిత్యార్చన, శ్రీరామ కాశి విశ్వనాథ స్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాగణపతి పూజ, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య రక్షాబంధనం, ఋత్విగ్వరణ, ధ్వజారోహణ, గోపూజ, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, వేదిక ఆరాధన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ప్రదోషకాల పూజ, నామసంకీర్తన, తీర్థప్రసాద వినియోగం, భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ చిత్తయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, గ్రామ పెద్దలు చిన్నలచ్చ శ్రీనివాస్, బండి జగన్నాథం, క్యాతం మధుకృష్ణ, కటికెల గోపి, బండి రవీందర్, తోట పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బచ్చోడులో ఆధ్యాత్మిక వైభవం శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠాపన

**- కన్నులపండువగా శివ-కేశవుల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం**

**- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని బచ్చోడు గ్రామం బుధవారం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. గత మూడు రోజులుగా అత్యంత నిష్ఠతో నిర్వహిస్తున్న శ్రీ సీతాసమేత శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల సహిత శ్రీరామ లింగేశ్వర, కనకదుర్గమ్మ ఆలయ శిఖర కలశ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో వైభవంగా ముగిశాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆలయ సముదాయంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కోసం సోమవారం నుంచే వేద పండితులు శాస్త్రోక్తంగా జలధివాసం, ధాన్యధివాసం వంటి క్రతువులను నిర్వహించారు.- సుముహూర్తాన ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాల్లో అత్యంత కీలకమైన చివరి రోజైన బుధవారం తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణంలో హోమగుండాల నుంచి వెలువడిన వేద మంత్రోచ్చారణలు మారుమోగాయి. ఉదయం 6:30 గంటలకు వాస్తు పూజ, పంచలోహ నవరత్న స్థాపన, జీవం పోయుట వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. అనంతరం ఉదయం 9:50 గంటల సుముహూర్తాన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఘట్టాలను కన్నులపండువగా నిర్వహించారు. మంగళవాయిద్యాల మధ్య స్వామివార్ల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ కావించడంతో భక్తుల జయజయధ్వానాలతో బచ్చోడు పులకించింది. ఈ కార్యక్రమంలో రామసహాయం నరేష్ రెడ్డి, రామసహాయం అరవింద్ రెడ్డి, హరిత రెడ్డి, బెల్లం శ్రీను, గండ్ర గోపాలరావు, కొప్పుల అశోక్, మంగీలాల్, ఉన్నం రాజశేఖర్, ఎన్.లింగయ్య, బి.సుదర్శన్, కరీం, వనవాసం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు లంబాడి ఉద్యమం మరింత జోరు అరెస్టులతో ఆగని లంబాడి గళం



కేశంపేట,నేటి శుభోదయ:ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయాలన్న ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలించవని లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు స్పష్టం చేశారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన నేతలు, కార్యకర్తలను పోలీసులు ముందుగానే అదుపులోకి తీసుకోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను వినకుండా అరెస్టులకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. లంబాడి సమాజ హక్కుల సాధన కోసం తమ పోరాటం ఆగదని, మరింత ఉత్సాహంతో కొనసాగుతుందని తెలిపారు. అరెస్టులు ఉద్యమాన్ని అడ్డుకోలేవని, ప్రజల మద్దతుతో తమ డిమాండ్ల సాధన వరకు నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు.

# అంబులెన్స్ లేక మృతదేహాన్ని ఆటోలో తరలించిన కుటుంబ సభ్యులు



వరంగల్ ప్రతినిధి : మార్చి 25 నేటి శుభోదయ:అంబులెన్స్ లేక మృతదేహాన్ని ఆటోలో తరలించిన కుటుంబ సభ్యులు బుధవారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. చికిత్స పొందుతూ మృతి చెందిన పర్వతగిరి మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన మహిళ మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో, కుటుంబ సభ్యులు ఆటోలోనే మృతదేహాన్ని తరలించాల్సి వచ్చింది. ఆస్పత్రుల వద్ద అంబులెన్స్‌లు అందుబాటులో ఉండడం లేదని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# యుద్ధ ప్రాతిపదికన త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి , మార్చి-25 నేటి శుభోదయ: త్రాగునీటి సరఫరా సజావుగా జరిగేందుకు జిల్లాలో చేపట్టిన పలు పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో త్రాగునీటి సరఫరా పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..... త్రాగునీటి సరఫరా సంబంధించి అవసరమైన మరమ్మత్తులు, ఇతర పనులు చేసేందుకు 4 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ సరఫరా, ఇంట్రా లో ఎక్కడా ఎటువంటి సమస్యలు రావద్దని అన్నారు.త్రాగు నీటి సరఫరా సంబంధించి చాలా గ్రామాలలో చిన్నచిన్న పనులు మంజూరు చేసి చాలా రోజులు జరిగినప్పటికీ ఆశించిన స్థాయిలో పురోగతి రాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి కాలంలో చివరి ఇంటి వరకు త్రాగు నీరు సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో చేపట్టిన త్రాగునీటి పనులుయుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగు నీరు పనుల కోసం అదనపు పైప్ లైన్ వేసిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్ల మళ్ళీ వేయాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సంబంధించి చేసిన పనులకు ఎంబి రికార్డులలో నమోదు చేసి ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని అన్నారు. త్రాగునీటి పనులకు సంబంధించి గ్రామాలలో ఎక్కడైనా తీర్మానం అవసరముంటే వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారిని ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటి లీకేజీ ఎక్కడైనా ఉంటే వెంటనే సమస్య పరిష్కారం అయ్యే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓ.హెచ్.ఎస్.ఆర్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీటి సరఫరాకు సంబంధించి పెండింగ్ ఉన్న బిల్స్ వివరాలను వెంటనే ప్రణాళిక అధికారితో సమయం చూసుకుంటూ సమర్పిస్తే నిధులు విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి త్రాగునీటి పనులు పూర్తి చేయాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న హ్యాండ్ పంప్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులలో 50% వరకు త్రాగునీటి సరఫరా కోసం ఖర్చు చేయవచ్చని, అందుబాటులో ఉన్న నిధులతో హ్యాండ్ పంప్స్, పంప్ సెట్,ఓ.హెచ్.ఎస్.ఆర్. మరమ్మత్తులు ఇతర పనులు 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో చేపట్టే త్రాగునీటి పనులలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ మనం చేసే పని ప్రజలకు తెలిసేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభ కార్యక్రమానికి మిషన్ భగీరథ నుంచి ఏఈ హజరు కావాలని, త్రాగునీటి సరఫరా పై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఏప్రిల్ 15 లోపు తెలంగాణ పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బ్రహ్మయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలి

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత డీసీపీ బి. రామ్ రెడ్డి**



పెద్దపల్లి / రామగుండం, మార్చి - 25, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలో రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం రామగుండం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం డిసిపి బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ.... రామగుండం రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" మూడో దశ కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి డీసీపీ పెద్దపల్లి బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఆలాగే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక ప్రయాణికులను ఎక్కించకూడదని, వేగ పరిమితులను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ ఫోర్ వీల్స్ నడిపినప్పుడు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, సురక్షిత డ్రైవింగ్‌అలవాట్లుఅలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండం ఎస్సై సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**సికింద్రాబాద్ జోన్ డీసీసీ రక్షితమూర్తి ఐపిఎస్**

**హైదరాబాద్, మార్చి 25: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని**




సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి ఐపిఎస్ అన్నారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా సెంట్రల్ పీస్ కమిటీ ఆధ్వర్యంలో అంబర్ పేట ఏకె ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు భారీ బందో బస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు ఎస్. నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, ఆడిషనల్ డీసీపీ జె.నర్సయ్య, చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్ కుమార్, వారసిగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, మహంకాళి ఏసీపీ సిహెచ్ శ్రీదర్, జి.జగన్, రాకేష్ అగర్వాల్, సయ్యద్ ఫరీదుద్దీన్ యునస్, అబ్దుల్ ఖాదర్, సయ్యద్ ఖలీద్ షా, ఎల్. శ్రీలత, బసంత్ కౌర్, మున్నానాయక్, చంద్రశేఖర్, ఆరాఫత్, జలందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతోనే సమాజానికి శాంతి, సౌభాగ్యం, కుటుంబరక్షణ

**– సమాజంలో విలువలు పెంచేందుకు మరియదళం కృషి చేస్తుంది**

**ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**

**– ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్న పాలేరు కతోలిక చర్చి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మరియదళం కేథలిక్ మహిళల ఆధ్యాత్మిక సైన్యంలా కృషి చేస్తున్నదని ఉమ్మడి జిల్లా ఆర్ సీ ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి దాదాపు 3000 మంది మరియదళం మహిళా సభ్యుల ప్రమాణ స్వీకార వేడుకలు పాలేరు అద్భుతాల మేరీ మాత దేవాలయంలో బుధవారం నేత్రపర్వంగా జరిగింది.బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో తొలుత మూడు రాష్ట్రాల మరియదళ డైరెక్టర్ ఆల్ ఫోన్స్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియదళ డైరెక్టర్ ఫాదర్ కొమ్ము ఆంతోనీ తో కలిసి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మహిళ మరియదళ సభ్యులను ఉద్దేశించి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో శాంతి ,సమాధానం అభివృద్ధి చేస్తున్నారని , కుటుంబానికి నిత్యం రక్షణ కవచంగా ఉంటున్నారని తెలిపారు. సమాజంలో విలువలు పెంచే బాధ్యతను మరియదళ సభ్యులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఏసుప్రభు మాతృమూర్తి, దేవ మాత మరియమాత స్ఫూర్తితో ఈ మరియదళం 1921 సంవత్సరంలో రూపుదిద్దుకున్నదని , గత 105 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మరియదళ కమిటీ సభ్యులు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు నిరంతరం అహర్నిశలు కృషి చేసిన ఫలితంగా దేశ విదేశాలలో మన తెలుగు రాష్ట్రాలలో మరియదళ సభ్యులు పనిచేస్తున్నారని తెలిపారు. కన్య మరియ ను, అనుగ్రహపూర్ణులారా మీకు శుభము అని దేవుని దూత సందేశం పొందిన మొదటి మహిళ మరియ అని ఆయన పేర్కొన్నారు.



మరియదళ సభ్యులందరూ సమాజంలోని అనాధలను ,అనారోగ్య పీడితులను, ,జైలు పాలైన వారి పట్ల ,పేదలు , విధవ రాళ్లు పట్ల సానుభూతితో, సేవా దృక్పథంతో సేవలు అందించాలని బిషప్ కోరారు. ఉమ్మడి జిల్లా మరియదళ డైరెక్టర్ ఫాదర్ కొమ్ము ఆంతోనీ ప్రత్యక్ష పర్యవేక్షణలో రెండు జిల్లాల నుంచి మరియదళ సభ్యులు భారీ సంఖ్యలో హాజరు కావడం ఉమ్మడి జిల్లా మేత్రాసనం చరిత్రలోనే తొలి ఉత్సవంగా ప్రత్యేకతను సంతరించుకుంది.అంతకుముందు ప్రత్యేక ప్రదక్షణ నిర్వహించి అతిథులను ఆహ్వానించినారు .ఈ కార్యక్రమాల్లో చర్చి ఫాదర్ లు, ఫాదర్ ఐజక్ , ఫాదర్ విజయ్, ఫాదర్ కె. జోసఫ్, ఫాదర్ శౌరి, ఫాదర్ చిన్నపరెడ్డి ,ఫాదర్ జి సురేష్. ఫాదర్ జోజిబాబు, ఫాదర్ శ్రీకాంత్, ఫాదర్ జయరాజు ఫాదర్ .చార్లెస్, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్,కోర్టు ఆదేశాల మేరకు డీఐ శంషాబాద్ మండల సర్వే అధికారులతో కలిసి 477/ఆ/ఇ నెంబర్ భూమిలో 20 గుంటలను సర్వే నిర్వహించి సరిహద్దు రాళ్లను గుర్తులను ఏర్పాటు





రాజేంద్రనగర్,మార్చి 25(నేటి శుభోదయ):శంషాబాద్ మండలం,పాలమకుల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని 477 సర్వేనంబర్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్,కోర్టు ఆదేశాల మేరకు డీఐ శంషాబాద్ మండల సర్వే అధికారులతో కలిసి 477/ఆ/ఇ నెంబర్ భూమిలో 20 గుంటలను సర్వే నిర్వహించి సరిహద్దు రాళ్లను గుర్తులను ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ..కోర్టు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడ 20 గంటలకు సంబంధించిన సర్వే నిర్వహించి హద్దు రాళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈసందర్భంగా సదరు భూ యజమాని కటుకూరి సుభాష్ గౌడ్ మాట్లాడుతూ..కోర్టు ఆదేశాలు సైతం లెక్కచేయకుండా ఇతరుల భూమిని స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారుల సర్వే లెక్క చేయకుండా దౌర్జన్యాలకు దిగుతున్న వారికి ఈ సర్వే ఒక నిదర్శనమన్నారు.చట్ట ప్రకారం చర్యలు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారు భూ కబ్జాలకు పాల్పడితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు వారిపై తీసుకోలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి మాభూమిని మాకు ఇప్పించాలని అన్నారు.

# కేడి మెన్స్ వేర్ ను ప్రారంభించిన తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 44వ డివిజన్ లో బస్ డిపో రోడ్డు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేడి మెన్స్ వేర్ ని బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్, 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇతర కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.



## వెల్జాల్ లో ఘనంగా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు




నేటిశుభోదయ: తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో టాస్క్ సీఈవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల మధ్య టపాకాయలు కాల్చి , కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాసమూర్తి, మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు అజీజ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి.కృష్ణయ్య గౌడ్, నాయకులు వద్దే రాజు, ఏ శ్రీనివాస్ గౌడ్, సి.లింగం యాదవ్, బి శ్రీనివాసులు, ఎండి నసిర్ , బి రవికుమార్,పులిజాల విష్ణు, కే చెన్నయ్య, ఎస్ వెంకట్ రెడ్డి, టీ జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేటాయింపు

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం**



(నేటిశుభోదయ)మార్చి 25.:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గనికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నందున నిజామాబాద్ రూరల్ నియోజకవర్గనికి సంబంధించిన స్కూలును ధర్పల్లి మండల కేంద్రనికి కేటాయించినందుకు రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజు, ధర్పల్లి సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో మండలం మరింత అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

## గుడి చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మిట్టపల్లి శ్రీనివాసరావు ను శాలువాతో సత్కరించిన నూతి సత్యనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వడ్డే నారాయణరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామం శివాలయం గుడి చెర్మన్ గా ఎన్నికైన సందర్భంగా మిట్టపల్లి శ్రీనువాసరావు కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కొణిజర్ల మండల అధ్యక్షులు వడ్డే నారాయణరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోసూరి శ్రీనివాసరావు, తనికెళ్ళ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ డైరెక్టర్ పోట్లపల్లి గోపి,తనికెళ్ళ గ్రామ ఉప సర్పంచ్ చల్లా నరసింహారావు, మిట్టపల్లి శ్రీనువాసరావు, కొణిజర్ల మండల నాయకులు గడల నరేంద్ర నాయుడు , కాంగ్రెస్ పార్టీ తనికెళ్ల గ్రామ నాయకులు చల్లా బోస్ ,బండి లక్ష్మి నారాయణ,అయిల ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ నాయకులను శాలువా తో సత్కరించిన తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: బుధవారం మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయంలో ఇటీవల కాలంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన సందర్భంగా ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించిన నాయకులు పదవులు వచ్చిన సందర్భంగా వీరందరికీ బుధవారం తుమ్మల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ శాలువాలు కప్పి సత్కారం చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కిల్లారి అనిల్ కుమార్, కార్యదర్శులు చింతమల్ల రవికుమార్, దేవత్ శంకర్ నాయక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాటి నరసయ్య యాసబోయిన శ్రీశైలం తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు, కార్యదర్శులు యుగంధర్ కి ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి కలవకుంట్ల గోపాల్ రావు , మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, తదితరులు అభినందనలు తెలిపారు.

## నకిలీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ ముఠా గుట్టురట్టు

**70 క్వింటాళ్ల కల్తీ పేస్ట్, ప్రమాదకర రసాయనాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం.**



రాజేంద్రనగర్,మార్చి 25(నేటి శుభోదయ):నిబంధనలకు విరుద్ధంగా,అపరిశుభ్ర వాతావరణంలో రసాయనాలను ఉపయోగిస్తూ కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ముఠాపై టాస్ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.బుధవారం హైదరాబాద్ సిటీ కమిషనర్ టాస్క్ ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృందం,ఫుడ్ అడల్టరేషన్ (ఆహార కల్తీ నియంత్రణ) విభాగం అధికారులతో కలిసి అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎం.ఎం.పహాడీలోని "డెక్కన్ ట్రేడర్స్" గోడౌన్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేలా అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తున్న సోహైల్ చరానియా (38),రహీమ్ చరానియా (36),అమిత్ చరానియా (35) లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ప్రమాదకరమైన పేస్టు ప్లాస్టిక్ డబ్బాల్లో..నిందితులు ముగ్గురు కలిసి ఎం.ఎం.పహాడీలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో గోడౌన్లను నడుపుతున్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేందుకు శాంటిక్ యాసిడ్,ఎసిటిక్ యాసిడ్,సింథటిక్ ఫుడ్ కలర్,వెల్లుల్లి పొట్టును కలిపి నకిలీ అల్లం వెల్లుల్లి పేస్టు తయారు చేస్తున్నారు.పేస్ట్ తయారీని అత్యంత అపరిశుభ్రంగా,ఈగలు,దుమ్ము ధూళి మధ్య చేస్తున్నారు.తయారు చేసిన ప్రమాదకరమైన పేస్టు ప్లాస్టిక్ డబ్బాల్లో నింపి,నగరంలోని హోల్సేల్ కిరాణా దుకాణాలకు,క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.నిందితుల నుంచి 70 క్వింటాళ్లు అల్లం వెల్లుల్లి పేస్ట్,1 బాక్సింథటిక్ ఫుడ్ కలర్ ప్యాకెట్లు, శాంటిక్ యాసిడ్ టిన్ (40 లీటర్లు),ఆదిత్య బిర్లా కెమికల్స్ బాక్సును స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడులు జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్.యదేందర్,సిబ్బంది అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించారు.అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తారకరామా ఆటోనగర్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్, డైరెక్టర్లను అభినందించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో గల తారకరామా ఆటోనగర్ కోపరేటివ్ సొసైటీని ఏర్పాటుచేసి అనేక సేవా కార్యక్రమాలు ఆటోనగర్ కార్మికుల సంక్షేమం అభివృద్ధికి పాటుపడుతున్న సొసైటీ డైరెక్టర్లను బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ అభినందించారు. కరోనా లాంటి కష్ట కాలం సమయంలో ఎంతోమందికి ఆహార నందించి అదేవిధంగా వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి అనునిత్యం కార్మికుల కష్టాలను తెలుసుకుంటూ, ఆటోనగర్ అభివృద్ధికి పాటు పడుతున్న తారకరామా ఆటోనగర్ మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు అసిఫ్, నాలం సతీష్, భోజట్ల సత్యనారాయణ, చైర్మన్ మహంకాళి మల్లికార్జునరావు, కేసు గాని రవి, శమేందర్ రెడ్డి, పగడం ప్రసాద్, గంగవరపు శ్రీనివాసరావు, భీముడు, జానీ పా ష, ఆటోనగర్ కమిటీ సభ్యులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యసభలో ట్రాన్స్‌జెండర్స్ హక్కులు -2026 సవరణలు బిల్లుపై ప్రశ్నించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో ట్రాన్స్‌జెండర్ల భద్రత, సంక్షేమం, అభ్యున్నతికి పలు చర్యలు తీసుకోవడం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ట్రాన్స్ జెండర్స్ హక్కులు -2026 సవరణల బిల్లుపై రాజ్యసభలో బుధవారం జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ప్రసంగించారు.ఈ చట్టం గురించి మాత్రమే కాకుండా, ఇది వారి స్వాభిమానం,సమాజంలో గౌరవం,సమాన హక్కుల గురించి చర్చించాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.మన దేశంలో చాలా కాలంగా వివిధ లింగ గుర్తింపులను అంగీకరించే సంప్రదాయం ఉందని,హిజ్రాలు, కిన్నర్లు వంటి సమాజాలు మన సంస్కృతిలో భాగంగా ఉన్నాయన్నారు.అయినా కూడా, ఈ రోజుకి కూడా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని,వివక్ష, నిరాకరణ, జీవనోపాధి అవకాశాల లోపం ఉందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అయితే, తెలంగాణలో కేసీఆర్ వారి కోసం పలు సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు మొదలుపెట్టి పకడ్బందీగా అమలు చేశారన్నారు.పింఛన్లు అందజేయడమే కాక జీవనోపాధికి ఆర్థిక చేయూతను కూడా అందజేయడం జరిగిందని, ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.కానీ,ఇంకా కూడా వారికి సమస్యలు ఉన్నాయని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.వారికి ఉన్నత విద్య,ఉద్యోగాలు దొరకడం కష్టంగా ఉందన్నారు.ఈ పరిస్థితిని మార్చడానికి 2019లో ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) చట్టం తీసుకు రావడం జరిగిందని,ఇది ఒక మంచి అడుగు,ఈ చట్టం ద్వారా వారికి హక్కులు ఇవ్వాలని, రక్షణ కల్పించాలని



ప్రయత్నించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఇప్పుడు 2026లో కొత్త సవరణ బిల్లు తీసుకువచ్చారని,ఇందులో కొన్ని మంచి మార్పులు ఉన్నాయని,కానీ కొన్ని విషయాల్లో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.ట్రాన్స్‌జెండర్ అనే నిర్వచనం గురించి,చట్టంలో విస్తృతంగా నిర్వచనం ఉండేదని,కానీ ఇప్పుడు అది తీసేసి, కొన్ని కేటగిరీలను మాత్రమే చేర్చారని,కొన్ని గుర్తింపులను తీసేశారన్నారు.మన గుర్తింపును మనమే నిర్ణయించుకోవాలా లేక ప్రభుత్వం నిర్ణయించాలా?అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు.గుర్తింపు అనేది వ్యక్తిగతమైనదని,దానిని అందరూ గౌరవించాలన్నారు.ఐడెంటిటీ సర్టిఫికేట్ కోసం ఈ కొత్త బిల్లులో ట్రాన్స్‌జెండర్ వ్యక్తి జిల్లా కలెక్టర్ దగ్గర దరఖాస్తు చేయాల్సి ఉంటుంది,అది కూడా ఒక మెడికల్ బోర్డు సిఫారసుతో మాత్రమే ఇస్తారని ఇందులో పేర్కొనడం జరిగిందన్నారు.ఇది ఒక విధంగా చూస్తే సిస్టమ్ తీసుకురావడం లాంటిదని,కానీ మరోవైపు, ఇది వ్యక్తిగత విషయాల్లో అనవసరమైన జోక్యం కూడా అవుతుందని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.లింగ మార్పు సర్జరీ చేసిన తర్వాత తప్పనిసరిగా కొత్త సర్టిఫికేట్ తీసుకోవాలి అని కూడా బిల్లు చెబుతుందన్నారు. ఆసుపత్రులు కూడా ఈ సమాచారాన్ని ఇవ్వాలని,ఇది ప్రైవసీపై ప్రశ్నలు లేవనెత్తుతుందని చెప్పారు. అయితే, ఈ బిల్లు కొన్ని బలమైన చర్యలు కూడా తీసుకుందని, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై జరిగే తీవ్రమైన నేరాలపై కఠిన శిక్షలు పెట్టిందని చెప్పారు. బలవంతంగా ట్రాన్స్‌జెండర్‌గా మార్చడం కిడ్నాప్ చేయడం, తీవ్రమైన హాని చేయడం, బలవంతంగా బిచ్చగాడిగా, బానిసలా పని చేయించడం ఈ నేరాలకు భారీ శిక్షలు, జరిమానాలు ఉండడం అనేది ఒక మంచి విషయమని ఎంపీ రవిచంద్ర అన్నారు.ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుంటోందన్నారు. సమాజంలో ఇంకా వివక్ష ఉందని, పాలసీలు మాత్రమే కాకుండా, వాటి అమలు కూడా బలంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్, అవగాహన చాలా అవసరమని, చట్టాలు చేయడం ఒక్కటే సరిపోదని,మన ఆలోచనలు కూడా మారాలని హితవు పలికారు.ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు కూడా మనలాగే సమాన హక్కులు పొందాలని, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, మంచి వైద్య సదుపాయాలు, విద్యలో సమాన హక్కులు ముఖ్యంగా, సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఈ బిల్లు ఒక ముఖ్యమైన ముందడుగు అని ఎంపీ రవిచంద్ర వివరించారు.కానీ ఇది మరింత సమగ్రంగా ఉండాలని,కష్టాలు పెంచకూడదని,ఎవరైనా సరే, వారి లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా గౌరవంగా జీవించే సమాజాన్ని మనమందరం కలిసి నిర్మిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఇది కేవలం ట్రాన్స్‌జెండర్ హక్కుల గురించి మాత్రమే కాదు, మానవ హక్కుల పరిరక్షణ కోసం అని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

## నంద్యాలలో జాబ్ మేళా ను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



నేటి శుభోదయ నంద్యాల మార్చి 25 :నంద్యాల జిల్లా ప్రతినిధి :నంద్యాల ఎన్టీఆర్ షాది ఖానా లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని ఫయాజ్ తెలిపారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 13 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 900 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి



అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా నైపుణ్యభివృద్ధి ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కళ్యాణి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి, 6 వ వార్డు టిడిపి ఇంచార్జి పల్లె వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోనప్పలపాడు గ్రామంలో బాలుడు మిస్సింగ్



యాడికి మార్చి 25 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండలంలోని కోనప్పలపాడు గ్రామంలో బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. ఉదయం సంతోషంగా బడికి వెళ్లిన చిన్నారి మధ్యాహ్నం బడి బస్సు దిగిన వెంటనే గుర్తు తెలియని వ్యక్తి కిడ్నాప్ చేశాడనే విషయం గ్రామంలో దావానలంలా వ్యాపించింది. ఉప్పలపాడు గ్రామానికి చెందిన బోయ గోవింద్ కుమారుడు హేమచంద్ర (5 సం") బుధవారం ఉదయం యాడికి మండలంలోని వాగ్దేవి హై స్కూల్ కు వెళ్లి మధ్యాహ్నం బడి బస్సులో ఉప్పలపాడు గ్రామానికి రావడం జరిగిందని తోటి విద్యార్థులు తెలిపారు. ఇంటికి వెళ్లే మార్గంలో ఎవరో అగంతకుడు బైక్ లో వచ్చి బాలుడిని అపహరించాడని స్థానికులు చర్చించుకున్నారు. యాడికి సీఐ శ్రీనివాసులు గ్రామానికి వచ్చి స్థానికులను విచారించి వివరాలు సేకరించారు. బాలుడు మిస్సింగ్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## మున్సిపాలిటీ ఏడవ వార్డు ఇందిరమ్మ లేఅవుట్ పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చినారు కానీ మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి : ఎమ్మెల్యే గారు ఎంపీ గారు మున్సిపాలిటీ డబ్బులు లేకుంటే స్పెషల్ గ్రాండ్ రిలీజ్ చేసి మౌలిక సౌకర్యాలు కల్పించండి... సిపిఐ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ నగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేశమ్మ గుడి దగ్గర ఉన్న ఇందిరమ్మ లే అవుట్ 7 వార్డుని పరిశీలించిన సిపిఐ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కాలనీ ఏర్పాటు చేస్తే అక్కడ పేదలకు ఇస్తున్న ఇంటి స్థలాలకు సంబంధించి గాని వారికి రోడ్లు డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు తాగునీటి సౌకర్యాలు కల్పించి ఆ గ్రామ జనాభా ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు ఇంటి స్థలాలు పంచడంతోపాటు ఆ కాలనీ కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. కానీ దురదృష్టం ఏమంటే లేఔట్ ఏర్పాటుచేసి ఇంటి స్థలాలు ఇచ్చి మౌలిక వసతులైన రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నగిరి ఎమ్మెల్యే స్పందించి మున్సిపాలిటీలో డబ్బులు లేకపోయినా స్పెషల్ గ్రాండ్ రిలీజ్ చేసి సిమెంట్ రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికి 15 సంవత్సరాలు వస్తున్న కనీసం వీధిలో రోడ్లు కూడా వేయకుండా డ్రైనేజీ లేకుండా ఉండటం ఆశ్చర్యకరంగా ఉంది. కావున ఇప్పటికైనా కలెక్టర్ గారు స్పందించి అదేవిధంగా ఎమ్మెల్యే గారు ఎంపీ గారు చొరవ తీసుకొని మున్సిపాలిటీలో డబ్బు లేకపోయినా మీరు స్పెషల్ గ్రాండ్ రిలీజ్ చేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ అధికారులు కూడా చొరవ తీసుకొని వారికి హౌస్ టాక్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి శివారెడ్డి 7 కమిటీ సభ్యులు హేమలత నిర్మల భారతి గజలక్ష్మి అమ్ములు సెల్వం పాల్గొన్న వార్డు సభ్యులు

## శ్రీరంగపట్నం మేజర్ పంచాయతీ సర్పంచి బరిలో 'సూరిశెట్టి మహేష్'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కోరుకొండ మండలం శ్రీరంగపట్నం రాజకీయాలు వేడెక్కాయి. గ్రామాభివృద్ధే ధ్యేయంగా సీనియర్ నాయకుడు సూరిశెట్టి మహేష్ సర్పంచి అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. బుధవారం తన మద్దతుదారులతో కలిసి ఆయన ఈ నిర్ణయాన్ని వెల్లడించారు.మార్పు కోసమే ఈ అడుగు..గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల మెరుగుదల మరియు ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తన లక్ష్యమని మహేష్ పేర్కొన్నారు. మహేష్ బరిలోకి దిగడంతో గ్రామంలోని యువత, మహిళలు మరియు పెద్దల నుంచి విశేష స్పందన లభిస్తోంది.గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం.స్థానిక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు.పారదర్శక పాలన: అవినీతి రహిత పంచాయతీగా తీర్చిదిద్దడం, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటం తన లక్ష్యం అని మహేష్ వెల్లడించారు. అదేవిధంగా కూటమి నాయకులు పెద్దలు ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: దమ్మపేట మండల కేంద్రంలో గల బాలాజీ సెంటర్ నందు శ్రీరామనవమి సందర్భంగా బాలాజీ సెంటర్ వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు బాధ్యులు తెలిపారు ఈ సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి రాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని విక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలిని కోరారు

## ఆంధ్ర ప్రదేశ్‌లో 1.14 లక్షల ఇళ్లపై సౌర పలకలు ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్రం సమాధానం

విజయవాడ, మార్చి 25 (నేటి శుభోదయ):- దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' (పీఎంఎస్‌జీ : ఎంబీవై ) పథకం ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశిస్తోంది. పథకం వేగంగా అమలు జరుగుతోంది. ఈ విషయాన్ని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ లోక్ సభలో వెల్లడించారు. 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' పథకం పురోగతిపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో పాటుగా పలువురు ఎంపీలు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' (పీఎంఎస్‌జీ : ఎంబీవై ) పథకం ద్వారా దేశవ్యాప్తంగా 32 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 66.48 లక్షల దరఖాస్తులు రాగా, 26.20 లక్షల ఇన్‌స్టాలేషన్లు పూర్తయ్యాయని దీనివల్ల మొత్తం 32,40,068 కుటుంబాలు ప్రయోజనం పొందాయని తెలిపారు. ఈ పథకం అమలుకు కేంద్రం ఇప్పటివరకు రూ. 17,967.46 కోట్ల సబ్సిడీని విడుదల చేసిందని మంత్రి పేర్కొన్నారు . అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటివరకు 1,14,313 గృహాలపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు మంత్రి శ్రీపాద్ యశో నాయక్ తెలిపారు. 2024 ఫిబ్రవరి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' పథకం ప్రారంభమైందని, పథకం ప్రారంభం నుంచి విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు . ఈ పథకం కింద దేశ వ్యాప్తంగా




32,40,068 దరఖాస్తులు రాగా రాష్ట్రంలో మొత్తం 14,72,814 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. వీటిలో 1,14,313 దరఖాస్తులకు సంబంధించి ఇన్‌స్టాలేషన్లు ఇప్పటికే పూర్తయినట్లు మంత్రి తెలిపారు. తద్వారా 1,17,453 కుటుంబాలకు రాష్ట్రంలో లబ్ధి చేకూరిందనీ, ఈ పథకం కింద లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 734.97 కోట్లను ఆర్థిక సహాయం (సబ్సిడీ) రూపంలో ఈ ఏడాది మార్చి 20 నాటికి నేరుగా పంపిణీ చేసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో 'ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన' పథకం అమలు పురోగతిని జిల్లాల వారీగా పరిశీలిస్తే.పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా 1,62,506 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. సోలార్ పలకల ఏర్పాటులో గుంటూరు జిల్లా 7,767 యూనిట్లతో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఏలూరు (7,341), కాకినాడ (6,878), కృష్ణా (6,871), విశాఖపట్నం (6,208) జిల్లాలు ఉన్నాయన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అతి తక్కువగా 62 యూనిట్లు మాత్రమే ఏర్పాటయ్యాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,508 మంది రిజిస్టర్డ్ వెండర్లు సోలార్ పలకల ఏర్పాటు సేవలు అందిస్తున్నారని మంత్రి వివరించారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 'మోడల్ సోలార్ గ్రామాల'ను ప్రకటించినట్లు మంత్రి తెలిపారు. అనకాపల్లి జిల్లా బయ్యవరం, కాకినాడ జిల్లా తిమ్మాపురం, శ్రీకాకుళం జిల్లాలో అంపోలు, తూర్పు గోదావరి జిల్లాలో మలకపల్లి, కోనసీమ జిల్లాలో వానపల్లి, విజయనగరంలో బొద్దం, పశ్చిమ గోదావరి జిల్లాలో ఆలంపూర్, విశాఖపట్నంలో ఆర్. తాళ్లవలస, పార్వతీపురం మన్యంలో నరిపురం, ఏలూరుజిల్లాలో తాడికలపూడి, అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు, కర్నూలు జిల్లాలో పెద్దహరివాణం గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి విషయానికొస్తే.ఒక కిలోవాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ ద్వారా రోజుకు సగటున నాలుగు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని మంత్రి వివరించారు . రాష్ట్రంలో మెజారిటీ గృహాల్లో నెట్-మీటరింగ్ విధానం అమలులో ఉందని, కొన్ని చోట్ల స్మార్ట్ మీటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .

## అంతా "దోపిడే" ఫైల్ కదలాలంటే పైసలే

- ఏసిబి అధికారులు దాడులు చేసిన మారనితీరు
- ఖమ్మంలోని రవాణాశాఖ కార్యాలయంలో అధికారుల తీరుపై విమర్శలు



ఖమ్మం, నేటి శుభోదయ :::ప్రతి పనికి ఓ రేటు నిర్వహించి ఆయా పనులను తమకు నచ్చిన ప్రైవేటు వ్యక్తులను నియమించుకొని దోపిడీ యదేచ్ఛగా కొనసాగు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారం అంతా ఖమ్మం ఆర్ టి ఓ కార్యాలయంలో జరుగుతుంది అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రతి పని చేయాలంటే చేయి తడపాల్సిందే అన్న చందంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ జీతం తీసుకుంటు చేయాల్సిన పనిని కూడా డబ్బుల ఇస్తేనే చేస్తామనే ధోరణి ప్రదర్శిస్తున్న తీరు పై సర్వత్రా విమర్శలు చోటు చేసుకున్నాయి. ఖమ్మం లో గల రవాణాశాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారులు తీరుపై విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. పరిపాలనా పరంగా పూర్తిస్థాయిలో అవగాహన ఉండటంతో కార్యాలయంలో ఆ శాఖ అధికారులు ఆడిందే ఆటగా, పాడింది పాటగా సాగుతుందని కార్యాలయ సిబ్బందే బహిరంగంగా చెప్పడం కొసమెరుపు. ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలిసే ఈ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నాయినే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కార్యాలయంలో పనుల కోసం వచ్చేవారి నుంచి డబ్బులు వసూలు చేయడం కోసం ఏకంగా ఆ శాఖ అధికారులు ఒక్కో అధికారి ప్రైవేట్ వ్యక్తులనే నియమించుకోవడం పట్ల విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఖమ్మం రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో జరుగుతున్న వసూళ్ల దందా అధికారులకు తెలిసి జరుగుతుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఖమ్మం రవాణా శాఖ కార్యాలయంలో వచ్చే ప్రతి ఫైల్ కు రేటును నిర్ణయం చేసి వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే కార్యాలయంలో ఏవో గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ మృతి చెందడంతో ఈ పోస్ట్ కు అక్కడే విధులు నిర్వహిస్తున్న సినియర్ అసిస్టెంట్ కు ఇంచార్జీ ఏవో గా ఇచ్చారు. అదే అదునుగా భావించి కార్యాలయంలో అతను కలెక్షన్ కింగ్ అవతారమెత్తి ప్రతి ఫైల్ కు రేటు ఫిక్స్ చేశారు . ఆర్టీఏ కార్యాలయంలో ఏ ఫైల్ వచ్చిన అతనికి చెబితేనే ఫైల్ కదిలే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నారు. గతంలో ఇతను పనిచేసిన మహబూబాబాద్, కొత్తగూడెం లో కూడా వసూళ్ల చేయడంలో ఆరితేరినవాడు అని సిబ్బందే బహిరంగంగా చెబుతున్నారు. ఆర్టీఏ కార్యాలయంలో వచ్చే ప్రతి ఫైల్ కు రేటు నిర్ణయం చేసి వసూళ్లకు తెర లేపారు. కార్యాలయంలో వాహన రిజిస్ట్రేషన్, సెకండ్ వాహన రిజిస్ట్రేషన్, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాల రిజిస్ట్రేషన్, ట్రాన్స్ పోర్ట్ వాహనాలపై రేటు నిర్ణయం చేసినట్లు సమాచారం. వివిధ సెక్షన్ నుంచి వచ్చే ప్రతి ఫైల్ అతనికి చెప్పి పెట్టాలి, చెప్పకుండా ఫైల్ పెడితే ఫైల్ పెండింగ్ లో పడుతుంది. ఫైల్ కు అది లేదు. ఇది లేదు అంటూ సవాలక్ష కొర్రీలు పెడుతూ ఫైల్ అంతే పెండింగ్లో పెడుతున్నారు. కార్యాలయంలో ఇతను చేస్తున్న వసూళ్ల పర్వం తో సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఖమ్మం రవాణా శాఖ కార్యాలయంకు వచ్చే ప్రతి ఫైల్ పై వసూళ్లను ప్రైవేట్ ఎజెంట్ ద్వారా వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. ప్రతి రోజు వచ్చినా కలెక్షన్ సాయంత్రం ప్రైవేట్ ఎజెంట్ కలెక్షన్ కింగ్ ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ప్రతి రోజూ సుమారు రూ. 50 నుంచి లక్ష రూపాయల వరకు వసూళ్ల చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్టీఏ కార్యాలయంలో ఎసిబి సోదాలు జరిగినా మళ్లీ వసూళ్ల పర్వం సాగుతున్నట్లు సిబ్బంది చెబుతున్నారు.ఆర్టీఏ కార్యాలయంలో కలెక్షన్ కింగ్ పై ఓ వాహనదారుడు చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది. తన వాహనం పనిపై వారం రోజులుగా పని కాకపోవడంతో సహనం కోల్పోయిన అతను చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం. ఇతను మహబూబాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సమయంలో అనేక ఆరోపణలు ఉన్నాయి. మహబూబాబాద్ నుంచి బదిలీ పై ఖమ్మం ఆర్టీఏ కార్యాలయం వచ్చిన కూడా అతని వసూళ్ల పర్వం కొనసాగుతోందని సిబ్బంది బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఈ కలెక్షన్ కింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కార్యాలయం కు వచ్చే వాహనదారులు కోరుతున్నారు. ఇటీవల ఖమ్మం, వైరా కార్యాలయాలపై ఏసిబి అధికారులు దాడులు చేసిన వారి తీరులో ఎలాంటి మార్పు రాకపోవటం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## వడదెబ్బ పై అప్రమత్తత అవసరం



పులిచెర్ల, మార్చి 25,(నేటి శుభోదయ) :ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రత ప్రమాదకరంగా పెరిగి శరీర నియంత్రణ వ్యవస్థ దెబ్బతినే పరిస్థితిని వడదెబ్బఅంటారని, దీనివల్ల ప్రాణం పోయే పరిస్థితి ఎర్పడుతుందని కావున అప్రమత్తంగా ఉండాలని పులిచెర్ల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. గడ్డంవారిపల్లె హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి, తలనొప్పి, తల తిరగడం, బలహీనత, అలసట, నోరు ఎండిపోవడం, వాంతులు లేదా వికారం, అయోమయం, మాట్లాడడంలో ఇబ్బంది దీని లక్షణాలని తెలిపారు.ప్రథమ చికిత్స లో భాగంగా వెంటనే బాధితుడిని చల్లని ప్రదేశానికి తరలించి గాలి వచ్చేలా చూడాలని, బిగుతైన బట్టలు సడలించి పడుకోబెట్టి శరీరంపై చల్లని తడి గుడ్డతో తుడవాలన్నారు. స్పృహ ఉన్నట్లయితే ఓ.ఆర్.యస్. ద్రావణం లేదా చల్లని నీరు తాగించాలన్నారు. పరిస్థితి తీవ్రమైతే 108 సహాయంతో వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా నివారించేందుకు ఎండ సమయంలో బయటకు వెళ్లడం తగ్గించాలని, పనులను ఉదయం లేదా సాయంత్రం చక్కపెట్టుకోవాలని, తగినంత నీరు, చల్లని పానీయాలు, ఓ.ఆర్.యస్ ద్రావణం తీసుకోవాలని తెలిపారు.పలుచని, లేత రంగు బట్టలు ధరించాలని, తలపై రుమాలు, టోపీ లేదా గుడ్డ కప్పుకోవాలని,పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. వేసవిలో మితంగా భోజనం చేయాలని, కూల్ డ్రింక్స్, మద్యం సేవించరాదని, ఈ సూచనలు పాటించడం ద్వారా వడదెబ్బను నివారించవచ్చునని మరియు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. సమావేశంలో పర్యవేక్షకులు పురుషోత్తం, మహిళా ఆరోగ్య కార్యకర్త జరీనా, ఆషాలు కృష్ణవేణి, మాధవి, జయమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన హనుమంతరావు



పులిచెర్ల, మార్చి 25,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్. ఫార్మసీ స్టోర్, ఓపి సేవలు, లేబర్ రూమ్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవని ద్వారా అందించనున్న వైద్య సేవలు ఏర్పాట్లపై పరిశీలించారు. అధికారి వెంట వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఆయురారోగ్య వైద్యులు సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది ఉన్నారు.

## కోరుకొండ ఇనాం భూములకు నిషేధిత జాబితా నుంచి విముక్తి కల్పించిన ఎమ్మెల్యే

**బత్తుల బలరామకృష్ణకు రైతులు, ప్రజల సత్కారాలు, అభినందనలు..! ఆనందభాష్పాలు..!!**

- ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే బాధిత రైతాంగం కోసం అహర్నిశలు శ్రమించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ.
- తమ భూములను నిషేధిత జాబితా నుంచి మోక్షం కల్పించినందుకు హర్షం వ్యక్తం చేసిన బాధిత రైతాంగం.
- కోరుకొండ జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని కలిసి ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపిన కోరుకొండ గ్రామస్తులు, అన్నదాతలు.



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న కోరుకొండ ఈనాం భూముల సమస్యకు తన పట్టు వదలని కృషితో పరిష్కారాన్ని సాధించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి బాధిత రైతాంగం కృతజ్ఞతలు తెలిపింది. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే కోరుకొండ ఇనాం భూములను నిషేధిత జాబితా అంటే 22 ( ఏ) నుంచి విముక్తి చేయించడానికి ఎమ్మెల్యే బలరామకృష్ణ అహర్నిశలు శ్రమించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని గత 20 నెలల కాలంలో పలుమార్లు కలిసి వినతి పత్రాలు అందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కోరుకొండ ఈనామ్ భూముల సమస్యను తీసుకువెళ్లి.. పరిష్కారానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రెవెన్యూ మంత్రి సత్య కుమార్ని అనేకసార్లు కలిసి కోరుకొండ ఈనాం భూముల బాధిత రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రాలు అందించి ప్రత్యేకంగా భేటీ అయి.. వారిపై కూడా ఒత్తిడి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేసిన ప్రయత్నాలు ఫలించి.. ఎట్టకేలకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం కోరుకొండ ఈ నామ్ భూములను 22 (ఏ) నుంచి విడుదల చేస్తూ



అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడంతో.. కోరుకొండ రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. బుధవారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని ఎంతో ఆత్మీయంగా కలిసిన కోరుకొండ ఈనామ్ భూముల బాధిత రైతులు .. తమ కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని పూలమాలలతో సత్కరించి.. తమ కృతజ్ఞతలు తెలియజేసి సంతోషాన్ని పంచుకున్నారు. కోరుకొండ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతు నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

